website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com



# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక



సంపాదకులు :
"సమాజ సేవారత్న" ఓరుగంటి మల్లిక్

విడిప్రతి : రూ. 15/-

నవంబర్ 2015 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ. 200/-



యజ్ఞోపవీతం పాఠకులకు కార్తీకమాస శుభాకాంక్షలతో...



ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీని ప్రారంభించిన A.P. C.M. చంద్రబాబు నాయుడుగారు



రూ. వంద కోట్లతో తెలంగాణ బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన తెలంగాణ C.M. K.C.R.గారు

## AIBF Vs. A.P.B.S.S.S.



శ్రీ కోట శంకరశర్మ (AIBF ముఖ్య సలహాదారు)

**Vs.**



శ్రీ జె. శ్రీకాంత్, అధ్యక్షులు



శ్రీ కె. సతీష్, ప్రధాన కార్యదర్శి

**A.P.B.S.S.S.**

అస్తిత్వప్రశ్నమైన జాతీయ, రాష్ట్ర బ్రాహ్మణ సమాఖ్యలు





మయూర్
లిక్విడ్ బ్లూ వారి
విశిష్ట ఉత్పత్తులు



మయూర్
టాయ్‌క్లీన్
45-00 రూ.లు
ఉచితం


నవంబర్ 2016
యజ్ఞోపవీతం
పేజీ నెం. 2
ఓరుగంటి వారి కళ్యాణ శుభలేఖ
స్వస్తిశ్రీ దుర్ముఖినామ సం॥ర కార్తీక శు॥ ద్వాదశి తేది
11-11-2016 శుక్రవారం ఉదయం గం॥ 10-12 ని॥లకు
మా ద్వితీయ పుత్రిక
చి॥ ల॥ సౌ॥ మనోజ్ఞ, M.Tech.,
చి॥ అనంత రామ భారవి, Software Eng. Capgemini, Hyd.
కళ్యాణ వేదిక :
విందు :
11-11-2016 తేది శుక్రవారం మధ్యాహ్నం 12 గం॥లకు
ఇట్లు, భవదీయులు,
ఓరుగంటి మల్లిక్, B.Com., B.G.L., DJ.
శ్రీమతి భారత సావిత్రీదేవి

## ఈ పత్రిక ముఖ్యోద్ధేశ్యం

**పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.**

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గథామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు. ఇది ప్రజాహిత పత్రిక**

### యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**
**3సం॥లకు రు. 580/-**
**5సం॥లకు రు. 950/-**
**జీవితచందా రు. 2,000/-**

గమనిక:- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు.
చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

**S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను. S.B.I.Online A/C No:**
**నెం:30186257961For NETT BANKING**
**I.F.S.Code: S.B.I.N0012918**
**SYNDICATE BANK.Online A/C No:**
**నెం:36673070001720,**
**I.F.S.Code: Sy.NB.00013667,నెట్‌బ్యాంకింగ్/ చెక్కుట్రాన్స్ఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.**
**డి.డి.లు యజ్ఞోపవీతం,**మార్కాపురం పేరుతో పంపవచ్చు.
యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

1.దేశభక్తి
2.హిందుత్వం
3.ఆస్తికత్వం
4.సదాచారాల సంరక్షణ
5.వేదాల పరిరక్షణ
6.శీలత

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.


### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | =రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | =రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100

ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRA లో చేసి లేదా PAGEMAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోప వీతం',మార్కాపురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి.

మేనేజర్, యజ్ఞోపవీతం, పక్రటనల విభాగం.




ప్రారంభం: అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం



5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్: 08596-222325.



**గాయత్రి మంత్రం**

ఓం భూర్భువ స్సువ: । ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యోన:ప్రచోదయాత్

**సంపుటి : 14 (9) నవంబర్ 2016 సంచిక : 8**

నీవు ప్రచురించే పత్రిక చౌకబారుదికాక స్ధిరమైనదిగా,ఉదాత్త మైనదిగా ఉండాలి. శాశ్వత మైన విలువలున్న రచనలు చేయగల రచయితలను సంపాదించాలి.అలాంటి వారిని సమీకరించు కోవాలి.(15-9-1895న బ్రహ్మవాదిన్ అనే ఆంగ్ల పత్రికలో మొదటి వాక్యమిది). అలసింగ పెరుమాళ్ ఆపత్రిక సంపాదకులు.సేవకు,వినమ్రతకు ప్రతిరూపమై విరాజిల్లిన అలసింగ ధన్యుడు. *పత్రిక అంటే: ఇష్టదేవతగా ఉండాలి.-స్వామి వివేకానంద.*

## విషయసూచిక




| | |
|---|---|
| మా ప్రతినిధులు | : 4 |
| సంపాదకీయం | : 5 |
| డిశంబరు నెల శుభముహుర్తాలు | : 6 |
| 18ఏళ్ల రెన్యువల్ 18ఏళ్ళకే ముగిస్తుందా? | : 7,8 |
| తెలంగాణా బ్రాహ్మణులకు కార్పొరేషన్‌తోపాటు బ్రాహ్మణ ట్రష్టు ఏర్పాటు చేస్తాం | : 9,10 |
| ఎవరేమనుకుంటేనాకేం...? | : 11,12 |
| రాముడు లంక నుంచి 30రోజులకే లంక నుండి అయోధ్యకు చేరాడట | : 13 |
| వ్యాసుడు చెప్పిన కాజ్ఞానం ఏమిటి? | : 14 |
| కార్తీక మాసం- వనభోజనం | : 15 |
| శివ మానసిక పూజ ఏలా చేయాలి | : 16 |
| **ధారావాహికం:** ఆధ్యాత్మరామాయణం | : 17,18 |
| వార్తలు | : 19 |
| కైలాసగిర కొండల్లో శివుని ముఖ చిత్రం | : 20 |
| శివపార్వతుల వివాహం జరిగిన ప్రదేశం ఇదే | : 21 |
| ధర్మసందేహాలకు సమాధానాలు-బ్రహ్మశ్రీ అన్నదానం చిదంబరశాస్త్రి | : 22 |
| వ్యక్తిత్వ వికాశం - ఆత్మవిశ్వాసం | : 23 |
| **ధారావాహికం:** రామాయణంలో వివిధ పాత్రలు సీతాదేవి -శ్రీలక్కరాజు | : 24,25 |
| **ధారావాహికం:** సోదరి బృందంతో కృష్ణవేణి-ముళ్ళపూడి,మున్నలూరి | : 26,27 |
| **ధారావాహికం:** పురాణమీమాంస | : 28 |
| **ధారావాహికం:**విద్యా,ఉద్యోగ సమాచారం | : 29 |
| **ధారావాహికం:** మహిళలూ ఈపని చేయెద్దు | : 30 |
| ఒక్కనిమిషం మీ వ్రేళ్ళను ఇలా మసాజ్ చేయండి. | : 31 |
| **ధారావాహికం :** చిన్నారుల పేజి-రామయ్య ఎడ్లు | : 32 |
| **ధారావాహికం :** ఆరోగ్య యజ్ఞం- | : 33 |
| నవంబర్ నెల రాశిఫలాలు | : 34,35 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | : 36 |
| హైదరాబాద్ వివాహ సమాచారం | : 37 |
| వివాహ పరిచయవేదిక సమాచారం-ప్రకటనలు | : 38 |



**email : yagnopaveetham@gmail.com**
**Website : www.yagnopaveetham.com**

## మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 8985748012.
శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫతేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.
శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.
శ్రీచీమలమఱ్ఱి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.
శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.
శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.

### విలేకరులు

శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.
శ్రీ గుడె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.
శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,
శ్రీ అయ్యగారి రాజశేఖరశర్మ,చిన్నవరం,రాజమండ్రి,సెల్:9949958977.(తొలగించాం)
శ్రీ సోమయాజులక్రిష్ణప్రసాదరావు,హిర,శ్రీకాకుళంజిల్లా,సెల్:9440273027.(తొలగించాం)
శ్రీ ద్వారకా శ్రీనివాస్,విజయనగరం,సెల్: 9849434509/7396560574.
శ్రీ కె.కృష్ణకిషోర్,ధర్మవరం,అనంతపురం జిల్లా,సెల్:9246865655.
శ్రీ నిట్టూరు జగదీష్‌బాబు,కానాల,కర్నూలుజిల్లా,సెల్:8978328266.
శ్రీవి.రమేష్‌శర్మ,విజయపురం,చిత్తూరుజిల్లా,సెల్:8096875111.

**గమనిక:ప్రాతినిధ్యంలేనిప్రాంతాల్లో విలేకరులను తీసుకొనబడుతుంది.ఆసక్తి ఉన్నవారు సెల్:9966250595 ను సంప్రదించగలరు.2పాస్‌పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా, రూ.200/- పంపిన, వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును. నియమితులైనవారు వార్తలుపంపుతూ,యజ్ఞోపవీతంపత్రిక చందాలు బుక్‌చేయ వచ్చును.**

### పాఠకులకు ముఖ్య గమనిక

యజ్ఞోపవీతం చందా చెల్లించడానికి లేదా యజ్ఞోపవీతం వారి వివాహబంధం పుస్తకము కొరకు లేదా సంధ్యావం దనం వి.సి.డి లేదా జాతకం, ఇతరత్రా పుస్తకాల కోసం మీరు డబ్బు పంపేవారు ఈ జాగ్రత్తలు గమనించగలరు-

**1.**మీకు స్టేట్‌బ్యాంకు లేదా ఇతర బ్యాంకుల్లో అకౌంట్ వుంటే దానిద్వారా మా అకౌంట్ యస్.బి.ఐకి లేదా సిండి కేట్ బ్యాంకు అకౌంట్‌కు మీచెక్కును ఆయా బ్యాంకుల్లో మా అకౌంట్‌నెంబరు వ్రాసి ఇస్తే మా అకౌంట్‌లో ఎలాంటి అదనపు ఖర్చులేకుండా ఎంతమొత్తమైతే అంతమొత్తం మాకు అందగలదు.

**2.**మీకు నెట్ బ్యాంకింగు సౌకర్యం వుంటే మా అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్‌కుఎలాంటి అదనపు ఖర్చులేకుండా పంపవచ్చు.

**3.**నగదుగా బ్యాంకులో మా ఖాతాకు జమచేస్తే మీరు **బ్యాంకు సర్వీసు చార్జీలు రూ.57/-అదనంగా చెల్లించాలి.**అలా చెల్లించకపోతే మీరు మాకు పంపే పైకంలో కట్ అవుతుంది. గమనించగలరు.

**4.**పోస్టాఫీసుద్వారా కూడా ఈ.యం.ఓ సదుపాయంతో కూడా పంపవచ్చు.

**5.**సిండికేట్‌బ్యాంకు మా అకౌంట్‌కు మీరు నేరుగా ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా పైకం పంపవచ్చు.

***మరోముఖ్యవిషయం:*** మీరు బ్యాంకు లేదా యం.ఓ పంపగానే ఎందుకోసం పైకం పంపింది తెలుపుతూ సెల్**9966250595**కు మెసేజ్ పంపండి.మేము చెక్‌చేసి తిరిగి మీకు ఫోన్ చేసి కన్‌ఫర్మ్ చేయగలము.- సంపాదకులు.

## యం.ఓ పంపే చందాదారులకు సులువైన మార్గం

మీరు పోస్టాఫీసులో ఈ.యం.ఓ పంపుతున్నారు. అలాగాక మీ ఊరిలోని పోస్టాఫీస్ ఆన్‌లైన్ సదుపాయం వున్నవారు ఈ విధంగా చేయవచ్చు. **ఓరుగంటి అశ్వర్థ మల్లికార్జున్ పేరుతోగల పోస్టల్ సేవింగ్ ఖాతా నెం.3038427696,మార్కాపురం శాఖకు మీ ఊరి నుండి ఈ ఖాతాకు జమ చేయవచ్చును.**మీరు ఈ. యం.ఓ కు అయ్యే రూ.100/-లకు రూ.5/- పోస్టల్ కమీషన్ **ఖర్చు కూడా** లేకుండా నేరుగా మాఖాతాకు జమచేయవచ్చు.అయితే మీరు **ఏరోజు, ఎంత మొత్తం,** ఎందుకోసం జమచేసింది ***మాసెల్:9966250595/ 944045 8966కు యస్.యమ్.యస్ తప్పక పంపాలి.*** అలాచేయలేని వారు పోస్టాఫీసులో **0.50** పైసల కార్డు తీసుకుని మీరు పైకం కట్టిన తేది, ఎందు కోసం, ఎంత మొత్తం పంపింది మా కార్యాలయానికి తప్పక తెలియపర్చాలి. ***అలా చేయకపోతే మాకు వివరాలు తెలియక మీరు కోరుకున్నది పంపడానికి వీలు పడదని గమనించగలరు.***

**యజ్ఞోపవీతం,**
**శివాలయంవీధి, మార్కాపురం-523316,**
**ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్**

***చందాదారులకు విజ్ఞప్తి:*** పోస్టల్‌వారు చందా నెంబరు, చందా ముగింపు వివరాలు అడ్రసుపై ప్రింట్‌చేయ కూడదని తెలిపినందున,మీచందా నెంబరు,ఇతర వివరాలు తెలుపలేకపోతున్నాం. -సంపాదకులు.


### అక్టోబర్ నెలలో యజ్ఞోపవీతం చందా చేర్పించిన ఆత్మీయులు

మా ఉండి ప్రతినిధి శ్రీ కొండూరి వెంకట సుబ్రహ్మణ్యం -3వార్షిక చందాలు.
శ్రీఏ.సుదర్శనరావు రెండు వార్షిక చందాలు
మా నెల్లూరు ప్రతినిధి. శ్రీ వంకా శ్రీహరి ప్రసాదరావు - 2వార్షిక చందాలు.
త్రిపురాంతకం అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం -2 వార్షిక చందాలు

వీరందరికి కృతజ్ఞతలు! ధన్యవాదాలు !!

**పనిచేయనివారికి దేవుడు కూడా సహాయపడడు.-సోఫోక్లిస్**

గాయత్రి యంత్రం





# సంపాదకీయం

## జాతీయనాయకత్వం x రాష్ట్రనాయకత్వం

ఆల్ ఇండియా బ్రాహ్మిణ్ ఫెడరేషన్‌తో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణసేవా సంఘ సమాఖ్య తమ అఫిలియేషన్ రద్దు చేసుకుంటామని ప్రకటించింది. అంతకుముందు ఆల్ ఇండియా బ్రాహ్మిణ్ ఫెడరేషన్ తాము ఎన్నికలు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంఘ సమాఖ్యను ప్రస్తుత కార్యవర్గాన్ని రద్దు చేసినట్లు ప్రకటించింది. ఈ రీతిలో జాతీయ, రాష్ట్ర సమాఖ్యలు వారి విభేదాలు బజారున పడ్డాయి.

ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రస్థాయి సంఘాలు నాలుగైదు సంఘాలు ఏర్పడ్డాయి. కాగా రెండు సంఘాలు ప్రధాన పోటీగా ఏర్పడ్డాయి. ఒకటి శంకరశర్మ నాయకత్వంతో రాష్ట్ర సంఘానికి 18ఏళ్ళ రెన్యువల్‌చేసికొని ఏ.ఐ.బి. యఫ్ అఫిలియేషన్‌తో కొనసాగింది. 18నెలలు కాకుండానే ఏ.ఐ.బి.యఫ్ ఈ రాష్ట్ర సమాఖ్యను రద్దు చేయబడడం అప్రజాస్వామ్యం అని ఈ రాష్ట్రసంఘంలో ఉన్న వారందరూ శంకరశర్మ చర్యను ఖండిస్తున్నారు. అంతేకాదు తమ రాష్ట్రసమాఖ్యను ఏ.ఐ.బి.యఫ్ అఫిలియేషన్ రద్దు చేసుకుంటామని ప్రస్తుతం ఉన్న అధ్యక్షకార్యదర్శులుశ్రీకాంత్‌శర్మ, సతీష్‌శర్మలు వెల్లడిస్తున్నారు. గత 18నెలలలో శంకరశర్మ ఏడాదిపాటు కార్యవర్గ అభ్యున్నతికి పలుప్రాంతాలలో పర్యటించి,ప్రస్తుతం ఈ కార్యవర్గం ఇండిపెండెంట్‌గా కార్యకలాపాలు నిర్వహించునే స్థితికి ఎదగనిచ్చారు. మరి ఇపుడు ఈ విభేదాలు రాష్ట్రంలోని అనేక జిల్లా,మండలస్థాయి సంఘాల వారు విశ్మయం చెందుతున్నారు. ఈ సంఘ పరిస్థితి ఇలా ఉంటే ఇక మరో రాష్ట్రస్థాయి సంఘం నెల్లూరులో జన్మించింది. వీరూ తమ ఉనికి కాపాడుకొనడానికై అక్కడక్కడా కొన్ని కార్యక్రమాలు నిర్వహించారు. తిరిగి రాయలశీమ ఐదు జిల్లాలకు నెల్లూరులో నవంబర్ 13న సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కాగా కార్యవర్గం ఎన్నికైనపుడు ఒక విద్యార్ధినికి ఏడాదికి రూ. 60వేల ఆర్ధిక సహాయం చేయగలమని ప్రకటించిందని,అయితే ఇప్పటికి ఒక్క రూపాయ ఆర్ధిక సహాయం చేయలేదని ఇలా వాగ్దాన భగం చేసిన వారు మళ్ళీ ఇదే నెల్లూరులో సమావేశం ఎలా జరుపుతారని కొందరు వాట్సాప్‌లో వారికి వార్నంగ్ ఇచ్చారు.

ఇక సమైక్య ఆంధ్రాలో ఆఖరు ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి మరో సంఘాన్ని బ్రాహ్మణ సమాఖ్యగా ఎంపికచేశారు. ఈ కార్యవర్గంకు గత కార్యవర్గం అఫిషియల్‌గా వారి రికార్డు,మినిట్ బుక్‌తో పాటు రూ. 2లక్షలు అందజేసినట్లు తెలిసింది. ఇదిగాక తెలుగుదేశం వారు ఆనంద్‌సూర్య నాయకత్వంలో మరోక రాష్ట్ర సంఘం ఏర్పడింది. అయితే వీరు రాష్ట్రంలో పెద్దగా చెప్పుకోదగ్గ కార్యక్రమాలు చేయలేదు. ఒకస్థాయికి ఎదిగిన శంకరశర్మ నాయకత్వంలో ఏర్పడిన సంఘం ఇపుడు విభేదాలను కలుగజేసుకుంది. “బ్రాహ్మణత్వాం అనేకత్వం” అంటే ఇదే కాబోలు!



- ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు నిర్మోహమాటంగా తెలుపవచ్చు.email: yagnopaveetham@gmail.com



# డిశంబరు నెల శుభ ముహుర్తాలు పండుగలు,సెలవు దినాది

3వతేది శనివారం మార్గశిర శుక్ల పంచమి ఉత్తరాషాడ కన్య రాత్రి గం॥ 2ని॥లకు వివాహం
మార్గశిర శుక్ల చవితి ఉత్తరాషాడ ధనస్సు ఉదయం గం॥ 9.06ని॥లకువివాహం, గృహారంభం, గృహప్రవేశం.

4వతేది ఆదివారం మార్గశిర శుక్ల పంచమి శ్రవణం కన్య రాత్రి గం॥ 1.56ని॥లకు వివాహం.
మార్గశిర శుక్ల పంచమి ఉత్తరాషాడ ధనస్సు ఉదయం గం॥ 9.02ని॥లకు వివాహం,గృహారంభం,గృహప్రవేశం

5వతేది సోమవారం మార్గశిర షష్ఠి శ్రవణం ధనస్సు ఉదయం గం॥ 8.58ని॥లకు గృహారంభం.

7వతేది బుధవారం మార్గశిర శుక్ల అష్టమి శతభిషం ధనస్సు ఉదయం గం॥ 8.51ని॥లకు వివాహం,గృహారంభం. గృహప్రవేశం.

14వతేది బుధవారం మార్గశిర బహుళ పాడ్యమి మృగశిర ధనస్సు ఉదయం గం॥ 8.23ని॥లకు వ్యాపారం,గృహారంభం, గృహప్రవేశం.
మార్గశిర బహుళ పాడ్యమి మృగశిర మకర ఉదయం గం॥ 9.52ని॥లకు వివాహం,అన్నప్రాశన,గృహారంభం, గృహప్రవేశం.

15వతేది గురువారం మార్గశిర బహుళ విధియ పునర్వసు మిధున రాత్రి గం॥ 7.26ని॥లకు వ్యాపారం.
మార్గశిర బహుళ తదియ పునర్వసు కన్య రాత్రి గం॥ 1.13ని॥లకు వివాహం.

16వతేది శుక్రవారం మార్గశిర బహుళ తదియ పునర్వసు మకర ఉదయం గం॥ 9.45ని॥లకు అన్న ప్రాశన.

19వతేది సోమవారం మార్గశిర బహుళ షష్ఠి మఖ మకర ఉదయం గం॥ 9.33ని॥లకు అన్న ప్రాశన.
మార్గశిర బహుళ షష్ఠి మఖ మీన మధ్యాహ్నం గం॥12.26ని॥లకు వ్యాపారం.

21వతేది బుధవారం మార్గశిర బహుళ అష్టమి ఉత్తర మకర ఉదయం గం॥ 9.25ని॥లకు వివాహం,అన్న ప్రాశన.

22వతేది గురువారం మార్గశిర బహుళ దశమి చిత్తా కన్య రాత్రి గం॥ 12.45ని॥లకు వివాహం.
మార్గశిర బహుళ నవమి హస్తా మకర ఉదయం గం॥ 9.21ని॥లకు వివాహం,అన్నప్రాశన, గృహారంభం.
మార్గశిర బహుళ నవమి హస్తా మీన మధ్యాహ్నం గం॥ 12.14ని॥లకు వివాహం, అన్నప్రాశన.గృహారంభం.

23వతేది శుక్రవారం మార్గశిర బహుళ దశమి స్వాతి కన్య రాత్రి గం॥ 12.41ని॥లకు వివాహం.
మార్గశిర బహుళ దశమి చిత్త మీన మధ్యాహ్నం గం॥ 12.10ని॥లకు వ్యాపారం,గృహారంభం, గృహప్రవేశం.

24వతేది శనివారం మార్గశిర బహుళ ఏకాదశి స్వాతి కన్య రాత్రి గం॥ 12.37ని॥లకు వివాహం.

26వతేది సోమవారం మార్గశిర బహుళ త్రయోదశి అనూరాధ మీన ఉదయం.గం॥ 11.58ని॥7లకు వ్యాపారం,గృహారంభం, గృహప్రవేశం.

## డిశంబరు నెల పండుగలు,సెలవులు

**2వతేది** జ్యేష్ఠ కార్తె
**4వతేది** నాగ పంచమి
**5వతేది** సుబ్రహ్మణ్య షష్ఠి
**7వతేది** కాలభైరవాష్టమి
**10వతేదీ** గీతా జయంతి
**12వతేది** హనుమద్ వ్రతం
**13వతేది** దత్తాత్రేయ జయంతి
**15వతేది** పరుశురామ జయంతి
మూల కార్తె
**16వతేది** ధనుర్మాస ప్రారంభం
**17వతేది** సంకటహర చతుర్ధి
**25వతేది** క్రిస్మస్
**27వతేది** మాస శివరాత్రి
**28వతేది** పూర్వాషాడా కార్తె
**30వతేది** రమణమహర్షి జయంతి.

# 18ఏళ్ళ రెన్యువల్ 18నెలలకే ముగుస్తుందా?

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య 18నెలల క్రింటే 18ఏళ్ళ రెన్యువల్ (కో.ఆపరేటివ్ రిజిస్ట్రార్ ద్వారా) చేసుకోబండింది.అయితే విచిత్రం రెన్యువల్ చేసిన కార్యవర్గం (కొత్తకార్యవర్గం) 18నెలలకే ఆయుష్షు పోయిందని (రద్దు కాబండిందని) ఈ కార్యవర్గాన్ని ఎన్నిక చేసిన ఆల్ ఇండియా బ్రాహ్మణ్ ఫెడరేషన్ వెల్లడించబడింది.దీంతో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ప్రస్తుత నాయకత్వం ఎదురుతిరిగింది. తమ కార్యవర్గ పదవీకాలం ఐదేళ్ళని,తమ పదవీకాలం మరో 3ఏళ్ళా 6నెలలు ఉందని వారు వెల్లడిస్తున్నారు.కాగా ఏ.ఐ.బి.యఫ్‌కు ఐ.పి.బి.యస్.యస్.యస్‌కు విభేదాలకు కారణం ఏమిటో తెలుసుకుందాం . . .

**బ్రాహ్మణ కార్పొరేషన్‌పై దౌర్జన్యం:-** ఆర్థికంగా వెనుకబడిన బ్రాహ్మణులకు సాయం చేసేందుకు ఏర్పాటు చేసిన కార్పొరేషన్‌లో బల్లలు,కుర్చీలు ఎగిరి పడ్డాయి. కార్పొరేషన్ బాధ్యతలు చూస్తున్న ఐ.వై.ఆర్ కృష్ణారావుపై దుర్భాషలాడుతూ కొంతమంది ఓ అరగంటసేపు చెలరేగిపోయారు. ఇంతకీ ఎవరు వాళ్ళు అని ఆరాతీస్తే- బయటపడింది అసలు విషయం.

చిత్తూరు నుంచి ఓ గ్యాంగ్ బెజవాడలో దిగింది. మేము సి.కె.బాబు అనుచరులం...నేను 16వ వార్డు కార్పొరేటర్‌ను అంటూ ..అక్కడ రెచ్చిపోయారు. ఎవడ్రా ఇక్కడ ఉన్నది.... మేమంటే ఏమనుకుంటున్నార్రా అంటూ అడ్డగోలుగా ఆగడం చేసారక్కడ. ఇంతకీ ఎందుకు వచ్చారో...ఏమి చెప్పాలనుకున్నారో తెలియదు కానీ,ప్రాంతం పేరు వాడుతూ మా వెనుక ఒకడు ఉన్నాడు అని చెప్పుకుంటూ వాళ్ళుచేసిన బీభత్సానికి కృష్ణారావు వెంటనే నగర పోలీస్ అధికారి సీ.పీ గౌతమ్ సావంగ్‌కి ఫోన్ చేశారు.రంగంలోకి దిగి అందర్నీ అరెస్టుచేశారు.ఇలాంటి వైఖరి వల్ల ... ఇలా గాలివేషాలు వేసే కొద్దిమంది వల్ల లేనిపోని వైషమ్యాలు వస్తాయి. కులాలపేరుతో దూషణలు,రభస ప్రతికూల వాతావరణాన్ని ప్రభావితం చేస్తుంది. రాజకీయం చేయాలను కుంటే ఒక పద్దతి ఉంటుంది. అది తెలియనప్పుడు..ఉచ్చ,నీచాలు లేనప్పుడు పరిస్థితి భయభీభత్సంగా మారిపోతుంది ఇలాగే!


**(కోస్తా వెబ్‌సైట్ వారి సౌజన్యంతో).**

**ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సభ్యులందరికి-** ఈమధ్య జరిగిన వివవిధ సంఘటనలలో ఈ మధ్య అరెస్టు అయిన వివిధ



సంఘాల సభ్యులుపై తగు రిపోర్టులు తీసుకున్న తరువాత **ఆల్ ఇండియా బ్రాహ్మిణ్ ఫెడరేషన్ బైలా ప్రకారం క్లాజ్ 14 ప్రకారం ఏ.ఐ,బి.యఫ్ అధికారాన్ని తీసుకొని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘాల సమాఖ్య ప్రస్తుతం ఉన్న కార్యవర్గాన్ని రద్దు చేసినట్లు ఏ.ఐ.బి.యఫ్ చైర్మన్ తెలిపారు.అదే విధంగా ఏ.ఐ.బి.యఫ్‌కు ఆంధ్రప్రదేశ్‌నుండి ఎన్నికైన మరియు నామినేట్ చేయబడినవారు రద్దు చేయబడినట్లు వారు ప్రకటించారు. ఏ.ఐ.బి.యఫ్ తరుపున కోటశంకరశర్మను ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్యకు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించమంటూ,పోయిన పరువు ప్రతిష్టను పునరుద్దరించుచుకొనేలా ఏ.ఐ.బి.యఫ్ అధికారం అప్పగించినట్లు తెలుపుతూ,శంకరశర్మ ప్రమేయంతో కార్యవర్గం ఎన్నికచేసేలా అధికారం అప్పగించబడినట్లు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్యకు తిరిగి 2017జూన్ నెలాఖరులోగా ఎన్నికలు నిర్వహించుటకు** చీఫ్ ఎలక్షన్ కమీషనరుగా శ్రీపి.లక్ష్మీనారాయణ (పాలకొల్లు),(వైస్.ప్రెసిడెంట్ ఏ.ఐ.బి.యఫ్),సభ్యులుగా శ్రీ వి.ఈశ్వరప్రసాద్,(విజయవాడ), మరియు శ్రీయం.సురేష్‌బాబు(కడప)ను నియమించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని కోట శంకరశర్మకు,పి.లక్ష్మీనారాయణకు, ఈశ్వరప్రసాద్‌కు,యం.సురేష్‌బాబుకు, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంఘ సమాఖ్య అధ్యక్ష,కార్యదర్శులు జె.శ్రీకాంత్,కె.సతీష్ శర్మ, మల్లాది శ్రీనివాస్,టి.యన్ శర్మలకు ప్రతి పంపుతున్నట్లు పేర్కొన్నారు.

**వాట్సాప్‌లో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సమాఖ్య ప్రధాన కార్యదర్శి కోనూరు సతీష్‌శర్మ పంపిన వాయిస్ మెసేజ్ (యధాతథం) గ్రూపులో సభ్యులకు మనవి-** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య 1984లో డా॥ పి.యస్.ఆర్.ఆంజనేయులుగారి



నిర్వాహణా సారధ్యంలో స్ధాపించబడింది. దానికి ఒక బైలాను రూపొందించబడింది.ప్రస్తుతం ఆ బైలా ఫోర్సులోకి రాబడింది. దానికి పెద్దిబోట్ల లక్ష్మీనారాయణ గౌరవనీయ సమాఖ్య ముఖ్య సభ్యునిగా వున్నారు. మరి ఈ బ్రాహ్మణసమాఖ్య అభ్యున్నతి కోసం రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలను ఉదృతం చేయడం కోసం జిల్లాలోని సంఘాలను విడి విడిగా యూనిట్స్‌తో కలిపి అఫిలియేషన్ ఇచ్చిన సందర్భం.వారందరికీ మనం అఫిలియేషన్ ఇచ్చింది మనలో వారిని ఐక్యం చేసుకొని,మన కార్యక్రమాలను వారి ద్వారా వారి కార్యక్రమాలను వారి ద్వారా ముందుకు తీసుకొని వెళ్ళి బ్రాహ్మణ సమాజాన్ని

మిగతాప్రక్కపేజీలో . . .

*7వ పేజీ తరువాయి . . .*

అభివృద్ధి పథంలోనికి పయనించడానికి మాత్రమే తప్ప, వారి యొక్క **ఎన్నిక కాబడిన కార్యవర్గాన్ని రద్దు చేసే (అధికారం) రాష్ట్ర సమాఖ్యకు కూడా లేదని నేను కంఠాపథంగా మీకు తెలియజేస్తున్నాను.** అదే క్రమములో ఆల్ ఇండియా బ్రాహ్మిణ్ ఫెడరేషన్‌కు మనం అఫిలియేషన్ ఇవ్వడం జరిగింది. గత పెద్దలు వారిచ్చిన సందర్భంలో కూడా ఈ యొక్క ఆంధ్రప్రదేశ్ నుండి కొంతమందిని దానికి పంపించి, ఎలక్షన్ జరిపి, నామి నేట్ చేసి,సభ్యులను పదవుల్లోకి వారియొక్క కార్యక్రమాలను మనకు,మన కార్యక్రమాలను వారికి తెలియ జేసే విధంగా విస్తృతపరిచి భారతదేశం నలుమూలలా కూడా బ్రాహ్మణ్యాన్ని ఒక దిశానుద్దేశ్యంతో పయనించాలన్నదే ఆల్ ఇండియా ఫెడరేషన్ సూచన కూడా.కానీ పెద్దలు **కోట శంకర శర్మ గారు నియంతృత్వ ధోరణితో, వారికి సంబంధంలేని హోదాలను అడ్డం పెట్టుకొని డిజాల్వ్ చేశారనే చెప్పేమాట అత్యంత హేహ్య మైన చర్య. ఇది ఆంధ్రప్రదేశ్‌లోని 13జిల్లాలకు సంబంధించిన బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్యలో ఎంతో కాలంగా పనిచేస్తున్న ఎంతోమంది సభ్యులు కోట శంకరశర్మ గారు ఇలాంటి నీచమైన చర్య ఎలా చేశారని ప్రతి ఒక్కరూ ఫోన్ చేసి చెబుతున్నారు.** ఏదిఏమైనప్పటికీ కూడాను ఆంధ్రప్రదేశ్ లోని దిశానుద్దేసికం చేస్తూ గత 18నెలలుగా మనం ఎన్నికైనప్పటి నుంచి కూడాను మంచి కార్యక్రమాలను ఎంచుకొని మనతోపాటు సహాయ సహ కారాలను అందించిన 13జిల్లాల సభ్యులకు జిల్లా కార్యదర్శులకు మనం రుణపడి ఉన్నాం. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునర్వృత్వం కాకుండా సభ్యులందరూ సూచనలను, సలహాలను ఇస్తున్నారు. **తక్షణమే మన ఆల్ ఇండియా బ్రాహ్మిణ్ ఫెడరేషన్‌కు మన అఫిలి యేషన్‌ను రద్దు చేయండి వారితో మనకు వచ్చినటువంటి ఉపయోగాలకంటే నష్టమే ఎక్కువే ఉన్నాయి. వారి దురహంకార చర్య మంచిది కాదు. ఈ పెద్దల యొక్క నిరంకుశధోరణి వీరి యొక్క అహంకార చర్యలను మనం భరించలేము. మనమందరం కలిసి పనిచేసు కుందాం! అని ఆయన తెలిపారు.**



**శంకరశర్మ వివరణ:** తాను ఏ.ఐ.బి.యఫ్ అనుమతితోనే గతంలో ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు నిర్వహించి,తద్వారా ఆంధ్రరాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాలని భావించానని,ఏడాదిన్నపాటు అహర్నిశలూ కార్యవర్గ సమావేశాలకు ఇతర సభలకు శ్రమకోర్చి హాజరై,రాష్ట్ర సంఘ అభివృద్ధికి కృషిచేస్తూ,మరోవైపు ఆల్ ఇండియా బ్రాహ్మిణ్ ఫెడరేషన్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాని ఆయన తెలిపారు.కాగా తాను నివాసం ఉండే రాష్ట్రం కనుక ఈ సంఘం పట్ల అత్యధిక శ్రద్ధ తీసుకోవాల్సివుందని,రాష్ట్ర బాధ్యులైన అధ్యక్షకార్యదర్శులతోనే కార్యకలాపాలు చేపట్టవలసి వుందని,అయితే తగిన శ్రద్ధ వారు కనపర్చకపోవడం,చిత్తూరు జిల్లావారు బ్రాహ్మణ కార్పొరేషన్ కార్యాలయంలో కొందరు చేసిన దౌర్జన్యకాండ రాష్ట్ర సంఘంపై పడిందని,అందుకే రాష్ట్ర కార్యవర్గాన్ని రద్దు చేయవలసిన అగత్యం ఏర్పడిందని,అందుకే రాష్ట్ర కార్యవర్గ రద్దుతోపాటు ఎన్నికలు తిరిగి నిర్వహించాలని ఏ.ఐ.బి.యఫ్.భావించిందని శంకరశర్మ వివరణ ఇచ్చారు.

ఏదిఏమైనా రాష్ట్ర సమాఖ్య కార్యవర్గ రద్దు సంచలనే అయ్యింది. అసలే రాష్ట్రంలో నాలుగు రాష్ట్రస్థాయిలో ఉన్నా, ఒకస్థాయిలో కార్యక్రమాలను సజావుగా నిర్వహిస్తున్న సంఘం రద్దుకావడం శోచనీయమైన విషయం. ఈ ప్రతిష్టంభన ఎంత కాలమో తెలియడం లేదు.

**ద్వేషాలకు వారదులు-నారదుల ప్రవేశం:** శంకరశర్మకు రాష్ట్ర సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులైన శ్రీకాంత్,సతీష్‌శర్మ మధ్య వైషమ్యాలు పెంచేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారు.


**రాజీ జరగదా ? . . .** మరి కొందరు సంఘ అభివృద్ధికోరే శ్రేయోభిలాషుల కోరిక. అయితే పిల్లికి గంట కట్టేవారు లేరు కదా! అంటూ వాపోతున్నారు. ఆ దిశన ప్రయత్నం చేస్తే ఫలితం లభించగలదని కొందరి నమ్మకం.చూద్దాం! కాలమే జవాబు చెబుతుంది.

# దేవతా విగ్రహాలను శుభ్రం చేయడానికి తగిన సమయం

ఇంట్లో దేవతా విగ్రహాలను సాధారణంగా శుక్రవారం నాడు సూర్యోదయానికి మునుపే శుభ్రం చేయాలి. కొందరు శుక్ర వారంరోజు దేవతావిగ్రహాలను కదలించడానికి ఇష్టపడరు. అటువంటప్పుడు గురువారం రోజున ఉదయాన్నే దేవతా విగ్రహాలను శుభ్రం చేయాలి. పండుగ రోజులలోనూ,సూర్యోదయానికి ముందు శుభ్రంచేయడం మంచిది. సాలగ్రామాలకు,నిత్యం పూజించే దేవతలకు ప్రతిరోజూ ఉద్యాపన చెబుతారు కాబట్టి వారంతో పనిలేకుండా ఎప్పుడైనా శుభ్రం చేసుకోవచ్చు.

చదవండి! సాయిసన్నిధి **బాబా ఆత్మీయుల మాసపత్రిక**
వార్షికచందా రూ. 200/-, విడిప్రతి రూ. 15/-

# తెలంగాణాలో బ్రాహ్మణులకు కార్పొరేషన్‌తోపాటు బ్రాహ్మణ ట్రస్టు ఏర్పాటు చేస్తాం! బ్రాహ్మణులను అన్నిరంగాల్లో నూ ప్రాధాన్యమిస్తాం- కే.సి.ఆర్.



హైదరాబాద్ : అక్టోబర్: బ్రాహ్మణుల సంక్షేమం కోసం తెలంగాణాలో కార్పొరేషన్ కాకుండా ఒక ట్రస్టునుఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి కే.సి.ఆర్ ప్రకటించారు. మల్టీనోడల్ పాయింట్‌గా ఉండేలా ఔటర్ రింగురోడ్‌పై 15 నుంచి 20ఎకరాల స్థలంలో ఒక సదన్‌ను నిర్మిస్తామని కార్తీకమాసంలోనే దీని శంకుస్థాపన ఉంటుందని చెప్పారు. దాదాపు 30మంది బ్రాహ్మణ ప్రముఖులతో అక్టోబరు 23 కే.సి.ఆర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మధ్యాహ్నం 3నుంచి 6గంటల వరకు సుదీర్ఘంగా సమాలోచనలు నిర్వహించారు. బ్రాహ్మణుల అభ్యున్నతి,సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఒక ట్రస్టును ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, ట్రస్టు సదన్ నిర్మాణ వ్యవహారాలను పర్యవేక్షించడానికి ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి,ముఖ్య కార్యదర్శి శివశంకర్ తదితర 9మంది ప్రముఖలతో కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. దీనిలో ఏ.పి.బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ఐ.వై.ఆర్. కృష్ణారావు,మాజీ డి.జి.పి.అరవిందరావులను ప్రత్యేక ఆహ్వానితులుగా చేర్చారు. **ఔటర్‌లో నిర్మించే బ్రాహ్మణ సదన్‌ను బహుళ ఉపయోగకరంగా నిర్మిస్తామన్నారు.దేశం నలుమూలల నుంచి వచ్చే బ్రాహ్మణులను ఇక్కడ వసతి కల్పిస్తామని,విద్యార్ధులకు వసతి గృహాన్ని నిర్మిస్మామని వెల్లడించారు. విదేశి విద్యకోసం విద్యార్ధులకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లను ఇస్తామని ప్రకటించారు."బ్రాహ్మణుల కోసం ఇప్పటికే కేటాయించిన రూ.100కోట్ల రూపాయాలను భవిష్యత్తులో కేటాయించనున్న నిధులను ఈ ట్రస్టుకే బదలాయిస్తామన్నారు. పురోహితులను,వేదపండితులను ఆర్ధికంగా ఆదుకుంటాం. వేదపండితులు,అర్చకులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇస్తాం.వేదం చదివితే ఎవరూ పట్టించుకోరు అనే అభిప్రాయం పోయేలా చేస్తాం. ప్రభుత్వం తరుపున ఇది నా హామీ"**అని కే.సి.ఆర్.ప్రకటించారు. తెలంగాణాలో బ్రాహ్మణుల జనాభావివరాలు సేకరించాలని,లక్షల్లోనే ఉంటారు కనుక పెద్ద కష్టం కాబోదన్నారు.

**బ్రాహ్మణుల మనసు వెన్న:-** బ్రాహ్మణులంటే తనకెంతో గౌరవమంటూ,బ్రాహ్మణులు,క్షత్రియుల స్వభావాలకు సంబంధించి మహాభారతంలోని ఒక శ్లోకాన్ని వినిపించారు...........**బ్రాహ్మణుల స్వభావం నిండుమనంబున నవ్య నవనీత సమానం-అన్న శ్లోకం తరహాలో ఉంటుందంటూ అర్ధం వివరించారు. బ్రాహ్మణులు నిండు మనసుతో ఉంటారు. వారి మనసు వెన్నలాంటిది. వాక్కు మాత్రం తీక్షణంగా ఉంటుంది.క్షత్రియుడి వాక్కు మెత్తగా ఉంటుంది కానీ,మనసు ఖఠినంగా ఉంటుంది. అందుకే బ్రాహ్మణుడు శాపం పెడితే వెనక్కు తీసుకోవచ్చు. క్షత్రియుడు వెనక్కు తీసుకోలేడు అంటూ పేర్కొన్నాడని ప్రస్తావించారు.**

**దేశంలో ఇదే మొదటిసారి:-"బ్రాహ్మణుల పట్ల కే.సి.ఆర్.చూపిస్తున్న ఆదరణ,గౌరవం చాలా గొప్పవి. మానవతా దృక్పథంతో నిర్ణయాలు తీసుకుంటున్నారు. బ్రాహ్మణుల సంక్షేమాన్ని కోరుతూ ఒక ముఖ్యమంత్రి ఆ వర్గంతో ప్రత్యేకంగా సమావేశం కావడం దేశంలో ఇదే మొదటిసారి"** అని బ్రాహ్మణ ప్రముఖులు కె.సి.ఆర్‌ని కొనియాడారు.**కే.సి.ఆర్‌ని దార్శనికుడిగా ఏ.పి.మాజీ సియస్.ఐ.వై.ఆర్.కృష్ణారావు అభివర్ణించారు. తెలంగాణాలో బ్రాహ్మణులకు గౌరవం పెరిగిందని కె.సి.ఆర్.కారణంగా ఆత్మగౌరవంతో బ్రతుకుతున్నామని చిలుకూరు ఆలయ ప్రతినిధి రంగరాజన్ తెలిపారు. తెలంగాణా ఏర్పాటు తర్వాత బ్రాహ్మణులకు కొత్త అధ్యాయం ప్రారంభమయ్యిందని,బ్రాహ్మణులు పాలకులుగా ఉన్న సమయంలో కూడా ఆ వర్గం గురించి పట్టించుకోలేదని కె.సి.ఆర్ సమర్ధ నాయకత్వంలో బ్రాహ్మణులు నిశ్చింతగా ఉండవచ్చని మాజీ డి.జి.పి.ప్రభాకర్‌రావు చెప్పారు. తెలంగాణా సంస్కృత విద్యాలయం నెలకొల్పాలని మాజీ డి.జి.పి.అరవిందరావు కోరారు.** వేదాలను అధ్యయనం చేసేందుకు ఆర్ధిక సహాయం అందించాలని తెలంగాణా పత్రిక ఎడిటర్ అష్టకాల రామమోహనశర్మ విజ్ఞప్తి చేశారు. ప్రతిభావంతులైన పేద విద్యార్ధులకు,యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని పారిశ్రామిక వేత్త పి.యల్.రాజం కోరారు. ధర్మసంరక్షణార్ధం పనిచేస్తూ కూడా పేదరికం అనుభవించే బ్రాహ్మణులను పట్టించుకోవడం మంచి కర్తవ్యమని విజిలెన్స్ కమీషనర్ కె.ఇ.ఆర్.నందన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాల బ్రాహ్మణ ప్రముఖులతోపాటు ప్రభుత్వ సలహాదారు విద్యాసాగర్‌రావు,యం.పి. కెప్టెన్ లక్ష్మీకాంతారావు,వేణుగోపాలాచారి, యం.యల్. ఏ.సతీష్,యంయల్.సి.పురాణం సతీష్,సి.యస్.రాజీవ్‌శర్మ,కవికోవెల సుప్రసన్నాచార్య ,డాక్టర్ వ్యాకరణం నాగేశ్వరరావు,డా॥విశ్వనాథం,యాదాద్రి,భద్రకాళి,కాలేశ్వరం దేవాలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

మిగతాప్రక్కపేజీలో ...

9వ పేజీ తరువాయి. . .

**బ్రాహ్మణులకు ప్రభుత్వం పథకాలు: ప్రభుత్వ పథకాలకు బ్రాహ్మణులు అర్హులు కారనే అభిప్రాయం అధికారులకు సహా చాలామందిలో ఉందని, కానీ అది తప్పని ముఖ్యమంత్రి కె.సి.ఆర్.స్పష్టంచేశారు. కళ్యాణ లక్ష్మీ,డబల్ బెడ్ రూం సహా ప్రభుత్వ పథకాలన్నీ బ్రాహ్మణుల్లోని నిరుపేదలకు వర్తిస్తాయని ప్రకటించారు.“1985లో తాను శాసనసభ్యునిగా ఉన్న సమయంలో దేశంలోనే మొదటి సారిగా సిద్ధిపేటలో బ్రాహ్మణ కమ్యూనిటీ హాలును నిర్మించాను. అప్పట్లోనే బ్రాహ్మణ సంక్షేమ భవన్‌కు నిధులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను కోరాను. బ్రాహ్మణులకు నిధులు ఎలా ఇస్తామని,భవన్ ఎలా కట్టిస్తామని ఆయన ప్రశ్నించారు. వారికి నిధులు ఇవ్వకూడదని నిబంధనల్లో ఉందా? అని ప్రశ్నించాను. ఇటువంటి అభిప్రాయమే అధికారుల్లోనూ ఉందికానీ,ప్రభుత్వ పథకాలకు బ్రాహ్మణులు కూడా అర్హులే” అని సి.యం.కే.సి.ఆర్ తేల్చి చెప్పారు.** తెలంగాణాలో అన్ని వర్గాల అభ్యున్నతికి కృషిచేస్తున్నామని, కొత్తపథకాలను ప్రవేశపెడుతున్నామని,అలాగే బ్రాహ్మణుల్లోని పేదరికాన్ని కూడా పారద్రోరాల్సి ఉందని చెప్పారు. **“నిజానికి బ్రాహ్మణుల చేసేది సమాజసేవే.ఎవరెంత ఉన్నత స్థానాల్లో ఉన్నా అంతిమంగా మనస్సాంతి కోసం గుడికి వెళతాం.అక్కడ బ్రాహ్మణులు మనల్ని ఆశీర్వదించి,మన మంచి కోరతారు. అలాంటి బ్రాహ్మణుల మంచిని ప్రభుత్వం కోరుకుంటుంది” అని స్పష్టం చేశారు. బ్రాహ్మణులకు విద్య,వైద్యం,కళ్యాణం అనే మూడు సమస్యలు ఉన్నాయని,వాటి పరిష్కారానికి ప్రభుత్వం కృషిచేస్తుందని హామీ ఇచ్చారు. అన్యాక్రాంతం అవుతున్న దేవాలయ భూములు,మాణ్యాలకు అడ్డుకట్ట వేస్తామని చెప్పారు.**

# బ్రాహ్మణులు ఆర్థికంగా,రాజకీయంగా ఎదగాలి.-చంద్రబాబు.



విజయవాడ: రాష్ట్రంలోని బ్రాహ్మణులను ఆర్థికంగా,రాజకీయంగా ఎదిగేలా చేయడమే తన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. బ్రాహ్మణులు ఆర్థికంగా ఎదిగేందుకు కార్పొరేషన్,కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విజయవాడ మహాత్మాగాంధీ రోడ్డులోని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ కార్యాలయంలో రిటైల్ ఆపరేషన్ మేళాను సి.యం.చంద్రబాబు అక్టోబరు 25వతేదీ రాత్రి ప్రారంభించారు. మేళాలో ప్రదర్శనకు ఉంచిన ఉత్పత్తులను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని,సొసైటీ ద్వారా ఋణాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. **భారతీయ సంస్కృతీ,సంప్రదాయాలు,కుటుంబ వ్యవస్థను స్థిరంగా నిలపడంలో బ్రాహ్మణులు ప్రపంచంలోనే మార్గదర్శకంగా నిలుస్తున్నారని చెప్పారు. ఆర్థికంగా బ్రాహ్మణ సామాజిక వర్గానికి చేయూతను అందించడమే లక్ష్యంగా ఋణాలను అందిస్తున్నామని,తీసుకున్న ఋణాలను తప్పని సరిగా చెల్లించాలని కార్పొరేషన్ చైర్మన్ ఐ.వై.ఆర్.కృష్ణారావు అన్నారు.**

# డా॥యశస్వికి ప్రతిభ పురస్కారం



పెదకాకాని: మండల పరిధిలోని గత 10సంవత్సరాల నుంచి వృత్తిపరంగా వైద్యం,ప్రవృత్తి పరంగా సేవాకార్యక్రమాల్లో భాగంగా వికలాంగులకు అందజేస్తున్న సేవలను గుర్తించిన రాష్ట్రప్రభుత్వం వికలాంగుల దినోత్సవం సందర్భంగా డా॥ రమణ యశస్వికి ప్రతిభ పురస్కారం అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైద్యఆరోగ్యశాఖ కమీషనర్ పూనం మాలకొండయ్య, డిజబిలిటీ అధికారి శారద చేతులమీదుగా పురస్కారం అందుకున్నట్లు యశస్వీ తెలిపారు.

**ప్రేమ ఫలానాది కావాలనదు,ప్రేమ,ఆప్యాయత ఇచ్చేవే తప్ప పుచ్చుకునేది కాదు.-గాంధీజి**



# ఎవరేమనుకుంటే నాకేం?

**షిర్డీసాయిబాబాపై అర్థంపర్థం లేని విమర్శలు చేసి,ప్రతిష్ఠాకరమైన పీఠం పరువును బజారు కెక్కించిన ద్వారకాపీఠాధిపతి స్వరూపానంద సరస్వతి.**
**పి.ఆర్.పి కోసం పరితపిస్తు టి.వి.9ఛానల్ .**
**ఇదే బాటలో మరిన్ని టి.వి.ఛానళ్ళు.**

**షి**ర్డీసాయిబాబా విశ్వవ్యాప్తమైన దేవుడు.ఆయన విగ్రహంలేని వీధిలేదు. ఆయన పటం లేని ఇల్లూ లేదు. 2018నాటికి బాబా షిర్డీ సాయి పుణ్యతిథి శతాబ్ది జరుపుకోబోతుంది. కోట్లాదిమంది భక్తుల మనోభావాలను కాలరాయడానికి ఎవరికీ అధికారం లేదు.ఆఖరుకు కోర్టుకు సైతం. 2013లో స్వరూపానంద షిర్డీసాయిబాబాపై రెచ్చిపోతే ఇండోర్‌కోర్టులో ఒక ఆలయ నిర్వాహకుడు కోర్టుకు వెళ్లగా స్వరూపానంద లిఖిత పూర్వకంగా క్షమాపణ ఇచ్చి,భవిష్యత్తులో తాను ఎవరి మనోభావాలను కించపరిచేలా వ్యవహరించనని తెలిపారు.మరి ఆయనకు చట్టంపై విశ్వాసం లేదో.గౌరవంలేదో కోర్టుధిక్కారం క్రింద తీసుకొని స్వరూపానందను అరెస్టు చేయాలి.ఆ పీఠానికి వివాదరహితుడైన వ్యక్తిని పీఠాధిపతిగా నియమించాలని హిందువులు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు.

**పంపా ఆశ్రమాధిపతి గోవిందానంద సరస్వతి:** మూర్ఖత్వంతో కూడిన వాదన. సనాతన సాంప్రదాయాలకు సాయిబాబా విఘాదం కలిగించారని ఆయన ఆరోపణ. ఇది ఆయన అమాయకత్వంతో కూడిన వితండ వాదం. సాయిబా సత్‌చరిత్ర బాగా చదవండి.లేదా ఎవరితోనైనా చదివించుకోండి. బాబా ఎప్పుడూ సనాతన ధర్మాలను గౌరవించమని,వాటినే ప్రోత్సహించారు. ఆయన దగ్గరకు వచ్చిన భక్తులను ముందుగా తమ ఇంటి ఆరాధ్యదైవాన్ని కొలవమనే చెప్పారు. ఇలాంటి సంఘటనలు సత్‌చరిత్రలో కోకొల్లలు ఉన్నాయి.**మరోవాదన:-** ఆయన ముసల్మానట...అయితే... వారిని భక్తి విశ్వాలతో పూజించిన లక్షలాది మంది ఆయన్ను దైవంగా ఆరాధిస్తున్నారు. ఒక చిన్నపాటి మేలు చేస్తేనే మానవత్వంతో మనిషినే దైవంగా కొలిచి తమ విశ్వాసాన్ని ప్రదర్శించుకొంటే తమ జీవితాలను వెలుగులు ప్రసాదించే మూర్తి ఏ కులమైతే ఏమిటి? ఏ మతమైతే ఏమిటి? బాబా అసలు నేను దేవుడ్ని అని ఏనాడు చెప్పలేదు. తనను పూజించమని ఏనాడు ఎవరితో చెప్పలేదు. తనపై విశ్వాసం ఉన్నవారినే ఆయన కాపాడాడు. **మరో తెలివిమీరిన వాదన:** తాను రెండు నెలల క్రితం సంస్థాన్‌కు వెళ్ళి షిర్డి బాబా దేవుడు అని చెప్పడానికి ఆధారాలు చెప్పాలని గోవిందానంద సరస్వతి సంస్థాన్‌వారిని కోరారట. వారు ఈయనకు బాబా దేవుడే అని ఆధారాలు చూపలేదట. అందుకు గోవిందానంద బాబా దేవుడు కాదని డిక్లేర్ చేశాడట. ఈయన ఎవరండి సంస్థాన్ ప్రశ్నించడానికి. ఎవరి విశ్వాసం వారిది. మీకు బహిరంగ పర్చాలని కోరడం ఇదెక్కడి ధర్మం. అయితే **గోవిందానందులవారికి ఒక సలహా:** ఆయన షిర్డి సాయిబాబాను దర్శించుకున్న ప్రతి భక్తుడ్ని ఆయన కలిసి,బాబాను మీరెందుకు విశ్వసిస్తున్నారని అడగండి. వారు చెప్పే అనుభూతులకు మీరు కూడా కేవలం రెండు,మూడు రోజులకే బాబా భక్తులై హిందూమత ప్రచారాన్ని ఆపి,బాబాతత్వ ప్రచారం చేస్తారనటంలో ఎలాంటి సందేహం లేదు.

మనిషి మనిషిని ఆరాధించేలా మానవత్వ విలువలు,నైతిక విలువలు పెంచేదే ఆధ్యాత్మికం. హిందూమతం అలాంటిది ,మనిషిలోనే దేవుడ్ని చూడమనే భావం హిందూమతానిది. మీరు,మీ గురువుగారు స్వరూనంద చేస్తున్నదేమిటి? షిరిడీ బాబాను ఆరాధించేది,మందిరాలు నిర్మించేది ఎక్కువ మంది అంటే 95శాతం మంది హిందువులే. హిందూమత ప్రచారాన్ని చేయాల్సిన పీఠాధిపతులు ,ఆశ్రమాధిపతులు ఈ రకంగా వైషమ్యాలు వల్ల బాబా భక్తులు మాది మరో మతం. అదే బాబామతం అంటే మీరేం చేయగలరు? చెప్పండి ? అంటే హిందూమతం అభ్యున్నతికి కృషిచేయాల్సిన వారు మీవల్ల హిందూమతం నుండి మేం విడిపోతామని చెప్పేస్థితిలో ఉన్న చాంధసులూ బాబా భక్తులు లేకపోలేదు.ఇలా పదే పదే రెచ్చగొట్టి మీరు చేయగలిగింది.మేలు కన్నా కీడే ఎక్కువవుతుంది.

*మిగతా ప్రక్క పేజీలో . . .*

**స్వాతంత్ర్యం ఒక పక్షి వంటిది. ఎగరగలిగితేనే స్వేచ్ఛ, లేకపోతే బానిసత్వం.-మహాత్మాగాంధి.**

11వ పేజీ తరువాయి. . .

దేశంలో ఆదిశంకరాచార్యులు స్థాపించిన పీఠాలు నాలుగు కాగా,ఉప పీఠాలు లెక్కేలేదు. కోట్లాది ఆస్తులు సంపాదిస్తున్నాయి. కోటిమందికి మంచి చేయలేకపోతున్నాయి.ఇపుడిపుడు ఏర్పడే మఠాలు,పీఠాలు గాక, సాంప్రదాయబద్ధంగా నాలుగు వేదాలు చదివి పీఠాధిపత్యం తీసుకున్నవారు అనేకులు బ్రాహ్మణులు ఉన్నారు. ఏ పీఠాధిపతియైనా,హిందూవారసత్వ బాధ్యతలు బ్రాహ్మణులపైనే కదా ఉండేది. అయితే బ్రాహ్మణులకు మీరు చేస్తున్న సేవ ఏమిటో పీఠాధిపతులు వెల్లడించాలి.

రిక్షాతొక్కుతున్నవారు,చెప్పులు కుట్టుకుంటున్నవారు,ఇళ్ళలో పాచి పనిచేస్తున్నవారు,ఆర్థికంగా ఆదుకొనేవారులేక అడుక్కుతింటున్న బ్రాహ్మణులు దేశరాజధాని ఢిల్లోలోనే అనేకులు ఉన్నారు. మరి వారి భవిష్యత్తును మీకున్న కోట్లకొలది ఆస్థిపాస్థులు ఆదుకోలేవా?

నైమిశారణ్యంలో ఉన్న బ్రాహ్మణులు అడుక్కుతింటున్నారు. వేదం వచ్చు.ఆగమశాస్త్ర తెలుసు.అయినా వారిబ్రతుకు తెరువు ప్రశ్నార్థకంగానే ఉంది.


పీఠాధీశులు వారు వల్లించే విషయం.తల్లితండ్రులను,గురువును పూజించాలి.అలాగే దేశాన్ని ఆరాధించాలి. అయితే మనకు జన్మనిచ్చిన కులానికి మీరు చేసే సహాయం ఏమిటి? **క్రైస్తవులు:** వారు ఉండే ప్రతిచోటా,పాఠశాలలు,వైద్యశాలలు కట్టించారు. వాటిని నిర్వాహణను చూశారు. చూస్తున్నారు.కానీ మన హిందూపీఠాలవారు పాఠశాలలను నెలకొల్పలేరా? వైద్యశాలలను నిర్మించలేరా? క్రైస్తవులు పాఠశాలలకు ఏర్పాటులో ఆంతర్యం చిన్నప్పటినుండి వారికి మత సాంప్రదాయ కట్టుబాట్లు,ప్రార్థనా నేర్పుతారు. ఇక వైద్యాలయాలు అక్కడ పనిచేసే వైద్యుడ్ని,వైద్యాలయాన్ని దేవాలయంగా భావించేలా చేయడానికే. మరి మనం మేథావులం మరి పీఠంవారు తలుచుకుంటే దేశంలో అన్ని గ్రామాల్లో సైతం పాఠశాలలు, వైద్యశాలలు మరియు వేదపాఠశాలలు కూడా ఏర్పాటు చేయవచ్చు.

హిందువై, బ్రాహ్మణుడవై మీరు ఇలా విమర్శించడం తప్పని మీరనవచ్చు కానీ బ్రాహ్మణుని స్థితి గతులపై బ్రాహ్మణుడు కాని వ్యక్తి బి.జేపి.నేత ఇంద్రసేనారెడ్డి) అధ్యయనం చేసారు. మనవాళ్ళు అలా చేయలేకపోయారు.

హిందూమతమంటే . . .ప్రతిచానల్‌కు చులకన భావంతో రోడ్డుకీడుస్తున్నారు.చిన్నాచితకా దానికి కూడా చర్చావేదికలు హిందూమతంపై హేహ్యభావం కలిగించేలా చేస్తున్నారు.దీన్ని ఎవరూ ప్రశ్నించని కోట్లాదిమంది హిందువులు,విశ్వహిందూపరిషత్ లాంటి సంస్థలు,వందలాది మంది పీఠాధీశులు,హిందూమత ప్రచారకులు,ఆశ్రమాధీశులు ఉన్నా ఫలితం లేకుండా పోయింది.ఒక్కసారి ఆలోచించండి మహాశయా!

వితండవాదాలతో హిందూమతాన్ని బజారుకీడ్చుతున్న ద్వారకాపీఠాధిపతి స్వరూపానంద ,మా గురువు గారు అని చెబుతూ ఇంతవరకు ఆయనెవరో తెలియని పంపా ఆశ్రమాధిపతి గోవిందానందలు వారు ఒక్కసారి తాము చెస్తునది ఏమిటో ఆలోచించాలి.ఇప్పటికైనా కోట్లాదిమంది హృదయాల్లో ఆరాధ్య దైవంగా భావిస్తున్న వారిని, వారిలో ఎక్కువ మంది హిందువులే అన్నది గుర్తించి వారి మనోభావాలను గౌరవిస్తూ, భవిష్యత్తులో మరే వితండవాదాలను చేయక హిందువుల గౌరవం కాపాడేందుకు సహకరించాలని **"యజ్ఞోపవీతం"**వారిని విజ్ఞప్తి చేస్తున్నది.

# రాముడు లంక నుంచి అయోధ్యకు 20రోజుల్లో ప్రయాణం చేశాడట ! ఇది ఎలా సాధ్యమయ్యింది!!



దారిమొత్తం పర్వతాలు,నదులు,లోయలు.ఎగుడు దిగుడుగా, ఏటవాలుగా, చెట్లు,పుట్టలు నడిచి వెళ్ళడానికే కష్టసాధ్యమైన దారి అది. ఇప్పుడు ఉన్నట్టుగా రవాణా సౌకర్యాలు అప్పుడు లేవు. చాలా చాలా పురాతనమైన కాలం అది. దూరప్రయాణం సాగించాలంటే గుర్రాలు మాత్రమే దిక్కు. ప్రయాణించాల్సిన దూరం 3వేల 300కిలోమీటర్లు(ఇప్పటి లెక్క ప్రకారం) అయినా ఆ వ్యక్తి అప్పట్లో కేవలం 20రోజుల్లో ఆ దూరం ప్రయాణించి,గమ్యస్థానం చేరుకోగలిగాడు.అతనే కాదు,అతని పరివారమంతా కలిసి ఒకేసారి ప్రయాణం చేసి ఆ దూరాన్ని కాస్త దాటేసి గమ్యస్థానం చేరారు.ఇంతకి ఆ వ్యక్తి ఎవరు? **అతనే శ్రీరాముడు.రామాయణంలో లంకలో రావణునితో యుద్ధం చేశాక శ్రీరాముడు విజయానంతరం లంక నుంచి తిరిగి అయోధ్యకు 3వేల 300కిలోమీటర్ల దూరాన్ని 20రోజుల్లో చేరుకున్నారట.** ఇది మేం చెప్పింది కాదు.పురాణాలే చెబుతున్నాయి. అంక అంటే ఇప్పటి శ్రీలంక అని అర్థం తీసుకుంటే ఆ ప్రదేశం నుంచి అయోధ్యవరకు దాదాపుగా 3వేల 300కిలోమీటర్లు ఉంటుంది. అంత దూరాన్ని రాముడు 20రోజుల్లో చేరుకున్నాడట. ఇంకా అప్పట్లో దారి సరిగ్గా ఉండేది కాదు. పైన చెప్పిన విధంగా ఉండేది. ఆ దారిలో మేలు జాతి అశ్వాల (గుర్రాలు)పై ప్రయాణించినా 20రోజుల్లో అంతటి దూరాన్ని చేరుకోవడం చాలా కష్టతరమైంది. అయినా, రాముడు తన పరివారంతో సహా చేరుకున్నారట. అదెలా సాధ్యమయ్యిందన్న విషయంపై ఇపుడు ఇంటర్‌నెట్ ప్రపంచంలో సోషల్‌మీడియాలో చర్చలు కొనసాగుతున్నాయి. ఇదే టాపిక్ ఇపుడు లేటెస్ట్ ట్రెండ్‌గా మారింది. ఇంతకి రాముడికి అలా వెళ్ళడం ఎలా సాధ్యమయ్యింది?

శ్రీరాముడంటే సాక్షాత్తు విష్ణువు స్వరూపం. అంటే దేవుడని అర్థం. మరి దైవం రూపంలో ఉన్న వ్యక్తి అలా ప్రయాణించడం ఎందుకు సాధ్యంకాదని పలువురు చర్చిస్తుండగా,ఇంకొందరు మాత్రం మనలాంటి మనిషే నని,అతనికి ఎలాంటి మహిమలు లేవని,అలాంటప్పుడు అలా ప్రయాణించడం ఎలా సాధ్యమయిందని వారు ప్రశ్నిస్తున్నారు. కాగా ఇంకొందరు దీనికి వివరణ ఇచ్చే ప్రయత్నం కూడా చేశారు. ***అదేమిటంటే. . .***మేలు జాతి గుర్రాలపై రోజుకు 160 నుంచి 180 కిలోమీటర్ల వరకు ప్రయాణించడం సాధ్యమేనని,ఎక్కడా ఆగకుండా రోజుమొత్తం ప్రయాణించాలని,అలా చేస్తే 3వేల 300కిలోమీటర్ల దూరం గుర్రాలపై వెళ్ళవచ్చని వారంటున్నారు. అయితే మరి గుర్రాలు అలసిపోవా అంటే ఎప్పటికప్పుడు గుర్రాలను మారుస్తూ ఉంటారట. అలా అది సాధ్యమవుతుందని కొందరు అంటున్నారు. ఇక మరి కొందరేమో, పుష్పక విమానం ద్వారా ప్రయాణించాడని అంటున్నారు.

ప్రముఖ శిల్పి విశ్వకర్మ పుష్పక విమానాన్ని తయారుచేసి ఒకానొక సందర్భంలో బ్రహ్మకు ఇచ్చాడట. అందులో ఎంత మంది ఎక్కినా ఇంకొకరికి స్థానం ఉంటుందట. అంటే ఎందరైనా దాంట్లో ఎక్కవచ్చని అర్థం. ఈ క్రమంలో రావణుడు కుబేరుడ్ని జయించి ఆ విమానాన్ని తాను ఆక్రమించాడట. అనంతరం రాముడు రావణుడ్ని జయించగా, ఆ విమానాన్ని రావణుడి తమ్ముడు విభీషణుడు తీసుకున్నాడట. ఆ క్రమంలో విభీషణుడు ఆ విమానంలో రాముడిని,అతని పరివారాన్ని లంక నుంచి అయోధ్యకు తీసుకవెళ్ళాడట. అలా **రాముడు 20రోజుల్లో 3వేల 300కిలోమీటర్ల దూరం ప్రయాణించాడని కొందరు చెబుతున్నారట. అయితే ఈ విషయంపై ఇప్పటికీ పూర్తిస్థాయిలో స్పష్టత లేదని ఇంకా కొందరు చెబుతున్నారు.**

---




**పాక్**తో సహా మన శత్రు దేశాలకు సింహ స్వప్నమైన మన జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ ఉత్తరాఖండ్‌కు చెందిన **ఓ బ్రాహ్మణ కుటుంబంలో పుట్టారు.**మన భారతీయులందరికీ ముఖ్యంగా మనవారికి ఇది గర్వకారణం.



భక్తి విశ్వాసాలతో ఒబామా ఆంజేయ స్వామిని నమస్కరిస్తున్న దృశ్యం.

# వ్యాసుడు చెప్పిన కాలజ్ఞానం గురించి మీకు తెలుసా!



**యు**గాంతం. . . ఈ పేరు చెబితే చాలు జనాలు ఎంతో ఆశక్తిగా వింటారు. ఈ భూమికి ఎప్పుడూ ఎలా ప్రళయం ముంచుకువస్తుందోనని,అది ఏ రూపంలో వస్తుందోనని ఆ విషయాలను తెలుసుకోవడం కోసం ఎవరైనా ఆసక్తి చూపిస్తారు. ఈ క్రమంలో కొన్ని సంవత్సరాల నుంచి యుగాంతానికి సంబంధించిన పుకార్లు కూడా వచ్చాయి. అయితే అవి నిజం కాలేదనుకోండి. అది వేరే విషయం. కానీ ఏనాటికో ఓ నాటికి భూమి మొత్తం అంతం కాక తప్పదని,దానిపై ఉండే జీవజాతి మొత్తం నశిస్తుందని విశ్వసిస్తున్నారు.అయితే యుగాంతానికి సంబంధించిన పుకార్లు ఎలా ఉన్నా **కలియుగంలో జరిగే** పలు సంఘటనలు విషయాల గురించి మాత్రం వేదవ్యాస మహర్షి ఎప్పుడో చెప్పాడట. వాటిలో ఇప్పటికే కొన్ని సంఘటనలు జరిగిపోయాయని,మిగతావి కూడా ఖచ్చితంగా జరుగుతాయని పండితులు చెబుతున్నారు.

*అలా జరుగనున్న సంఘటనలు ఏమిటో ఇపుడు తెలుసుందాం!*

హిందువులు అత్యంత పవిత్రంగా భావించే ఓ పుణ్యస్థలం నీటితో నిండిపోతుందట.
హెయిర్‌స్టైల్‌ను బట్టే అందం నిర్ధారణకు వస్తారట.
కేవలం తమ స్వంత కడుపు నిండడమే లక్ష్యంగా మానవులు జీవిస్తారట.
కుటుంబ కష్టాలను,సంసారాన్ని ఈదే మనుషులు గొప్పవారవుతారట.
మత విశ్వాసాలను పాటించేవారు,పూజలు చేసేవారు కేవలం వాటిని మొక్కుబడి కోసమే చేస్తారట.
దేవుడి గురించే కాదు,ప్రపంచంలోని ఏ విషయం గురించి తెలియకున్నా అలాంటివారే గొప్ప సన్యాసులుగా,యోగులుగా స్వామీజీలుగా కీర్తించబడతారట.
ప్రజలు,నాయకులు, బడాబాబులు,ధనవంతులుని పూజిస్తారట.
విపరీతమైన చలిగాలులు,ఎండ,వర్షాలు,మంచు వంటి ప్రకృతి భీభత్సాలే కాక మనుషులు గొడవలు,ఆకలి, దాహం, వ్యాధులు వంటి కారణాల వల్ల ఎక్కువగా నశిస్తారట.
స్త్రీ,పురుషులు వివాహం చేసుకోకుండానే సహజీవనం చేయడం ప్రారంభిస్తారట.
వ్యాపారాలు చేసేవారికి మోసపూరితమైన బుద్ధి బాగా పెరిగిపోతుందట.
***కేవలం జంధ్యం వేసుకుంటే చాలు, అలాంటివారిని బ్రాహ్మణులని అంటారట.***
మనుషుల మధ్య తారతమ్యాలు తీవ్రస్థాయికి చేరుకుంటాయట.
ఈర్ష్య,అసూయ,ద్వేషాలు పెరిగిపోతాయట.
పక్కవారేకాదు స్వంత బంధువులు,కుటుంబ సభ్యులే చిన్నగొడవలకే ఒకర్నొకరు చంపుకుంటారట.
ధనవంతులుగా పుట్టినవారికే ఎక్కువ మర్యాద దక్కుతుందట.
పేదవాడికి న్యాయం జరగదట.డబ్బు ఉన్నవారిదే శక్తిగా,వారు ఆడిందే ఆటగా మారుతుందట.
మనుష్యులు తమ పెద్దవారిని,తమ తల్లితండ్రులను అసలు గౌరవించరట.వారిని వృద్ధాప్యంలో దూరం చేస్తారట.
కలియుగంలో కలి ప్రభావం వల్ల మతం,నిజాయితి,నీతి,శుభ్రత,సహనం,ఓర్పు దయ, జీవిత ప్రమాణ కాలం,శారీరక శక్తి,జ్ఞాపకశక్తి వంటివన్నీ రోజురోజుకీ తగ్గిపోతాయట.చివరికి మనిషి పతనమవుతాడట.
దొంగలదే సామ్రాజ్యం అవుతందట.వారు అన్ని ప్రదేశాలను పంచుకుంటారట.
రాజకీయ నాయకుల్లో అవినీతి పెచ్చరిల్లుతుందట.వారు ప్రజలను ఏ మాత్రం పట్టించుకోరట. వారు కేవలం బాబాజీలను మాత్రమే నమ్ముతారట.
ఎవరు ఏమతానికి చెందుతారో తెలుసుకోవడం కోసం ప్రత్యేకంగా గుర్తులు,చిహ్నాలను ధరించాల్సి వస్తుందట.
మనిషి తన జీవితం గడపడం కోసం ధనం సంపాదించడం కష్టతరమవుతుందట.
బాగా మేథస్సు ఉన్నవారు గొప్పవారిగా పేరు తెచ్చుకుంటారట.

# కార్తీక మాసం-వనభోజనం

- శ్రీమునిగోటి చంద్రశేఖరశర్మ.బెంగళూరు

*శ్లో॥ న కార్తీక సమో మాస: । న దేవం కేశవాత్పరం ॥*
*న చవేద సమం శాస్త్రం । న తీర్థం గంగాయాస్సమమ్ ॥*
అని స్కంధ పురాణంలో చెప్పబడింది. అంటే కార్తీక మాసానికి సమానమైన మాసము లేదు. శ్రీమహావిష్ణువుతో సమానమైన భగవంతుడూ లేడు. వేదముతో సమానమైన శాస్త్రమూ లేదు. గంగా నదితో సమానమైన తీర్థమూ లేదు అని అర్థం.

అంతటి శ్రేష్ఠమైన,పవిత్రమైన కార్తీక మాసం - శివకేశవులిద్దరికీ అత్యంత ప్రీతి కరమైన మాసం కావడం విశేషం. అట్టి మాసమునందు స్నాన,దాన,జపాలు,పూజలు, పుణ్యవ్రతాలు,ఉపవాస దీక్షలు,దీపారాధనలు,వనభోజనాలు చేయడం వంటివి గావించడం వల్ల జన్మ జన్మాంతర పాపాలన్ని యు ప్రక్షాళన కావడమే గాక, అనంత పుణ్యప్రద మౌతున్నవి.

అందులోనూ వన భోజనాలు మరింత పుణ్యప్ర దాలు.పిన్నలు,పెద్దలు,పేదలు,ధనికులు, స్త్రీలు,పురుషుల అన్న బేధభావాలు లేకుండా అందరూ అత్యంత ఉత్సాహంతో పాల్గొనే కార్యక్రమం ఈ **"వనభోజనం".**

వేద యుగం పోయి,వేగ యుగం వచ్చి. యాంత్రిక జీవన చక్రంలో నలుగుతూ,సమస్యల సుడిగుండంలో సత మతమయ్యే సాధారణ మానవుని మదిలో నిత్య నూతనమైన ఆనందోత్సాహాలు వెల్లివిరిసి సగులు మనుషుల మధ్య **"మమత - సఖ్యత-ఐక్యత"** లను పెంపొందించేందుకు - సహనం- సర్దుబాట్లతో సర్దుకు పోయేందుకు ఈ వనభోజనాలెంతో దోహదపడుతున్నాయి.

మన భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ఎంతో ఉత్కృష్టమైనవి. మనకు ఈ ప్రకృతిలోని ప్రతి అణువు భగవత్ స్వరూపమై అగుపించి పూజనీయమౌతున్నది. అందుకే చెట్టు-పుట్ట-పిట్ట - గుట్ట అన్నీ ఆరాధ్యనీయులే! ఉసిరిక, తులసి,రావి,వేప,జమ్మి,నెల్లి,జిల్లేడు,మారేడు మున్నగు చెట్లన్నీ దేవతా వృక్షాలుగా భావింపబడి పూజలందుకుంటున్నవి. కనుకనే కార్తీక మాసంలో పలు జాతుల ఫలవృక్షాలున్న వనం లో అందరూ చేరి, పూజాధికములు గావించి,సామూహిక భోజనాలుచేసి, ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని అందుకుంటున్నారు.

ముఖ్యంగా ఈ సమయంలో ఉసిరిక చెట్టును పూజించి,ఆ చెట్టు నీడన,ఆ గాలి పీలుస్తూ, భోజనం చేస్తూ ఉంటే పైన చెప్పిన ఆనందాహ్లాదరోగ్యాలు అన్నీ ఏకంగా కరతలామలకమవుతున్నాయి. ఉసిరిక చెట్టును మన వ్యవహార భాషలో **"నెల్లి చెట్టు"** అని సంస్కృత భాషలో **"ధాత్రీ వృక్షం"** అని అంటారు. అందుకే ఈ పూజను **"ధాత్రీ పూజ"** అని కూడా అంటారు.

ఉసిరిక చెట్టును మంగళద్రవ్యములైన పసుపు, కుంకుమ, గంధములతో అలంకరించి, 21 నామాలను పఠిస్తూ షోడశోపచారములతో పూజించవలెను. అందులో భాగంగా ఆ చెట్టు క్రింద దేవుని పటము కానీ,విగ్రహము కానీ,సాలగ్రామం గానీ,తులసిమొక్కతో పాటు ఉంచి,పూజించ వలెను.

ముఖ్యంగా కరవీర పుష్పము (గన్నేరు)లతో పూజిం చిన అధిక ఫలము లభించును.

### ఏకవింశతి(21) నామ పూజ

**1.ఓం శ్రీ ధాత్రై నమ:**
**2.ఓం శ్రీ సుధాత్రై నమ:**
**3.ఓం శ్రీ కాంత్రై నమ:**
**4.ఓం శ్రీ శాంత్రై నమ:**
**5.ఓం శ్రీ మహాలక్షైనమ:**
**6.ఓం శ్రీ రమాలక్షై నమ:**
**7.ఓం శ్రీ విష్ణు పత్నై నమ:**
**8.ఓం శ్రీ ఇందిరాయై నమ:**
**9.ఓం శ్రీ కమలాయై నమ:**
**10.ఓం శ్రీ కమనీయాయై నమ:**
**11.ఓం శ్రీ సురూపాయై నమ:**
**12.ఓం శ్రీ విశ్వరూపాయై నమ:**
**13.ఓం శ్రీ ప్రకృత్యై నమ:**
**14.ఓం శ్రీ లోకమాత్రై నమ:**
**15.ఓం శ్రీ గాయత్ర్యై నమ:**
**16.ఓం శ్రీ సావిత్ర్యై నమ:**
**17.ఓం శ్రీ కళ్యాణ్యై నమ:**
**18.ఓం శ్రీ మేధాయై నమ:**
**19.ఓం శ్రీ జగధాత్ర్యై నమ:**
**20.ఓం శ్రీ అవ్యక్తాయై నమ:**
**21.ఓం శ్రీ అబ్ధిభవాయై నమ:**

మిగతా ప్రక్క పేజీలో . . .

15 వ పేజీ తరువాయి. .

శ్రీధాత్రీ మాత్రే నమ: ఏక వింశతి నామ పూజాం సమర్పయామి. తదుపరి నైవేద్య,కర్పూర నీరాజనములతో అర్చించి,ప్రార్థించ వలెను.

*శ్లో॥ ధాత్రీ దేవి నమస్తుభ్యం। సర్వ పాప క్షయం కరీ॥*
*పుత్రాన్ దేహి మహాదేవి। యశోదేవి బలంచ మే ॥*
*ప్రజ్ఞాం మేధాం చ సౌభాగ్యం। విష్ణు భక్తించ శాశ్వతీం॥*
*ఆరోగ్యం కురు మాం నిత్యం। నిష్పాపం కురు సర్వదా॥*

అనే శ్లోకమును పఠిస్తూ ఉసిరిక చెట్టుకు తొమ్మిది ప్రదక్షణలు చేసి నమస్కారించవలెను. పిమ్మట **"కార్తీక పురాణ శ్రవణం"** చేయవలెను. తదనంతరం అందరూ కలిసి భోజనం చేయాలి. ఆ విధంగా చేస్తే అశ్వమేధ యాగ ఫలితం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి.

ఇలా వనభోజనాలు భవన భోజనాలు కాకుండా పావన భోజనాలై,**"నీ-నా"** అను భేద భావాలు లేకుండా **"మన భోజనాలు"**గా మారి,జనాలను ఒక్కచోటికి చేర్చి,ఒకరికి ఒకరని అతిథి-అభ్యాగతులుగా చేసి,ఐక్యతతో సంఘీభావం పెంచి,అన్న సంతర్పణలో అందరినీ భాగస్వాములను చేసి అనంత పుణ్య ఫలదాయకంగా మారి,అష్టైశ్వర్యములతో తులతూగునట్లు చేయుచున్నవి.

*"శివాయ విష్ణు రూపాయ। శివ రూపాయ విష్ణవే॥*



- శ్రీమునిగోటి చంద్రశేఖరశర్మ.బెంగళూరు



## ఓం అనే శబ్ధం కేవలం ఆధ్యాత్మికతే కాదు, నమ్మలేని ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.

**ఓం** అనేది మనకు మంత్రంగానే తెలుసు. కానీ ఇప్పుడు పరిశోధకులు ఓం అనే శబ్ధం కేవలం ఆధ్యాత్మిక సంబంధమైనదిగా చూడరాదని పేర్కొంటున్నారు. వేదాల్లో ఓంకార నాదం మానవ ఆరోగ్య రహస్యానికి ఒక సూత్రంగా నిక్షిప్తం చేశారు. ప్రాచీన కాలంలో ఋషులు వాతావరణ ప్రతికూల పరిస్థితులను తట్టుకుని రోజుల తరబడి ఉపవాస దీక్షల్లో సంపూర్ణ ఆరోగ్యంతో ఉండడం వెనుక ఉన్న రహస్యం కూడా వారు ఓంకారాన్ని ఉచ్చరించడమేనట. పలు ప్రాశ్చాత్య దేశాలలోని యూనివర్శిటీల్లో ఓంకార నాదంపై జరిపిన పరిశోధనల్లో ఓం కారం మృత్యుంజయ జపం అని వెల్లడ య్యింది. ఓం అనే శబ్దాన్ని ప్రశాంతమైన వాతావరణంలో కూర్చోని లయ బద్ధంగా ఉచ్చరిస్తే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఇవే - నాభిలో నుంచి లయబద్ధంగా ఓం కార పదాన్ని పలకకలిగిన వారి ఆరోగ్యం పరిపూర్ణంగా ఉంటుంది.

**15నిముషాల పాటు ఓం కారాన్ని ఉచ్చరిస్తే రక్తపోటు (బి.పి) తగ్గుతుంది.**
**బ్లెడ్ సర్క్యులేషన్ మెరుగుపడి గుండె ఆరోగ్యంగా ఉంటుంది.**
**మానసిక అలసట,అలజడి తగ్గి ప్రశాంతత కలుగుతుంది.**
**ఊపిరితిత్తుల పనితీరు మెరుగుపడుతుంది.**
**మెటబాలిజం(జీర్ణక్రియ) వేగవంతమవుతుంది.**
**కిడ్నీల పనితీరు క్రమబద్ధమవుతుంది.**
**థైరాయిడ్ పనితీరును క్రమబద్ధం చేస్తుంది.**

## శివమానస పూజ ఎలా చేయాలి?

**శి**వార్చన లేదా ఏ దేవతార్చనయైనా మానవులకు మంచి ఫలితాలను ఇస్తాయంటారు. ఐతే అనేక కారణాల వల్ల అందరికీ ప్రతిరోజూ యధావిధిగా పూజ చేయడం కుదరక పోవచ్చు. వృద్ధాప్యం వలన,అనారోగ్యంవల్ల ప్రయాణంలో ఇలా కూర్చుని అభిషేకం,అర్చన చేసే అవకాశం లేకపోయినా, చేయాలన్న తపన ఉన్నవాళ్ళు మరి ఏమి చేయాలి? దీనిపై మన ధర్మ గ్రంథాలు ఏమి చెబుతున్నాయి? **అసలు భగవంతుని పూజలో మానసిక పూజే విశేషమైనది.** మనసులో భగవంతుని నిలుపుకోవటం అలవాటు చేసుకోవటానికి,మనసు నిశ్చలంగా ఉండటానికి ప్రత్యేకంగా విగ్రహాన్ని పూజించాలి. అలాకుదరనపుడు మన మానసిక శక్తిని పరిక్షించుకోవటానికి,భగవంతుని మన మనస్సులో నిలుపుకోవటానికి భగవంతుడు కల్పించిన అవకాశంగా భావించి మానసిక పూజ చేసుకోవాలి. అది ఎలా చేయాలి? **భగవంతుడు అక్కడ ఉన్నాడని భావించి,ఆయనకి రత్న సింహాసనం వేయాలి. ఆకాశ గంగని తెచ్చి మనసారా అభిషేకించాలి. వివిధ రకాల ఆభరణాలతో అలంకరించాలి. సుగంధ భరితమైన పూవులతో మారేడు దళాలతో పూజించాలి. ధూపం,దీపం అన్నీ సమర్పించాలి. షడ్రశోపేతమైన వివిధ భక్ష్యభోజ్యాలను,మధుర ఫలాలను నివేదించాలి. స్వామీ! చేసిన వివిధ సపర్యలు స్వీకరించి,నాపై దయ చూపమని వేడుకోవాలి.** బాహ్యంగా విశేష పూజ చేసే అవకాశం లేనివారు బాధపడకుండా భగవంతుడు అది మనకు అవకాశంగా తీసుకొని భగవంతుని మనసులో నిలుపుకుని పూజించవచ్చు.అంటే మనం సమర్పించినవన్నీ నిజంగా భక్తితో సమర్పించినట్లు ఊహించుకోవాలి. అది భక్తి ప్రధానంగా ఉండాలి.

**యజ్ఞోపవీతం జీవితచందా రూ.2,000/- చెల్లించి,బ్రాహ్మణ అభ్యున్నతికి కృషిచేయండి!**
**యజ్ఞోపవీతం పత్రిక ప్రతి బ్రాహ్మణుల హృదయస్పందన.**
**వివరాలకు: 9966250595.**






వ్యాస ప్రణీతమగు ఆధ్యాత్మ రామాయణం


# ఆధ్యాత్మ రామాయణం





-శ్రీగోటేటి శ్రీరామారావు,చెన్నై, ప్రముఖాంధ్ర సంపాదకులు.

**గతసంచిక తరువాయి. . .**



**రా**మచంద్రా! వాలి అంత తేలికైన మనిషి కాడు. మహా బలిష్టుడు, బలిష్టులలో కెల్లా అతి బలిష్టుడు.దేవతలకు కూడా లొంగిరాని అతణ్ణి యెలా చంపగలవు అంటూ ఎదురు ప్రశ్న వేసెను. అనన్తరం వినుము వీరశ్రేష్టా! ఒకానొక్పుడు మహాకాయుడూ,మహాబలుడగు దుందుభి అనువాడు గొప్ప అడవి దున్న రూపు ధరించి కిష్కిందకు వచ్చెను. ఆ రాత్రి వేళ యుద్ధమునకు రమ్మని వాలిని పిలిచెను. వాలి అతి క్రోధమున వాని కడకేగి,వాడి రెండు కొమ్ములనూ విరిచి, ఒక్క కాలితో ఆ శరీరమును త్రొక్కిపట్టి,చేతులతో వాని శిరస్సును అక్కడి నుంచి ఒక యోజన దూరము పడునట్లుగా విసిరివేసెను. అక్కడి నుంచి మాతుంగ ఆశ్రమమున్నది. ఆ ఆశ్రమమునంతయూ ఆ శిరస్సు రక్తముతో సిక్తమయినది.అద్దానిని మాతంగ మహర్షి గని- అగ్రహోదగ్రుడై,వాలిని నీవు నా కొండకు వచ్చినచో నీ శిరస్సు భగ్నమై పోయి మరణిస్తావని శపించెను. ఈ శాపమునకు భీతల్లిన వాలి ఋష్యమూకమునకు రానేరాడు.ఇదంతయు నేరింగిన కారణంగా నేనునిర్భయంగా ఈ పర్వతమ్మీద విహరించుచున్నాను.అని తన కథను వివరించెను.

"రామా! పర్వతములా కల ఆ దుందుభి శిరస్సును చూడుము దానిని నీవు ఎగతన్ని చేయగలిగినచో,నీవు వాలిని వధించుటకు తగినవాడనే నని భావింతును'అంటూ తన మదిలో లేశమాత్రంగా నున్న సంశయమును వ్యక్తపరుస్తూ-దుందుభి శిరస్సు వద్దకు రాముణ్ణి తీసుకుని సుగ్రీవుడు వెళ్లగా-రాముడు తన కాలి బొటనవ్రేలుతో త్రోయగనే అది పది యోజనములు పైమేర కేగెను.ఆ అద్భుత విచిత్ర ఆశ్చర్యమగు సన్నివేశమును జూచిన సుగ్రీవుడు తన మంత్రులతో-భళిభళి యని శ్లాఘిస్తూ, రఘురామా- బలిష్టమైన ఈ ఏడు తాటిచెట్లనూ చూడుము. వాలి వీటి ఒక్కోక్కటిని అవలీలగా కదిలించి వాటి ఆకులను రాలిపోయినట్లు చేయువాడు. నీవు ఒకే బాణముతో వీటిని కొట్టి రంధ్రము చేయగలిగితివేని,నీచే వాలి చంపబడుననెడి విశ్వాసము కలుగును అని మరల అనెను.

రాముడు శరమును సంధించి ఏడు సాల వృక్షములను చీల్చి ఛిద్రము చేసి,కొండనుచేధించి,నేలను చొరబారి తిరిగి రామును అమ్ముల పొదిలోనికి శరములు వచ్చెను.

సుగ్రీవుడు అతి ఆశ్చర్యచకితుడై-అంజలి ఘటిస్తూ, ప్రభూ నీవు సామాన్యుడవు కావు. జగన్నాధుడవు పరంధాముడవు పరమాత్మవు,నా పురాకృత పుణ్యఫలమున నీతోడి స్నేహము లభించినది.మహాత్ములైన వారు సంసార బంధ నివృత్తికి నిన్ను సేవింతురు.అట్టి వారికి ముక్తీ మోక్షము ప్రసాదించు నిన్ను,మిత్రునిగా పొంది,మరల ఎటు సంసారమును కోరుకొందును.భార్య పుత్ర సంపదలన్నీ నీ యొక్క మాయా విలాసములే! దేవదేవ! ఇతరములేవియూ నిన్ను కోరను,నన్ను దయచూడుము. సత్పురుషులకు ఆశ్రయమగు స్వామీ! నా భాగ్యము నేమందును! మట్టి కొరకు గోతిని త్రవ్వవానికి నిధి లభించినట్లున్నది. అనాది నుండీ నాకు గల అజ్ఞాన ప్రాప్తమైన సంసార బంధమును చేధించినట్లయినది. యజ్ఞములు చేతగానీ, యాగములు చేతగానీ దానములు చేతగానీ,తపముల చేతగానీ, మున్నగు ధార్మిక కార్యములతో కూడా ఈ సంసార బంధము చివికిపోదు సరికదా, మరింత ధృడపడును,కానీ పరంధామా! రామా! అదంతయూ నీ పాదకమలములు దర్శించిననే నాశనమ గును, నా మనసు అరక్షణమైననూ నీయందే లగ్నమై ఉండుగాక- ఆతరముల వైపు పోకుండును గాక. రామా రామా యనుచు, నీ నామమును ఒక్కక్షణమైననూ స్మరించగలడనెవారు సర్వపాపముల నుండీ విముక్తుడై పోగలడు. రామచంద్రా! వాలిని జయించుటను గానీ, భార్య సుఖమునుగానీ ఇపుడు నేను కోరను, సకల బంధ విమోచనమగు నీ పదముల యందలి భక్తినే సదా కాంక్షించుదును.

రఘురామ ప్రభా! సంసారము నీ మాయావిలాసము నేను,నీ అంశాభూతుడును. తత్కారణముగ నీ పాదదాస భక్తునిగా నన్ను అనుగ్రహించి నన్ను సంసార సంకటము నుండీ బయట పడవేయుము. ఇంతకు పూర్వము నీ మాయాచ్ఛాది చిత్తవృత్తుడనైనపుడు శత్రువులు,మిత్రులు,ఉదాసీనులు నాకు గోచరించే వారు. కానీ నీ పాదారవింద దర్శనము మాత్రమునే సర్వమూ పరబ్రహ్మ స్వరూపముగా గోచరమగుచున్నది. ఎవడు స్నేహితుండు, ఎవడు శతృండు? ఈ మాయ ప్రాణములు బంధించి యుండునంతవరకే ఈ త్రిగుణ ప్రభావముండును. ఆ మాయ ఎంతవరకూ ఉండునో శతృ మిత్రాది భావనా పరంపర అంతవరకు ఎంత వరకూ ఈ అజ్ఞాన జనితమగు నానాత్వభావము నిలునో, అంతవరకూ ఈ మృత్యుభయ ముండును. ఎవడు అవిద్యను ఉపాసించునో- అంతవరకూ అతడు అంధకారములో మునిగి యుండును.సర్వ విధముల ఈ పుత్ర కళత్రాది బంధనము కేవలము మాయామూల జగత్తు మాత్రమే. కావున రామా! నీ దాసురానగు ఈ మాయను మానుండి దూరముచేసి వేయుము. ప్రభూ! నా చిత్తప్రవృత్తి నీ

**మిగతా ప్రక్కపేజీలో . . .**

17వ పేజీ తరువాయి భాగం . . . . .



పాద పద్మములయందే నిలిచియుండు గాక! పలుకు నీ నామ సంకీర్తమునందు,కథాకథన మున పుల కించును గాక! నా శరీరము నీ అంగ సంగము నందు గాక! నా కన్నులు యెపుడూ యెల్లప్పుడూ నీదివ్య మంగళ విగ్రహమునందు గురువులను సదా స్మరించు గాక! నీ దివ్యమగు చరితమును తరచు నా చెవులు వినును గాక! నీ పాదయుగళము భవదీయ మందిరముల వైపునకే చరించును గాక!

రామా గరుడధ్వజా! సర్వకాల సర్వావస్థల యందు శివబ్రహ్మా దులు పూజలందు నీ దివ్య పదయుగళమునందే శిరము ప్రణమిల్లు గాక- అని సుగ్రీవుడు అనుచుండుట గని రఘువరుండు - మిత్రమా- నీవు నాతో పలికినదంతయు నిస్సంశయముగా సత్యమైననూ- అగ్ని సాక్షిగా నీతో మైత్రిని చేసి ప్రతిగా చేసినదేమున్నది యని లోకము నన్ను నిందించ గలదు.లోకాపవాదు నిస్సంశయముగ నాకు సంభవిం చును,అందువలన నీవు పోయి వారిని సమరమునకు ఆహ్వానింపుము. ఒక్క బాణముతో వాలిని వధించి నిన్ను రాజ్యాభిషిక్తుణ్ణి కావించెదను. అని మైత్రి వాగ్దాన విషయం రాముడు సుగ్రీవునికి జ్ఞాపకం చేసెను.

అట్లేయని సుగ్రీవుడు వెనువెంటనే కిష్కింద యందలి ఉప వనమున కేగి గొప్ప నాదము చేసి వాలిని యుద్ధమునకు పిలిచెను. తమ్ముని గర్జన విని రోషపూరితుడైన వాలి సుగ్రీవుడున్న ప్రదేశమునకు వచ్చుచున్న వాలి హృదయముపై పిడికిలితో ఒక గుద్దును ఘట్టిగా మోదెను. తిరిగి వాలి సుగ్రీవుణ్ణీ,సుగ్రీవుడు వాలినీ పరస్పరమూ ముష్టి ప్రహరము ల్జేయుట గని,ఇద్దరూ ఒకేరూపున నుండుట చూచి రాముడు ఆశ్చర్యచకితుడాయెను. తాను బాణము విడిచినచో సుగ్రీవుడు వధింప బడునో యేమో యని శరము సంధింపడాయెను. ఇలా పోరుచూ సుగ్రీ వుడు రక్తము గ్రక్కుచూ యుద్ధము నుండి పారిపోయి వచ్చెను.

సుగ్రీవుడు రాముణ్ణి సమీపించి-రామా సోదర రూపమున నున్న శత్రువుచే నన్ను చంపింప నెంతివే! నన్ను చంపదలచినచో ప్రభూ! స్వయముగా నీవే చంపుము.సత్యవాదీ, శరణాగత వత్సలా,నాకు విశ్వా సము కలిగించి,ఏవి ఇటుల మిన్నకుంటివి'అని ప్రశ్నించగా-

సుగ్రీవుని మాటలు వినంగనే రాముని రెండు కన్నులూ అశ్రు లతో నిండిపోచెను. **'సుగ్రీవా! నీవు భయపడవలదు-మీ యిరువురి రూపములూ ఒకే విధముగ నుండుట చూచి-మిత్రుడవగు నిన్ను తొందరపాటున గాయపరతునేమోనని సంశయించితిని. నా చిత్త ధృధము కొరకు నీకొక గురుతునొసగెదను'** అని లక్ష్మణుని వంక తిరిగి- లక్ష్మణా! నీవొక బాగుగా వికసించిన పుష్పమాలను తెచ్చి సుగ్రీవుని మెడలో వేయుము. నతనిని వాలితో యుద్ధమునకు ప్రేరేపించుము' అనిన తోడనే-

అన్నగారు చెప్పినట్లు లక్ష్మణుడు సుగ్రీవుని మెడలో పుష్ప మాలను వేసి- వానితో యుద్ధమును సన్నద్ధము చేసెను.


రామలక్ష్మణులు చెప్పిన విధముగా సుగ్రీవుడు మాల ధరించి,ధైర్యము పుంజుకుని వెళ్లి - గతంలోవలె వాలినుద్దేశిస్తూ- దిక్కులు పిక్కటిల్లేట్లు ఘట్టిగా గర్జించెను. అది విని వాలి మహా క్రోధుడై యుద్ధమునకు బయలుదేరు చుండగా- తెలివూన భార్య యగు తార భర్తను **"నాకెందుకో ఇపుడు మీరు పోరునకు వెళ్లుట ఉచితము కాదని తోచు చున్నది.ఇప్పటికిపుడే మీచే పోరున భంగపడి , తిరిగి వెంటనే యుద్ధ ఘీంకారము చేస్తున్నాడంటే వెనుక ఎవరో బలమైన వాడు సుగ్రీవునకు సహాయుడై ఉండవచ్చును- అని భయ పడుతూ నడ్డు పలుకగా** - ప్రియ సతీ, తారా! నీకు ఏర్పడిన సంశయమును వీడుము' అంటూ తార పట్టుకున్న చేయిని వదిలించుకుంటూ,నా చేయి విడువుము. సుగ్రీవుని కెవరైన తోడు నిలుచుగాక,వానిని వధించి వత్తును. అయిననూ ఇవ్వనమున సుగ్రీవునకు ఎవరు సాయము వత్తురు. అటుల వచ్చిననూ ఇద్దరినీ ఒకేవారు సంహరించి వస్తాను. సంశ యించకుము. శత్రువు యుద్ధమునకు రా-రమ్మని పిలుస్తు న్నపుడు శూరుడైన వాడెట్లు ఇంటిలో నుండగలడు? ఇరు వురిని వధించి వత్తును తారా! భయము నొందకుము అనగానే-

తార వాలి నుద్దేశిస్తూ- నాకు తెలిసిన విషయము ను వివరింతును వినుడు-మన పుత్రుడు అంగదుడు వేటకు వెడుతున్నపుడు-ఎవరో శ్రీమంతుడు,తేజశ్శాలీ అయోధ్యాపతి దాశరధియట. సోదరుడగు లక్ష్మణునితోనూ,దండకారణ్య మునకు వచ్చినాడనీ,అతని భార్య సీతను రావణాసురుడు అపహరించినాడనీ మీ తమ్ముని సాయమున జానకి జాడలు వెదకుచూ ఋష్యమూక పర్వతమున సుగ్రీవునితో అగ్నిసాక్షిగా మైత్రి బంధము చేసుకుని లక్ష్మణ సహితుడైన రాముడు యుద్ధ మున వాలిని చంపి నిన్ను రాజుగా చేతునని ప్రతిజ్ఞ చేసినా డని వింటిని. ఇటుల వాగ్దానము గొన్న సుగ్రీవుడు నీపై మరల యుద్ధమునకు వచ్చుచున్నాడు. నీచే యుద్ధమున భంగపడినవాడు తిరిగి వెంటనేయుద్ధమునకు ఎటుల వచ్చును? కావున నాధా నీవు వైరము వదలుము.సుగ్రీవుని పిలిపించుము.యువరాజ పట్టాభిషేకము గావింపుము. నీవు రాముని శరణు పొందుము. వానర శ్రేష్టా! నన్ను అంగదుణ్ణి ,వానర రాజ్యమును,వానర కులమును రక్షింపుము అంటూ కన్నుల రెంటి నుండీ ధారలుగా కన్నీరు స్రవించుచుండగా వాలి పాదములు పట్టుకుని గట్టిగా తార రోధించ తోడెను.


మిగతా వచ్చేనెలలో . . .

# చెంగవెల్లి వెంకట్‌కు ఉత్తరప్రదేశ్‌లో యష్ భారతీ-2016 సేవా పురస్కారం

వార్తలు



ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో అక్టోబర్ 26వతేదీన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన చెంగవెల్లి వెంకట్‌కు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ యష్ భారతి -2016 పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్ చేస్తున్న సేవలను ముఖ్యమంత్రి కొనియాడారు. **ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా వెంకట్ సేవలందిస్తున్నారు.** ఉత్తరప్రదేశ్ హోంశాఖకు,వైద్యఆరోగ్యశాఖకు డయల్ 100పోలీస్ సేవలు అమలు చేయడంలో వెంకట్ అందించిన సూచనలను అఖిలేష్ అభినందించారు **ఈ పురస్కారంకు గాను వెంకట్‌కు రూ.11లక్షల నగదును,ప్రతినెలా రూ.50వేలు అందించడం జరుగుతుంది.** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్‌కు మేనేజింగ్ డైరెక్టరుగా పేద బ్రాహ్మణుల సంక్షేమానికై కృషిచేస్తూ,విద్యార్థులకు ఉపకారవేతనాలను,నిరుద్యోగ యువకులు స్వయం ఉపాధి ఋణాలు,పోటీ పరీక్షలకు శిక్షణ,వృద్ధులు,నిరాశ్రయ మహిళలకు,చిన్నారులకు ఉపకారవేతనాలు అందించేందుకు బృహత్తర పథకాన్ని నేరుగా బ్యాంకు ఖాతాలో నిధులు చేరేలా కార్యాచరణ నిర్వర్తించడంలో వెంకట్ పాత్ర బహు కీలకం. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంప్రభుత్వం అత్యున్నత పురస్కారం తొలిసారిగా తెలుగువారికి రావడం అభినందించడం తెలుగువారందరికీ గర్వకారణం.



## సాంకేతిక సమస్యలను పరిష్కరించాలి

ఏలూరు: బ్రాహ్మణ సంక్షేమ సంస్థ ద్వారా వివిధ పథకాల లబ్ధిని పొందడం కోసం పేద బ్రాహ్మణులు దరకాస్తు చేసుకునే విషయంలో ఎదురౌతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని ఆసంస్థ జిల్లా సమన్వయ కర్త సూరంపూడి కామేష్ సంస్థ చైర్మన్ ఐ.వై.ఆర్ కృష్ణారావును కోరారు. బ్రాహ్మణ సంక్షేమ సంస్థ సమావేశాన్ని హైదరాబాద్ లో ఇటీవల నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంక్షేమ సంస్థ ద్వారా అమలవుతున్న పథకాలకు సంబంధించి పశ్చిమగోదావరి జిల్లా నివేదికను సంస్థ చైర్మన్ కృష్ణారావుకు అందజేసినట్లు ఆయన తెలిపారు. చాణిక్య పథకం ద్వారా జిల్లా 360మంది లబ్ధిదారులను ఎంపిక చేయాలని లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటి వరకు 170మంది దరఖాస్తుచేసుకున్నారని చెప్పారు. బ్రాహ్మణ సంక్షేమ సంస్థ ద్వారా అమలుచేస్తున్న పథకాల లబ్దిని పొందడం కోసం దరఖాస్తుచేసుకొనే విషయంలో ఎదురవుతున్న సాంకేతిక పరమైన సమస్యలను పరిష్కరించాలని సంస్థ జనరల్ మేనేజర్ భవానీ శంకర్‌ను కృష్ణారావు ఆదేశించారని తెలిపారు. భార్గవ మేచింగ్ పథకం ద్వారా జిల్లాలోని పట్టణాల్లో బ్రాహ్మణులు కర్మకాండలు నిర్వహించుకునేందుకు భవనాలు నిర్మించాలని కృష్ణారావును కోరగా సానుకూలంగా స్పందించారని చెప్పారు.

## బ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలి-శ్రీకాంత్‌శర్మ


రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానిస్తున్న బ్రాహ్మణ సంఘం నాయకులు

కదిరి: బ్రాహ్మణులు రాజకీయంగా చైతన్యవంతులు కావాలని రాష్ట్ర బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు జె.శ్రీకాంత్‌శర్మ అన్నారు. వారు ఆంజనేయస్వామి ఆలయంలో సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశములో బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు బాబు ప్రకాష్ అధ్యతన జరిగింది. సమావేశంలో ముఖ్యఅతిధిగా శ్రీకాంత్‌శర్మ హాజరై ప్రసంగించారు. బ్రాహ్మణులు అన్నిరంగాల్లో ముందుండాలన్నారు. బ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి,పేదలకు ఋణాలు అందజేసి,అభివృద్ధికి కృషిచేయాలన్నారు. అందరూ ఐక్యంగా కలిసికట్టుగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. నిరుపేద బ్రాహ్మణులకు అన్ని రకాలుగా ఋణాలు కల్పించి వారి అభివృద్ధికి కృషిచేయాలన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడిని తాలూకా అధ్యక్షులు బాబు ప్రకాష్,హరిప్రసాద్ ఫణి సన్మానించారు.


## బాలాజీనగర్ బ్రాహ్మణ సేవా సంఘం వారి కార్యక్రమాలు

నెల్లూరు: బ్రాహ్మణసేవాసంఘం వారి అర్ధ సంవత్సర సర్వసభ్యసమావేశం నవంబరు 6వతేదీన జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.విద్యానిధి దాతలకు జ్ఞానికలు అందజేయబడునని తెలిపారు.నవంబరు 27వ తేదీన శ్రీకురవాడ లలితమ్మ కళ్యాణమండ ంలో మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించబడుతుందని వారు తెలిపారు. **(వంకా శ్రీహరిప్రసాదరావు)**



# కైలాసగిరి కొండల్లో శివుడి ముఖం ప్రత్యక్షం

– శాటిలైట్ ఫోటోలను తీసిన గూగుల్



ప్రపంచవ్యాప్తంగా ఉన్న జనాభాలో అనేక మతాలకు చెందిన దేవుళ్ళను ఆరాధించే ప్రజలు న్నారు. కొందరు నాస్తికులు కూడా ఉన్నా రను కోండి. వారి సంగతి ప్రక్కన పెడితే భూమిపై జీవిస్తున్న చాలా మందిలో ప్రతి ఒక్కరూ తమ ఇష్టాలకు అనుగుణంగా ఏదో ఒక దేవుడిని పూజిస్తారు. ఇక మన దగ్గర ప్రధానంగా హిందువుల విషయానికి వస్తే, శివుడు, విష్ణువు లాంటి దేవుళ్ళను ఆరాధించే వారు కూడా చాలామందే ఉన్నారు. అయితే ఎవరు ఎవర్నీ పూజించినా..తమ కష్టాలను పారద్రోలమని, తమ కుటుంబంలో సుఖ సంతోషాలు నిండాలని దేవుడిని వేడుకొంటారు. దేవుడు ప్రత్యక్షమై వరాలు ఇవ్వడని తెలిసినా పూజిస్తారు. ఎందుకంటే అదో నమ్మకం. కానీ నిజంగా దేవుడు ప్రత్యక్షమైతే? అవును మీరు విన్నది నిజమే! దేవుడు ప్రత్యక్షమయ్యాడు. అదెవరో కాదు శివుడు. అలా అని ఇప్పుడు సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలు కూడా హల్‌చల్ చేస్తున్నాయి.



టిబెట్‌లో ఉన్న మౌంట్ కైలాశ్ పర్వత శ్రేణి గురించి తెలుసు కదా! దాదాపు 6వేల 718 మీటర్ల ఎత్తు ఉంటాయి. ఆ పర్వతాలు. ఈ ప్రదేశాన్ని సాక్షాత్ శివుడు నివాస స్థలంగా కూడా పేర్కొంటారు. ఎంతోమంది హిందువులు, బౌద్ధ సన్యాసులు, జైనులు ఈ పర్వతాలకు వచ్చి కొద్దిరోజులు గడిపి,తమ ఇష్ట దైవమైన శివుడ్ని ప్రార్థించి మరీ వెళుతుంటారు. అయితే ఈ పర్వతాలను గూగుల్ మ్యాప్స్ శాటిలైట్లు ఇటీవల ఫోటో తీసాయి. ఆ ఫోటోలో ఓ అద్భుతం చోటు చేసుకున్నదని పలువురు చెబుతున్నారు. అదేమిటంటే.. గూగుల్ శాటిలైట్లు ఈ పర్వతాలను ఫోటోలు తీసినపుడు ఆ కొండలపై శివుని ముఖం కన్పించిందట. ఫోటోల్లో శివుని ముఖాన్ని కూడా స్పష్టంగా చూడవచ్చంటూ దానికి చెందిన ఫోటోలు కొన్ని ఇప్పుడు ప్రచురిస్తున్నాం. శివుడి బొమ్మ కనిపించినప్పుడే గూగుల్ శాటిలైట్లు పలుకోణాల్లో తీసిన ఫోటోల్లోనూ,శివుడి ముఖం కన్పిస్తుందంటూ పలువురు ఆఫోటోలను చూసి చెబుతున్నారు. సాధారణంగా మేఘం అడ్డం వచ్చినపుడు దాని నీడ భూమిపై పడుతుంది కదా! అలాగే ఆ కొండలపై ఆ ముఖం కన్పించిందంటూ పలువురు దీన్నికొట్టిపారేస్తున్నారు. కానీ కొందరు మాత్రం సాక్షాత్ శివుడే ఆ కొండల్లో ఉన్నాడని అందరికీ ఆయన ముఖం కనిపించిందని చెబుతున్నారు.


## యర్రగొండపాలెం బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం

గౌరవాధ్యక్షులుగా రెంటచింతల శ్రీరామచంద్రమూర్తి,తాళ్ళపల్లి సత్యనారాయణ రావు,దేవులపల్లి విశ్వనాథం,అధ్యక్షులుగా నంద్యాల శ్రీనివాసాచార్యులు,ఉపాధ్యక్షులుగా ములకలపల్లి నందగోపాల్,కార్యదర్శి అన్నమరాజు రమేష్‌బాబు,ఉపకార్యదర్శులు మద్రి రామచంద్రరావు,వణుకూరి వెంకట సుబ్రహ్మణ్యం,కోశాధికారిగా పాలుట్ల ఉమామహేశ్వరరావు,కార్యవర్గసభ్యులుగా దేవులపల్లి మంజునాథ్,తాళ్ళపల్లి కళ్యాణ చక్రవర్తి,చక్కిలం నాగరాజు,మంత్రి యుగంధర్,పశుమాముల మృత్యుంజయశాస్త్రి, కాసులనాటి శ్రీనివాసమూర్తి,తోటపల్లి సత్యనారాయణ,అయ్యలరాజు ప్రసాద్,మధురపాటి సురేష్‌బాబు,అన్నమరాజు వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. **(చీమలమర్రి వేంకట సుబ్బారావు,ఒంగోలు)**

**బేస్తవారి పేట మండల బ్రాహ్మణ సేవా సమితి నూతన కార్యవర్గం:–**అధ్యక్షులుగా తోటపల్లి వెంకట శేషఫణిశర్మ,ఉపాధ్యక్షులు ఓరుగంటి సుబ్రహ్మణ్యం,ప్రధాన కార్యదర్శి వాకిచెర్ల శివప్రసాద్ ,సంయుక్త కార్యదర్శి అనపర్తి నరసింహశాస్త్రి,కోశాధికారి రామాయణం రవీంద్రనాథ్,కార్యవర్గసభ్యులు దామకోట్ల సుబ్బరాయశాస్త్రి,తూమలూరి శంకరయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. **(చీమలమర్రి)**

**తనకోపమే తన శత్రువు. తన శాంతమే తనకు రక్ష.-సుమతీ శతకం.**

# శివపార్వతుల కళ్యాణం జరిగిన ప్రదేశం ఇదే! దీన్ని దర్శిస్తే దంపతులకు సమస్యలే ఉండవట!!



హిందూ సాంప్రదాయప్రకారం పెళ్ళి అంటే మూడుముళ్ళబంధం. ఇద్దరు వ్యక్తులు ఒక్కటయ్యే శుభ ముహూర్తాన దేవతలు,దేవుళ్ళు కూడా ఆశీర్వదిస్తారు. దంపతు లిరువురూ తమ జీవితంలో ఎలాంటి సమస్యలూ లేకుండా సుఖ సంతోషాలతో జీవించాలని పెద్దలు ఆశీర్వదిస్తారు. అయితే **భార్యాభర్తల జీవితం మరింత సుఖమయంగా ఉండాలంటే ఉత్తరాఖండ్‌లోని ఓ ప్రాంతంలో ఉండే శివాలయాన్ని దర్శించాలట. దీంతో వారి సమస్యలన్నీ తొలగిపోతాయట.** ఉత్తరాఖాండ్‌లోని రుద్రప్రయాగ్ జిల్లా త్రియుగి నారాయణ్ అనే గ్రామంలో వేల సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతన శివాలయం ఉంది. **ఇక్కడ ఒకప్పుడు పార్వతీదేవి శివుడ్ని వివాహం ఆడాలని తలంచి,అనేక సంవత్సరాలపాటు తపస్సు చేసిందట. దీంతో పార్వతి తపస్సుకు మెచ్చిన శివుడు ఈ దేవాలయంలో విష్ణు సమక్షంలో పార్వతిని వివాహం చేసుకున్నాడట.** అయితే ఇక్కడ పెళ్ళిచేసుకునే వారితోపాటు,పెళ్ళి అయినవారు కూడా ఈ దేవాలయాన్ని సందర్శిస్తే వారి దాంపత్య కష్టాలు తొలగుతాయట.








దీంతోపాటు మరెన్నో విశేషాలు ఈ ఆలయ చరిత్రలో దాగి ఉన్నాయి. దేవాలయంలో ఉన్న **"హవన్ కుండ్"** అనే ప్రదేశంలో బ్రహ్మదేవుని సాక్షిగా పార్వతి, పరమశివుడు ఒక్కటయ్యారట. **ఇదే ప్రదేశాన్ని దంపతులు దర్శించుకుంటే వారి సమస్యలన్నీ తొలగిపోతాయట.** ఈ శివాలయంలో ఉన్న **"అఖండ్ ధుని"** అనే ప్రదేశంలో **ఎల్లప్పుడూ మంట యాగాగ్ని రూపంలో మండుతూనే ఉంటుందట. ఇక్కడే పార్వతీ శివులు మంట చుట్టూ ఏడు అడుగులు నడిచారని చెబుతారు. అందుకే ఈ దేవాలయానికి అఖండ్ ధుని ఆలయం అనే పేరు కూడా వచ్చింది.** శివాలయంలోనే ఉన్న నీటి కొలనులో శివపార్వతుల కళ్యాణం తర్వాత బ్రహ్మస్నానం చేశారట. అందుకే ఈ కొలనుకి **"బ్రహ్మకుండ్"** అనే పేరు వచ్చింది. **ఈ కొలనులో మునిగితే తమ పాపాలు తొలగిపోతాయని భక్తులు నమ్ముతారు.** ఆలయంలోనే ఉన్న మరో కొలనులో విష్ణువు స్నానం చేశారట. అక్రమంలో ఆయన పార్వతీ దేవికి సోదరుడిగా వ్యవహరించి,అన్ని కార్యక్రమాలను పూర్తిచేయడంతోపాటు,శివపార్వతుల కళ్యాణం కూడా జరిపించారట. అందుకే ఈ కొలనుకు **"విష్ణు కుండ్"**అని వ్యవహరిస్తారు. దేవాలయంలో ఉన్న మరో నీటి కొలనులో శివుడు,ఇతర దేవతలో కలిసి స్నానం చేశారట. అందుకే దీన్ని **"రుద్రకుండ్"**అని పిలుస్తారు. శివుడు తన వివాహానికి ముందు ఇక్కడ స్నానమాచరించారట. **ఇక్కడ స్నానం చేసే దంపతులకు సంతాన సమస్య తొలగిపోతుందని విశ్వసిస్తారు.**





# ధర్మసందేహాలకు సమాధానాలు

బ్రహ్మశ్రీ అన్నదానం చిదంబరశాస్త్రి, సెల్: 9848666973.

**1.నాగేంద్రప్రసాద్, హైదరాబాద్**

**ప్రశ్న. కార్తీక శుద్ధ చతుర్ధశినాడు ఆబ్ధికము పెట్టిన మరుసటి రోజున కార్తీక పౌర్ణమిని జరుపుకొనవచ్చునా? దోషమా తెలుపగలరు–**

**జవాబు:** జరుపుకొనవచ్చును. ఆబ్ధికమునాడు నియమమే ఎక్కువ. దానికి ముందురోజు అతివాసము నాడు కొన్ని నియమములు పాటించాలి. కానీ ఆబ్ధికము మరుసటి రోజున పుణ్యకార్యములు చేయుట దోషము కాదు. పరేహని తిల తర్పణము ఆబ్ధికము నాడే ఇచ్చుచున్నాము. కావున ఆనాడు కార్తీక పౌర్ణమి పుణ్యకార్యం జరుపుకోవచ్చును. శుభకార్య ములకు మాత్రం అంత మంచిది కాదు. ఏదైనా తిలతర్పణం ఆబ్ధికము నాడు సమర్పించిననూ దాని విధి మరుసటిరోజుదే కావున శుభకార్యములకు దాన్ని వినియోగించుట మంచిది కాదు. కానీ పుణ్యకార్యములకు అభ్యంతరం లేదు.

**2.నాగేంద్రప్రసాద్, హైదరాబాద్**

**ప్రశ్న: వివాహము తెల్లవారుఝూమున 4గం॥కు జరిగినచో, వివాహ తిథి అప్పటి ప్రకారం జరుపుకోవలెనా? లేక ముందు రోజు తిథి ప్రకారం జరుపుకోవలెనా?**

**జవాబు:** వివాహ ముహుర్త తిథినే సంకల్ప తిధిగా చెప్పుట తప్ప,నాటి సూర్యోదయ తిథి చెప్పవలసిన పనిలేదు. మరుసటి రోజు ఉదయం, సూర్యోదయ తిథియు చెప్పవలసిన పనిలేదు. సంధ్యావందనము చేయునచో మరుసటిరోజు అంటే ఆ సూర్యోదయ సమయపు తిథిని సంకల్పంలో చెప్పాలి. చేసేటి సంధ్యావంనము మరుసటిరోజుది కావున, దానికి బ్రహ్మ ముహుర్తమే ఇది కావున .

**3.కమలకుమారి, హైదరాబాద్.**

**ప్రశ్న: దీపారాధన కుందిలో మూడు వత్తులను కలిపి కాకుండా విడి విడిగా మూడు దీపాలను వెలిగించ వచ్చునా?**

**జవాబు:** దీపారాధన కుందిలో మూడు వత్తులను కలిపి వెలిగించుట యేమియునూ పద్దతి కాదు. మూడు వత్తులు వేయాలి, రెండు వత్తులను మాత్రమే వెలిగించాలి. అసలు ఒక కుంభ వత్తి,రెండు అడ్డ వత్తులు వేసి,కుంభవత్తిని,ఒక అడ్డ వత్తిని వెలిగించాలి. రెండవ అడ్డ వత్తిని మోహినీ వత్తి అంటారు. దానిని వెలిగించరాదు. అశుభములందు ఒకే వత్తి వెలిగిస్తారు. కావున శుభములందు ఒక వత్తిని వెలిగించ రాదు. ఇటీవల ఒకే రంధ్రము కల దీపారాధన వత్తులు అమ్ముచున్నారు. అందువలన రెండు వత్తులు కలిపి అంతే వేయుట జరుగుతున్నది. అఖండము నందు ఎక్కువ పోగులతో ఒకే వత్తిగా లేదా గుడ్డను వత్తిగా వెలిగించుట విధి కావున అది దోషము కాదు. సాధారణంగా మూడు వత్తులు వేసి,రెండు వత్తులను వెలిగించుట విధానము.

## ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్

పేరు:............................................................

ఊరు:............................................................

మీప్రశ్న:........................................................

..................................................................

..................................................................

పంపినవారి సంతకము.

## యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాజధాని . . పక్కా ఇస్లామిక్ దేశం అబూదావీ, అక్కడ హనుమత్ యజ్ఞం నిర్వహించారు.

రాజకుటుంబం నుండి ఒక రాజకుమారుడు సుల్తాన్ దానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. రావడంతోనే **"జై శ్రీరామ్!"** అని అక్కడున్న అందర్నీ పలకరింత ఒక్క క్షణం అందరూ షాక్ . అందరికీ ఆశ్చర్యం తేరుకోవడానికి రెండు నిముషాలు పట్టింది. అక్కడున్నవారిలో భారతీయులకంటే జన్మత: ముస్లీం ధర్మానికి చెందినవారు. అరబ్ జాతీయులే ఎక్కువ. అందరికీ మేలు జరగాలని ఈ యజ్ఞం ఫలమంత మవ్వాలని,ప్రపంచ శాంతికి సనాతనధర్మమే శరణ్యమని ఆ రాకుమారుడు సందేశం వినిపించి **"జై శ్రీరామ్"** అని తన ప్రసంగాన్ని ముగించారు.

ఇక్కడ హిందూ మూలాలున్న మన ముస్లీం సోదరులు కూడా వాస్తవాలు తెలుసుకుంటారని ఆసిస్తూ..జై శ్రీరామ్

**-ఓరుగంటి విశ్వం.**

వ్యక్తిత్వ వికాసం

# ఆత్మవిశ్వాసం

- శ్రీతోటపల్లి శ్రీధరశర్మ.

మనిషి శరీరం ఒక అద్భుతమైన నిర్మాణం.ఇందులో అనేక శక్తిసామర్థ్యాలు దాగి ఉన్నాయి. వీటి గురించి సర్వం తెలిసిన శాస్త్ర వేత్త ఈ సృజనకు కారకుడైన పరాత్పరుడేనని పురాణగాథలు చెబుతాయి. మానవ శక్తుల్లో సంపూర్ణత ఇప్పటికీ పూర్తిగా బహిర్గతం కాలేదు.అందువల్ల తాను చేతకాని వాడి నని మనకు మనమే భావించ కూడదు.తనలో అణిగి ఉన్న బలం గురించి మనకు తెలియదు.

మనిషిలో అనంత శక్తి సముద్రం ఉంది. మనకు మొట్టమొదట కావాల్సింది ఆత్మవిశ్వాసం. మన ఇతిహాసాలు,చరిత్రలను పరిశీలిస్తే ఘన కార్యాలు సాధించిన స్త్రీ పురుషుల్లోని మూలశక్తి వారి ఆత్మవిశ్వాసమేనని స్పష్టమవుతుంది. వందయోజనాల సముద్రాన్ని దాటి లంకను చేరిన హనుమంతుడి మూలశక్తి. తనపై తనకు ఉన్న అపార విశ్వాసమే. ఈ పనిని వేరే ఎవరో ఎందుకు, దీన్ని నేనే సాధించగలను అనే ఆత్మవిశ్వాసం, ధైర్యం ఉన్న వ్యక్తే చివరికి విజయం సాధించి తీరతాడు.ఆలెక్కన,మానవుల్లో అందరూ కార్యసాధకులే!

సంకల్పశక్తిని బలపరిచే శీలగుణం మనిషికి చాలా అవసరం. ఆ నిర్భయ తత్వం గురించే ఉపనిషత్తులన్నీ వివరిస్తాయి. భౌతిక ప్రపంచంలోనైనా ఆధ్యాత్మిక జీవనంలోనైనా, భయం అనేది పతనానికి కారణమవుతుంది. కొన్నిసార్లు ఆ భయమే మనిషిని పాపకార్యాలకు పురి గొలుపుతుంది.

ఎటువంటి పరిస్థితుల్లోనైనా మనిషి ధీరత్వం ప్రదర్శించాలి. సమాజధోరణి వింతగా ఉంటుంది. భయపడితే మరింత భయపడతారు.ధీరుడిగా కన్పిస్తే,శత్రువులైనా దాడి చేయడానికి ఆలోచిస్తారు.ఈ వివేకం కలిగి ఉంటేనే,మానవుడు ఎటువంటి అంతరాయం లేకుండా కార్యాన్ని సాధించగలడు.

తక్కిన అన్ని శక్తుల కంటే ఆత్మ విశ్వాసమే బలమైంది. అది సాక్షాత్తు భగవంతుడి నుంచి వచ్చేదే కాబట్టి,దాని ముందు ఇతర శక్తున్నీ వీగిపోవాల్సిందేనని విజ్ఞులు చెబుతారు. **"నేను చాలా బలహీనుడ్ని,నేనేం చేయగలను?"** అనే భీరత్వం మంచిది కాదు. సూక్ష్మాతి సూక్ష్మమైన పరమాణువు ఎంత శక్తివంతమైందో అందరికీ తెలిసిందే. మనిషి సైతం అంతే!

ఏ పనిలోనైనా,దైవబలానికి తోడు మనిషి ప్రయత్నం ఉండాలి. పట్టుదల ఉంటే విజయం ఎప్పటికైనా సాధ్యమే అవుతుంది.ధైర్యం,మానసిక బలం ఉంటే గమ్యం చేరడం చాలా సులువు.**" బలమే జీవితం,బలహీనమే మరణం"** అని లోకోక్తి. ఉత్సాహంతో శ్రమిస్తే గమ్యం కనుచూపుమేరలోనే ఉంటుంది.

**మనిషి ఒక్కసారి ఓటమి చెందినా,మరోసారి ప్రయత్నిస్తూనే ఉండాలి. అప్పుడే అతడి లక్ష్యం తప్పక సిద్ధిస్తుంది!**

## దక్షిణ అంటే ... అది ఒక దేవత !

దక్షిణాదేవి సాక్ష్యంగా పుణ్యకార్యాలు చేసే మనుష్యుల పుణ్య వివరాలు దేవ సభలో చెప్పి దేవత పాపాన్ని హరించి పుణ్యాన్ని,శుభ ఫలితాలను ఇస్తుంది.ప్రమాణం యజుర్వేద స్వాధ్యాయం. . . **దక్షణాభిర్ దక్షిణా ణా నామ్. . .అపహత పాప్మానో.** . . అని ఉంది. ఋగ్వేదంలో దక్షిణాదేవి స్తోత్రం కూడా ఉంది. యజ్ఞఫలితం రావడం కోసం అక్కడ దక్షిణా దేవిని ప్రీతి కోసం చదవాలి. **దక్షిణ ఇచ్చే యజమాని ప్రతి కార్యక్రమాలలో పాపాలను బ్రాహ్మణులు మనస్పూర్తిగా స్వీకరించి పాపాన్ని కర్మ దోషాల్ని వెంట తీసుకెళ్ళి ప్రాయశ్చిత్తం చేసుకుంటారు.** నవగ్రహ శాంతులు కర్మ కోసం బాధపడుతున్న పూర్వ పాపాలు గురించి ఇంకా చెప్పాలా?. . .కార్యక్రమం నిర్వహించే ఆచార్య,బ్రహ్మలు పాపాన్ని గ్రహిస్తారు. యజమానికి వారి ఇష్టసిద్ధిని ప్రసాదిస్తారు. ఇది వాస్తవం. అందుకని దక్షిణ లేని యజ్ఞం వైదిక కార్యక్రమాల ఫలితం ఉండదు.(నిష్ఫలం) శాస్త్రంలో చెప్పినట్లుగా దక్షిణలు గోవు దూడ, బంగారం,వస్త్రాదులు ఇంకా చాలా ఇవ్వాలని ఉంది. అయితే ప్రస్తుత కాలంలో యజమానికి కష్టంగా ఉండకూడదని మన పెద్దలు,పండితులు ప్రస్తుత చలామణి అయ్యే ద్రవ్యం ఇవ్వడం తప్పు కాదని పండితుల అభిప్రాయం. యజమాని స్థానంలో ఉన్న వాళ్ళ బ్రహ్మ ఆచార్య ఋత్విక్ దక్షిణలు వాళ్ళకు కాలానుగుణంగా సంతృప్తి చెందేలా చూసుకోవడం యజమాని స్థానంలో ఉండే ప్రతి భక్తుడి ధర్మం.




# రామాయణంలో వివిధ రకాల పాత్రలు-వాటి విశిష్టత

- శ్రీలక్కరాజు శ్రీనివాసరావు,అద్దంకి.సెల్:9847166751.

**సీతాదేవి**

**రా**మాయణానికి కధానాయికి సీతాదేవి. భారతీయ స్త్రీలకు ఆదర్శమూర్తి. సకల ధర్మాలకు స్ఫూర్తిదాయిని అయిన పాత్ర సీతాదేవి పాత్ర. జనకుని కుమార్తై గావున జానకి,విదేహుడి కూతురు గనుక వైదేహి,నాగటిసాలులో లభించినది కనుక సీత,అమోదిజ అని,సౌందర్యరాశి కావున సుందరి,శ్రీరాముని చేపట్టినది కనుక రామపత్ని యని,భూమి నుండి లభించినది కనుక భూమిజ,భూపుత్రి, భూజాని అని,మిధులా నగర కుమార్తై కావున మైధిలి, దశరధుని కోడలుగాను పలు నామాలతో పిలువబడినవి.

శ్రీమహావిష్ణువు రావణసంహార నిమిత్తం శ్రీరామావతారం దాల్చగా,ఆతని సహపత్నిగా శ్రీమహాలక్ష్మి సీతాదేవిగా, జనకునికి అతని ముద్దులపట్టిగా పెరిగెను.

సీతకు వివాహ వయస్సు రాగా, ఆమెను తన ఇంటగల శివుని ధనస్సు నెక్కుపెట్టిన వానిగా, తన కుమార్తైను ఇవ్వగలడని జనకుడు శపధం చేసెను. ఆమె గుణ రూప సౌందర్యములు తెలిపిన ప్రతి రాకుమారుడు వివవాహమా డాలని కోరికతో శివుని విల్లు ఎక్కుపెట్టి ప్రయత్నించి విఫలమైరి. విశ్వామిత్రుడు తన యాగ పరిరక్షణకై రామలక్ష్మణులను జనస్ధానమునకు తీసుకువెళ్ళెను. అచ్చట తాటకి, మారీచ, సుభాహులను అంతం చేసిన తరువాత మిధులా నగరానికి జనకుల ఆహ్వానంపై వెళ్ళెను.

గురుదేవుల ఆజ్ఞతో శివి ధనుర్భాణం చేసెను. జనవాక్యము ప్రకారం సీతాదేవిరాముని భార్య అయ్యింది. ఈ శుభ సందేశమునకు జనకుడు దశరధునికి పంపెను. నలుగురి కుమారులకు వివాహ మయ్యెను. కోదండ రాముడు కళ్యాణ రాముడయ్యెను. శ్రీరాముడు సీతాదేవిని, భరతుడు మాండవిని,లక్ష్మణుడు ఊర్మిళను,శత్రుఘ్నుడు సుతకీర్తిని వివాహమాడిరి. ఆరంభ సమయములో శివధనుర్భంగం గావించిన శివద్రోహి ఎవరని క్రోధముతో పరశురాముడు అచటకి వచ్చెను. శ్రీరాముడు పైవాదనకు దిగెను. అంతట తన చేత నున్న విష్ణు చాపమును పట్టుకోమని పరుశురామునికిచ్చెను. దానిని పట్టుకున్న వెంటనే అతని దివ్యశక్తులు మేల్కొని శ్రీరాముడు సాధారణ క్షత్రియ రాజకుమారుడు కాదనియు, దైవాంశసంభూతుడని గ్రహించి శాంతించి తపోభూమిలోకి వెళ్ళిపోయెను.

వివాహ వేడుకలు మిథుల,అయోధ్య నగరాలలో రంగ రంగ వైభవంగా జరిగెను.

కైక కోరిన రెండు వరాల వలన శ్రీరాముడు వనవాసం, భరతునికి పట్టాభిషేకం జరుగవలసి వచ్చెను. శ్రీరాముడు తండ్రి మాటపై అడవులకు భార్య సీత,తమ్ముడు లక్ష్మణుడితో వెళ్ళెను. రాముని వియోగం దశరధుని మరణం,అయోధ్యానగరానికి ప్రభువు లేని సింహాసనము శూన్యంగా ఏర్పడెను.మిథిలా నగరాన్నుంచి తిరిగి వచ్చిన భరతుడు తల్లి చేసిన దుశ్ఛర్యకు ఆమెను దూషించి, రాముడు లేని అయోధ్య నాకవసరం లేదని తను రాజ్యపాలకుడిని కాలేనని, నిస్సందేహంగా తెలిపి,రాముని కొరకు అడవులకు బయలుదేరి వెళ్ళెను. భరతుని కోరికపై శ్రీరాముని పాదుకలను సమర్పించెను. వాటినే ప్రతినిధిగా భావించి 14ఏళ్ళు పరిపాలించెను. రామలక్ష్మణులు గంగానదీ తీరందాటి అత్రి మహర్షి ఆశ్రమమునకు చేరిరి. అక్కడ సీతాదేవి,అనసూయకు తన వివాహ వృత్తాంతం చెప్పెను.సీతను ఆశీర్వదించి సతీ ధర్మమును చెప్పెను. అచటి నుండి అగశ్యాశ్రమము చేరెను. కొంతకాలం నివశించిరి.

తరువాత పంచవటి చేరిరి. అక్కడ రామలక్ష్మణులను గామించిన సూర్పణక సీతాదేవిని మింగ బోగా లక్ష్మణుడు ఆమె ముక్కు చెవులు కోసి అవవమానించి పంపెను. శూర్పణక తన సోదరులగు ఖరదూషణాదులకు తగవుకు పంపెను. 14వేలమంది రాముని చేత మరణించిరి.

అంతటితో ఊరకొనక రావణునితో సీత ఎంతో అందగత్తెనని, తనకు భార్యగా తగిదని,నీ కొరకు నేను ప్రయత్నించానని, వీరుడవు,సూరుడవు నీవద్ద ఉండవలసిన స్త్రీ అని సీతను వర్ణించి చెప్పి అన్నను సీతా అపహరణకై పంపెను. మారీచుని సాయంతో రావణుడు సీతను అపహరించి,లంకనందు ఉంచెను. సీతా వియోగంతో రాముడు తీవ్ర దు:ఖమును పొందినవాడై, ఆమెను వెదకుచూ,ఋష్య మూక పర్వతమును చేరెను.ఋష్యమూక పర్వతముపై అన్నగారికి భయపడి,తాను దాగివున్న సుగ్రీవునికి అభయమిచ్చి, వాలిని సంహరించి కిష్కిందకు రాజును చేసెను.

వానర సమూహము సీతాదేవి అన్వేషణకై నాలుగు జట్టులుగా చేరి,నాలుగు దిక్కులు వెతకిరి. మూడు దిక్కులకు వెళ్ళిన వారు. నిరాశతో తిరిగి వచ్చిరి. దక్షిణ దిక్కునకుయ వెళ్ళిన హనుమంతుడు, జాంబవంతుడు,అంగదీశుడు,నలుడు మొదలగువారు సంపాతీయను పక్షిరాజు ద్వారా సీత జాడను కనుగొనెను.

నూరు యోజనాల దక్షిణ సముద్రము రావణు డింట

మిగతాప్రక్క పేజీలో . . .

గొప్ప కళ ఎప్పుడూ సరళాతి సరళంగా ఉంటుంది.

24వ పేజీ తరువాయి . . .

లంకలో అశోక వనములో ఉన్నట్లు చెప్పెను. ఆమె దుద్దుల రాశిని హనుమం తుడు గోష్పాదమును దాటినట్లు అవలీలగా దాటి లంఖిణీని శిక్షించి,సుందరమగు వనాల మధ్య అంత: పురాన్ని వెతకుతూ అశోకవనంలో రావణుని చెరలో దర్శిం చెను.

రాక్షసస్త్రీలు సీతాదేవి రావణుని గొప్ప తనం వివరించుచూ,నరుడైన రాముడు ఈ లంకా పట్టణాన్ని దాటటం కల్లయని,మనసు మార్చుదానికి రావణుని అభీష్టము దీర్చి,పలు సుఖాలు ఉండగలవని వారు తెలిపిరి. హెచ్చరిం చిరి. అరిచిరి, గోల చేసిరి. చంపి భక్షిస్తామని బెదిరించిరి. ఏమి చేసినా చెక్కుచెదరక జానకీదేవి శ్రీరాముని దర్శనముకై జీవించెను.

హనుమంతుడు తాను రామ బంటునని,మీ జాడకై వేలాది వానర ప్రముఖులు వెదకుచున్నారని,మీకు భయం వలదని రామకథను వినిపించి,ఆనవాలను ఇచ్చి తిరిగి సీతమ్మనుండి చూడామణిని తీసుకొనిపోయెను. రావణుని సభలో రాముని సందేశం వినిపించెను. లంకాదహనం చేసెను. రాక్షస వీరుల బలాన్ని అంచనావేసి, సీత జాడను శ్రీరామునికి చెప్పెను.

అపార జలధికి వారధిని నిర్మించి,సుగ్రీవుని నాయ కత్వంతో లక్షలాదిమంది వానరుల సైన్యంతో చుట్టుముట్టిరి. రాక్షస వీరులెందరు ఆ యుద్ధమున మరణించిరి. రామ రావణ యుద్ధం జరిగెను. రాముడు జయించెను. లంక పట్టణమునకు విభీషణుడు మహారాజుగా పట్టాభిషిక్తుడ్ని చేసెను. తిరిగి సీతను పరిగ్రహించుటకు శీలపరీక్షకై అగ్నిలో దూకెను. బ్రహ్మదేవుని వాక్యములో ఆమె సత్శీలతను గుర్తించి,లోకాపవాదమును తొలగించుకొని,సీతను అనుగ్ర హించెను.

అయోధ్యకు చేరి భరతుని దీక్షను విరమింపజేసి, పట్టాభిషిక్తుడై సీతారాములకి లవకుశలు పుత్రులు జన్మించిరి. ముప్పదివేల సంవత్సరములు పరిపాలన చేసి శ్రీరాముడు అవతార పరిసమాప్తి చేసెను.

సీతాదేవి లక్ష్మీదేవి స్థానానికి వెళ్ళిపోయెను. ఉత్తర రామాయణంలో సీతాదేవి పరిత్యాగం,వాల్మీకిమహర్షి ఆశ్రమం లో అజ్ఞాతవాసం గడిపి. లవకుశలకు జన్మనిచ్చెను. వారిరు వురూ వాల్మీకి మహర్షి అనుంగ శిష్యులై రామాయణ గాథను గానం చేయుచుండెను. ఆ గానమునకు అయోధ్యలో ప్రదర్శిం చెను. రాముడది విని నిమగ్నుడయ్యెను. అశ్వమేథ యాగం నిర్వహించుట,స్వర్ణసీతను ప్రక్కన ఉంచుకుని యాగం నిర్వహిం చుట,యాగ అశ్వమును లవకుశులు పట్టి బంధించిరి. అంతట అయోధ్యపురి రక్షకులైన లక్ష్మణ భారత,శత్రుఘ్నులతో యుద్ధం జరిగెను. వారందరూ పిల్లలచేతులలో ఓడిపోయిరి. రాముడే స్వయముగా యాగశ్వరములకు వచ్చెను. రాముడి లవ కుశలకు యుద్ధం జరిగెను. వాల్మీకి చొరవతో వీరు నీ బిడ్డలేనని ఈమె నీభార్య సీత యని అప్పగించెను. అంత సీత ఆ బిడ్డలకు తండ్రికి అప్పగించి,భూమిలో కలిసిపోయెను. **జనకునింట పుట్టి, దశర థుని మెట్టి రాముని పత్నిగా జీవించి జీవితమంతా కష్టాల మయంగా జీవించెను. అందుకే నేడు ఆడవాళ్ళకు సీత అనే పేరు పెట్టుకోవడానికి జంకుతారు.**

*సిగతావచ్చే సంచికలో . . .*


యజ్ఞోపవీతం పత్రిక
ప్రతి బ్రాహ్మణుని హృదయ స్పందన!
ప్రతి బ్రాహ్మణుడు ఈ పత్రిక ద్వారా లబ్ధి పొందాలి!!

**యజ్ఞోపవీతం పత్రిక**
**ఉన్న ఇంట**
**సకల సౌభాగ్యాలే !**

**చందాదరులకు గమనిక: ప్రతినెలా 20వతేదీలోగా మీకు "యజ్ఞోపవీతం"పత్రిక అందనట్లయితే 20-30లోగా మీరు మీచందానెంబరు తెలుపుతూ, సెల్:9966250595కు యస్.యం.యస్.తెలపండి!**

**యజ్ఞోపవీతం చేతపట్టి బ్రాహ్మణుడిగా**
**గర్వపడండి!**
**బ్రాహ్మణ కార్పోరేషన్ సేవలను**
**వినియోగించుకొని**
**తలెత్తుకు జీవించండి!**
**తోటి బ్రాహ్మణునికి సహాయపడండి!!**

**'యజ్ఞోపవీతం" జీవితచందా రూ.2000/-మాత్రమే.జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావందన వి.సి.డి మరియు సంధ్యావంద పుస్తకమును ఉచితంగా పంపబడును.**

# సోదరి బృందంతో కృష్ణవేణి

-శ్రీముళ్ళపూడి పాండురంగ సాయినాథ్,శ్రీమున్నలూరి బోస్,

*గత సంచిక తరువాయి. . .*

**భ**క్తికి కొలత లేదు. పటాటోపం, ఆడంబరం మొదలైన లక్షణాలను గురువులు పసికడతారు. శిష్యుడు దూరం నుండి గంగాజలం తేవాల్సిన పనేం ఉంది? భక్తితో ఏ జలాన్ని సమర్పించినా గురువు,దైవం స్వీకరిస్తారు.

అంతేకాదు,శిష్యులు,భక్తులు ఎక్కడికెక్కడో పోనక్కర లేదు. గంగాయమునల కోసం ఆగంగయమునలే సద్గురువులు. తమ వద్దకు ఎపుడు వస్తారా,వారి పాదాలను తమపై ఎప్పుడు ఉంచుతారా అని ఎదురు చూస్తుంటాయి. ఇంకా గంగాయము నలే భక్తి ఉన్న చోటుకు వెళతాయి.

**దాసగణు:** ఒక విశేష పర్వదినాన ప్రయాగలో స్నానం చేద్దామనుకున్నాడు దాసగణు. సాయిబాబా అనుమతి కోరాడు. దానికోసం అంతదూరం వెళ్ళవలసిన పనిలేదు. ఇదే మన ప్రయాగ తీర్థం. నీ మనస్సులో ధృఢ విశ్వాసముంచు అన్నారు సాయి. దాసగణు సాయి చరణాలపై శిరస్సు ఉంచగానే రెండు బ్రొటనే వ్రేళ్ళనుండి గంగా,యమున జలాలు ప్రవహించాయి. గగుర్పాటు చెందాడు దాసగణు. అశృధార కారింది సంకల్పి తం గా దాసగణు నోటినుండి సరస్వతీస్తోత్ర రూపంలో ప్రవ హించింది. సాయిబాబా భక్తులకు సాయి మహావిష్ణువు, ఎందుకంటే ఆయన పాదాలనుండి గంగ ప్రవహించింది కనుక.

*"సప్తసాగర పర్యంతం తీర్థస్నాన ఫలం తుయాత్।*
*గురుపాద పయోవిందో; సమస్రాంశేన తత్ఫలం॥"*-అనగా ఏడు సముద్రాల వరకు గల అన్ని పుణ్యతీర్థాలలో స్నానం చేయడం వలన ఎటువంటి ఫలం కలుగుతున్నదో అవి గురు పాద జలంలోని ఒక్క బిందువులో వెయ్యవ భాగానికి సమా నము అంటుంది గురుగీత.

ఇంకా ... **"కాశీక్షేత్రం నివాసంచ జాహ్నవీ చరణోదకం।**
**గురుర్విశ్వేశ్వర సాక్షాత్ తారకం బ్రహ్మనిశ్చయం॥"**-అంటే గురుదేవుని నివాస స్థలం కాశీక్షేత్రం,గురుదేవుల పాదోదకమే పవిత్ర గంగానది. శ్రీగురుదేవుడే విశ్వేశ్వరుడు. నిశ్చయంగా తారక బ్రహ్మ గురువే అంటుంది గురుగీత.

## సాయిబాబా విష్ణువు,శివుడు.

**జలరాం బాబా:** జలరాం బాబా నిరతాన్నదానం చేసేవాడు. ఆయన వద్దకు భక్తులు,యాత్రికులు,శిష్యులు వచ్చేవారు సేవలందించేందుకు. ఒక భక్తుడు ఆయన వద్దనే ఉండ సాగాడు. సేవ చేసుకుంటూ ఉండిపోయాడు ఆభక్తుడు జలరాం బాబా గృహంలో. ఆ భక్తుడు గంగాయమునలలో స్నానం చేసి శరీరాన్ని పవిత్రం చేసుకొనేందుకు అనుమతిని ఇమ్మని కోరాడు. జలరాం బాబాని.ఆయన నవ్వి ఊర్కున్నాడు. భక్తుడు చాలా సార్లు అడిగాడు. ఎప్పుడు బాబా చిరునవ్వు నవ్వేవారు. ఒకరోజు బాబాను గట్టిగా కోరాడు ఆ భక్తుడు. **"రేపు వెళుదువు కానీ, ఈ రాత్రికి సింహ ద్వారం ముందు మంచం వేసుకొని పరుండు"** అన్నారు బాబా. అతడు అలాగే చేశాడు. అర్థరాత్రి మెలకువ వచ్చింది. కళ్ళు తెరచి చూసే సరికి ఇద్దరు స్త్రీలు కుండలతో నీళ్ళతొ లోనికి తీసుకపోతున్నారు.తలుపులు వాటంతట అవే తెరుచుకున్నాయి. వారు కుటీరంలోనికి పోయి తాము తెచ్చిన నీటిని బానలలో పోసి వెళ్ళిపోయారు. తలుపులు వాటంతట అవే మూసుకున్నాయి. తెల్లవారింది. రాత్రి జరిగిన విషయాన్ని జలరాం బాబాకు ఆభక్తుడు విన్నవించాడు. ఆయన **" భక్తా! నీవు చాలా భాగ్యవంతుడివి. గంగాయమునలు నీకు దర్శన మిచ్చారు. ఎక్కడైతే సాదుసత్పురుషుల సేవ జరుగుతుందో అక్కడకు గంగా,యమునలు తమ పవిత్ర జలాలతో వెళతాయి"**అన్నారు. ఆ భక్తుడు **" నాకు సర్వతీర్థములు ఇక్కడనే ఉన్నాయి. నేను వేరే యాత్రలు చేయపని లేదు"** అని బాబాకు నమస్కరించాడు. దాసగణు తాను రచించిన స్థవనమంజరిలో**" ఓ సాయి సమర్ధ నీపాదపంకజ దర్శనమే మాకు పవిత్ర గోదావరి దర్శనం.మీ కరుణాకటాక్ష వీక్షనాలు మాపై ప్రసరింపచేసి,పాపప్రక్షాళన చేసి మమ్మల్ని పునీతులను చేయగల సమర్ధులు మీరే"** అని రాస్తారు. ఇక్కడ గోదావరినే ప్రత్యక్షంగా తీసుకోనక్కరలేదు. ఏనదికైనా దానిని వర్తింపచేయవచ్చును. సాయివంటి అవతార పురుషులకు అది వర్తిస్తుందనడంలో సందే హం లేదు.

జనజీవనంలో ముడిపడిన వాహిని,పిలిస్తే పలికేటట్లుగా ఉంటుంది. ఒక్కొక్కసారి అడగనక్కరలేదు. మాతృప్రేమ అట్లా ఉంటుంది నదీమతల్లులకు.

***సనందుడు:*** సనందుడు ఆది శంకరాచార్యుల వారి శిష్యుడు. బ్రహ్మ విద్య విషయంలో అధిక పురోభివృద్ధి కనబడరుస్తూ ఉంటే తోటి శిష్యులకు ఈష్యా కారణమైంది. ఆ సంగతి ఆచార్యులవారికి తెలుసు. శ్రీశంకరులు తన ఇతర శిష్యులతో గంగానది ఆవల తీరానికి చేరారు.**"ఓ సనందా! వేగంగా రా! "** అని గంగకు ఈవలి వైపున ఉన్న సనందుడిని చూసి కేక వేశాడు. ఆ కేకను అందరూ విన్నారు. సనందుడు గురువాజ్ఞ వినగానే ఆయన పాదాలముందు

**మిగతా ప్రక్కపేజీలో. . .**

26వ పేజీ తరువాయి . ..

వాలాలని నిశ్చయించుకున్నాడు. వారిద్దరి మధ్య అగాధమైన గంగ ప్రవహిస్తుంది. అతని మనసులో**"ఆహా! గరూపదేశాలు జనులను సంసార సాగరమునుండి కాపాడుచుండగా, నన్ను ఈ గంగ ప్రవాహాన్నుంచి దాటించలేదా?"** అని తలచి వెంటనే గంగానదిలోనికి నడవ సాగాడు. ఇక్కడ సనందుడు గంగను ప్రార్ధించలేదు. ఆమె తల్లి బిడ్డడు వేసే ప్రతి అడుడు క్రింద పద్మాన్ని ఉంచి దాటేవరకు నడిపించింది. కానీ, సనందునకు ఈ విషయం తులియదు. మనసంతా గురువుపై లఘ్నమైంది. అందరూ ఆ సంఘటనను గంగకు ఆవలివైపు నుండి తిలకించారు. గురుభక్తిని అందరూ ప్రశంసించారు.సనందుడే ఆతర్వాత పద్మపాదుడయ్యాడు.

**మాతకు ఎందుకు మన వంట పాత్రలు?**

ఒక భక్తుడు వాసుదేవానంద సరస్వతి ఆశ్రమంలో ఉండే పాత్రలను నర్మదానది ఒడ్డుకు తెచ్చి తోముతున్నాడు. ఒక పెద్ద గిన్నె అతని చేతినుండి జారి నదీ ప్రవాహంలో కొట్టుకుపోతుంది. అతడు వెంటనే వాసుదేవానందులవారి వద్దకు వెళ్ళి ఈ విషయం తెలిపాడు. వాసుదేవానందులు నర్మదా తీరానికి వచ్చి నదికి నమస్కరించి నర్మదా మాతా! మన గిన్నెను తీసుకొని ఏమి చేస్తుంది. బాలగోపాలరమైన మనకు వంట వండుకునేందుకు ఎందుకు కష్టాన్ని కలిగిస్తుందని అంటుండగానే, ఆ పాత్ర కెరటాలపై కొట్టుకువచ్చి వాసుదేవానందులవారి పాదముల వద్ద ఆగింది.వాసుదేవానందులవారు నర్మదా మాతకు మరలా వందనంచేశారు.

అమ్మకు కష్టమా? శంకరాచార్యులవారు మాతృమూర్తి పేరు ఆర్యాంబ. తన నివాసానికి ఎంతో దూరంలో ఉన్న పూర్ణానదికి ప్రతిదినం వెళ్ళి పూజచేసి వచ్చేది. ఆమెకు వయసు పైబడింది. ఒకరోజు పూర్ణానదికి వెళ్ళిన ఆమె ఎంతసేపటికి తిరిగిరాలేదు. బాలకుడైన శంకరులు తల్లికై వెదక సాగాడు. ఎండవేడిమికి తట్టుకోలేక ఆమె మార్గమధ్యంలో సొమ్మసిల్లి పడిపోయింది. తల్లికి సపర్యలు చేశాడు శంకరులు. తల్లికి శ్రమలేకుండా ఎలా చేయాలని ఆలోచించాడు. అంతే సంకల్పించుకున్నాడు.

రాత్రి భారీగా వర్షం పడింది. పూర్ణానది తన ప్రవాహమార్గాన్ని మార్చుకున్నది. ఆనది శంకరాచార్యులవారి గృహ సమీపం నుండి పోయేటట్లు తన ప్రవాహ మార్గాన్ని మార్చుకున్నది. ఇప్పటికీ పూర్ణానది శంకరాచార్యులవారి గృహం సమీపం నుండే ప్రవహిస్తుంది. మహాత్ములు ప్రార్ధించనక్కలేదు. వారితలంపే చాలు.

మిగతా వచ్చే సంచికలో...

## సరదా సమాచారం . ..వార్త నిజమే నండి!

# భార్య చేతుల్లో తన్నులు తనే భర్తల ర్యాంకింగ్‌లో ఇండియాకు 3వస్థానం

భార్యాభర్తలు అన్నాక వారి మధ్య మనస్పర్ధలు రావడం సహజం. ఈ క్రమంలో వారు కొన్నిసార్లు గోడవ పడ్డా మళ్ళీ కలసిపోతారు. ఎందుకంటే జీవితం మొత్తం ప్రయాణించాల్సిన జంట కదా. కనకే ఎలాంటి మనస్పర్ధలు వచ్చినా సర్ధుకుపోవాలి. అయితే ఇలా జరిగితే అంతా బాగానే ఉంటుంది. కానీ దంపతుల మధ్య వచ్చే గొడవలు తారా స్ధాయికి చేరి వారిద్దరూ కొట్టుకునే దాకా వస్తే...? అలాంటి స్ధితిలో బలం ఉన్నవారిదే పై చేయి అవుతుంది. ఈ సందర్భంలో సహజంగా భర్తలకే ఎక్కువ బలం ఉంటుంది. కాబట్టి వారే భార్యపై పైచేయి సాధిస్తారు. అది తిట్టడంలో అయినా,కొట్టడంలో అయినా,కానీ మన దేశంలో మాత్రం అలా కాదట. భార్యలదే పై చేయి అవుతుందట. అవును. మీరు విన్నది నిజమే.

దంపతుల మధ్య తలెత్తే గొడవల్లో మన దేశంలో అయితే భార్యలదే పైచేయి అవుతుందని, ఈమధ్యే తెలిసింది. సాక్షాత్తు ఐక్యరాజ్య సమితే ఈ విషయాన్ని వెల్లడించింది. సదరు సంస్థకు చెందిన ప్రతినిధులు అనేక దేశాల్లోని ఫ్యామిలీ కోర్టుల్లో సర్వేలు చేశారట.చివరికి తెలిసిందేమిటంటే ఈజిప్టు,,బ్రిటన్ భారత్‌లలో దంపతుల్లో భార్యలే భర్తలను హింసిస్తూ, కొడుతూ వారి నుంచి విడాకులు తీసుకుంటున్నారట. దీన్ని బట్టి వారు తెల్పిందేమిటంటే ఆ మూడు దేశాల్లో ఇప్పుడు భార్యాబాధితులు పెరిగిపోయారట. **ఆ వరుసలో మన దేశానికి 3వ ర్యాంకు రావడం గమనార్హం.**

సాధారణంగా దంపతులు కొట్టుకునే స్ధితి దాకా వస్తే అప్పుడు భర్తలు ఎక్కువగా చేతికే పని చెబుతున్నారట. కానీ **భార్యలు మాత్రం చేతిక,దొరికిన సూదులు,చీపుర్లు,గరిటెలు, గిన్నెలు, కిచెన్‌లో వాడే కత్తులు,చెప్పులు వంటి వస్తువులతో భర్తలపై దాడులు చేస్తున్నారట. ఈ క్రమంలో మన దేశంలో ఇటీవలి కాలంలో భార్యాబాధితలు ఎక్కువగా పెరుగుతున్నాని సదరు పంస్ధ చేసిన సర్వేలో తేలింది.** అయితే గృహహింస విషయానికి వస్తే ఆడైనా,మగైనా ఒకటేనని, బాధితులు ఎవరైనా బాధితులే అని, వారికి న్యాయం జరగాలని నదరు సంస్ధ భావిస్తున్నట్లు తెలిపింది. అంతే కదా మరి,..! **గృహహింస చేస్తే అది స్త్రీ అయినా పురుషుడైనా విడిచి పెట్టకూడదు. ఎందుకంటే అందరికీ సమ న్యాయం జరగాలన్నదే కదా, మన చట్టం... .**



# పురాణ మీమాంస

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

*గత సంచిక తరువాయి . ..*

**ప్రశ్న: రాహుకాలంలో దీపారాధ దేవాలయంలోనే చేయవలెనా? నియమాలు ఏవి?**

**జవాబు:** మంగళవారం రాహువుకు ప్రీతియని రాహుకాలంలో మంగళవారం దీపారాధన చేస్తారు. నిమ్మకాయ చిప్పలలో దీపారాధన చేస్తారు. అయితే రాహుకాల దీపారాధన ప్రతీరోజూ కూడా చేయడం శ్రేయస్కరం. దీపారాధన చేయుకాలములో దుర్గాష్టోత్తరం పారాయణం చేయడం అవసరం. దేవాలయంలో తలుపులు తెరిచి వుంటేనే రాహుకాల దీపారాధన చేయవలెను. రాహుకాల దీపారాధన చేయువారు ఉపవాసం (దీపారాధన చేయువరకు) ఉండాలి. నిత్యం ఆడవారు తలమీద పసుపునీరు చల్లుకొని తర్వాత దీపారాధన చేయాలి. ఒకవేళ దేవాలయం మూసివేసి ఉంటే ఇంటిలోనే దుర్గార్చన చేసి దీపారాధన చేయవలెను. పరిశుభ్రమైన నియమాలు పాటిస్తే ఇల్లు కూడా దేవాలయం మాదిరి విశేషాలు కలిగి ఉంటుంది. దుర్గాపూజ లేని దీపారాధన –**దీపారాధన లేని దుర్గాపూజ వృధా.**

**ప్రశ్న: హనుమద్ ప్రదక్షిణతో సర్వకార్యసిద్ధి అంటారు నిజమేనా? నియమాలు తెలుపగలరు?**

**జవాబు: " కలౌకపి వినాయక:"** అని మంత్ర ద్రష్టలు చెబుతారు. కలియుగంలో వినాయక,ఆంజనేయ ఆరాధనలలో త్వరగా కార్యసిద్ధి ఉంటుందని చెబుతారు. ఆంజనేయస్వామి ఆరాధనలో **"శౌచము"** ప్రధాన నియమం.**"శుచేర్భావ: శౌచం",** శుచి అనే విషయం ప్రతి అంశములోనూ ప్రదర్శించాలి. తత్రభావం చేత త్వరగా ఆంజనేయ అనుగ్రహం లభిస్తుంది. ప్రదక్షినాలు చేయు సమయంలో **"శ్రీరామ జయ రామ జయ జయ రామ"** అని అంటూ ప్రదక్షిణాలు చేయడం ద్వారా ఆంజనేయ స్వామి ప్రసన్నం అవుతారు.నిత్యం ఉతికిన బట్టలు ధరించడం,శిరస్నానం చేయడం,పగలు నిద్రావస్తు వినియోగం చేయకుండా వుండడం,సాత్వికార భోజనం,సదా రామనామ స్మరణ, అవకాశం ఉన్న సమయంలో సంక్షిప్త సుందరాకాండ పారాయణ చేయడం అవసరం. పక్కగుడ్డల మీద పగలు కూర్చున్నా,నిదురించిన వెంటనే శనైశ్చరుడు ఆవహించి కార్యవిలంభం చేకూరుస్తాడు.ఒకవేళ పగలు నిదురించవలెననే ఆరోగ్య నియమం ఉన్నవారు పగటి నిద్రకు ప్రత్యేక ఏర్పాటు చేసుకోవచ్చు. సంతానవృద్ధి, సంతతి యొక్క అభివృద్ధి, దేహసౌఖ్యం ,ప్రశాంత చిత్తం, ధృఢచిత్తం, విద్యాయోగం, కార్యజయం కావలసినవారు నిత్యం రామనామములో ఆంజనేయునికి ప్రదక్షిణ చేయుట సర్వదా క్షేమం. అలాగే సుందరాకాండ పారాయణం చేయుటకు అలవాటు పడండి.

**ప్రశ్న: ఇంటిలో ఈశాన్యములోనే దేవుడు ఉండాలా?గూడు ఎత్తుగా ఉండవచ్చా?**

**జవాబు:** శాస్త్రంలో ఎన్నోరకాలైన మతాంతరములు ఉంటాయి. వాస్తుశాస్త్రంలో ఈశాన్యంలో దేవతామందిరం నిర్మాణం చేసుకోమని తెలిపారు. అయితే తూర్పు,ఉత్తర సింహద్వార గృహాల విషయంలో ఈశాన్యం దేవతామందిరం ప్రైవశీ దృష్ట్యా కష్టం. అందుకే శాస్త్రంలో పద్ధతి ఒకటి ఏర్పరచారు. అందులో భాగంగా గృహమునకు వెనుక గదులలో వంట,భోజన,దేవతా అర్చన వంటివి ఏర్పరుచుకోమని చెప్పారు. మధ్యభాగంలో పడక,ధననిక్షేపం వంటివి,ముందుభాగంలో విద్య,బంధుమిత్ర కలయిక గదులు వంటివి ఏర్పరచ మని తెలియజేశారు. ఇది అంతా రక్షణ,ప్రైవశీ దృష్ట్యా చేసిన శాస్త్రమే. అందువలన మనం ఇంటి వెనుక గదులలో దేవుని గది నిర్మాణం చేసుకోవడం వాస్తు విరుద్ధం కాదు. ఇక దేవుడు మందిరం వీలైనంత ఎత్తులోను మనం కూర్చొని పూజించేటప్పుడు అందుబాటులో ఉండేటట్లుగాను ఏర్పరుచుకోవాలి. దేవుని గది శుభ్ర చేయు సందర్భంలో ఆ రేణువుల కూడా దేవునికి తగలకూడదు. కావున మందిరం ఎత్తులో ఉండాలి. కూర్చుని పూజచేయునపుడు మనకన్నా ఉన్నతాసనంలో దేవుడు ఉండాలి. కావున దేవతా మందిరం ఎత్తుగానే ఉండాలి.

**ప్రశ్న: భారతదేశంలో రామునికి,రామాయణానికి ఎందుకు అంత గౌరవం? ప్రాధాన్యం?**

**జవాబు:** మనకంటే ఇండోనేషియావవారు రామాయణాన్ని ఎక్కువగా గౌరవిస్తున్నారు. జాతీయ గ్రంథంగా చేశారు అని చరిత్ర మనం తెలుసుకోవాలి. వాల్మీకి రామాయణం దానికి ధర్మశాస్త్ర వ్యాఖ్యలు చదివిన వారికి రామాయణంమీద గౌరవం ఇంకా పెరుగుతంది. **"రామోవిగ్రహవాన్ ధర్మ:"** రాముడు ధర్మ స్వరూపుడు. ఆయన రామాయణంలో చూపిన ప్రతి అంశం ధర్మబద్ధంగా ఉంటుంది. రాజ్యపాలనలో ప్రజలందరూ సుఖించేలాగ ఆయన నడచారు. తండ్రితోను,సోదరులతోను, పిల్లలతోను, ప్రజలతోను, గరువుతోను. ఎవరితోనైనా ఎలా ఉండాలి అనే అంశం నేర్చుకోవాలి. అంటే రామాయణంలో రాముని పాత్ర ద్వారా తెలుసుకోవలసిందే. మనం మంచిగా, మన పిల్లల మంచి నడవడితో ఉండాలి. అనిన మనం రామాయణం చదివి పిల్లలకు కూడా రామాయణం తెలియ చేయవలసినదే. ఇలా ఎన్నో ధర్మసంబంధ అంశాలు ఉన్న చరిత్ర కావుననే రాముడు లేదా రామయణం అంటే భారతీయులకు అత్యంత గౌరవం.

## కేంద్రప్రభుత్వ నోటిఫికేషన్లు

## విద్యా,ఉద్యోగ సమాచారం

**యు.పి.యస్.సి-**440ఇంజనీరింగ్ పోస్టులకు (ఐ.ఇ.యస్) నోటిఫికేషన్ జారీఅయ్యింది.
దరఖాస్తుచేసుకొనే తేదీ అక్టోబరులో ముగిసింది.
ప్రిమిలరీ ఎగ్జామ్: హైదరాబాద్,తిరుపతి,విశాఖపట్నం,చెన్నైయ్.
మెయిన్ ఎగ్జామ్ సెంటర్స్: హైదరాబాద్,విశాఖపట్నం,చెన్నైయ్
వయసు: 2017జనవరి 1నాటికి 21-30సం॥ వయసు ఉండాలి. ఓ.బి.సి. 3సం॥లు,యస్.సి.యస్.టికి 5సంవత్సరాల సడలింపు.
**బి.బి.యన్.యల్.** ఇంజనీరింగ్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ అయ్యింది.
ఎలక్ట్రానిక్ అండ్ కమ్యునికేషన్,కంప్యూటర్ సైన్సు,ఇన్ఫర్మేషన్ టెక్నాలజి,ఎల్టఇకల్ అండ్ ఎలక్ట్రానిక్,ఎలక్ట్రికల్ అర్హతలు:బి.ఇ.లేదా బి.టెక్ లేదా బి.యస్.సి
ఎంపిక విధానం: గేట్ 2017 స్కోర్ ఆధారంగా షార్టలిస్ట్ చేసి ఎంపిక చేస్తారు. దరఖాస్తు ఆన్‌లైన్‌లో 2017 జనవరి 15 నుంచి ప్రారంభం,చివరి తేది: 2017 ఫిబ్రవరి 27వరకు.
**బి.యస్.యన్.యల్-** జేటి.ఓ.
ఉద్యోగం: జూనియలర్ టెలికం ఆఫీసర్.దరఖాస్తు 2017జనవరి 1 నుంచి 31వరకు
అర్హత: బి.టెక్,యం.యస్సీ 60శాతం మార్కులతో ఉత్తీర్ణత ఖాళీలు: 2వేల 510,
**హెచ్.పి.సి.యల్.పోస్ట్‌గ్రాడ్యుయేట్ ఇంజనీర్**
అర్హత బి.టెక్‌లో 60శాతం మార్కులతో ఉత్తీర్ణత,ఎంపిక విధానం: గేట్ 2017 స్కోర్,జి.డి.(గ్రూప్‌టాక్స్,ఇంటర్వ్యూ దరకాస్తులు: 2017,జనవరి-10నుండి ఫిబ్రవరి-10వరకు.
**యం.డి.యల్ (మజగావ్ డాక్ లిమిటెడ్) పోస్ట్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీ**
విభాగాలు ఎలక్ట్రికల్,మెకానికల్,అర్హత: సంబంధిత విభాగంలో బి.టెక్‌లో 60శాతం మార్కులతో ఉత్తీర్ణత,పోస్టులు: 8,ఎంపిక విధానం: గేట్ 2017 స్కోర్,ఇంటర్వ్యూ ఆధారంగా దరకాస్తు: 2017 జనవరి నుంచి ఫిబ్రవరి 6వరకు.

### ఆంధ్రప్రదేశ్‌లో...

256పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌వారు గ్రూప్-11నోటిఫికేషన్ జారీచేయబడింది.
నవంబర్2వతేదీతో ఈజారీచేసిన పోస్టులకు ఆన్‌లైన్ దరకాస్తుల పూర్తి అవుతంది.
వయసు 42సంవత్సరాల వరకు పొడిగించడమైనది.
ఇంతేగాక గ్రూప్-11 క్రింద 750పోస్టుకు నవంబర్‌లో నోటిఫికేషన్ జారీచేయబడుతుంది.
గ్రూప్-111 పంచాయితీ సెక్రటరీలకు కూడా నవంబరు నెలాఖరులో నోటిఫికేషన్లు జారీచేయనున్నారు.
సుమారు 1054పోస్టులు భర్తీ చేయనున్నారు.

### తెలంగాణాలో...

తెలంగాణాలో త్వరలో 2వేల అటవీశాఖ పోస్టులకు నోటిఫికేషన్.
గ్రూపు 11సప్లిమెంటరీ నోటిఫికేషన్ జరీచేయబడింది.
జే.యల్,డి.యల్,పంచాయితీ సెక్రటరీ గురుకుల పాఠశాల టీచర్లకు త్వరలో నోటిఫికేషన్లు జారీ చేయనున్నారు.

**పోటీపరీక్షలకు దేశంలోనే ప్రత్యేకంగా తెలంగాణాలో టి.వి.ఛానల్**
**ప్రవేశ పరీక్షలు,జాతీయ రాష్ట్రస్థాయి ఉద్యోగ పోటీ పరీక్షల్లో తెలంగాణా అభ్యర్థులు విజయకేతనం ఎగురవేయాలన్న దిశగా ఈ ప్రయత్నం సాగుతుందనిమన టి.వి. సి.ఇ.ఓ.ఆర్.శైలేష్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారు.**



# మహిళా పేజి మహిళలూ -ఈ పనిచేయద్దు !



మహిళలు,పురుషులు సమానమైనప్పటికీ శాస్త్ర రీత్యా కొన్ని పనులు చేయకూడదని చెబుతారు. అందులో ఇది కూడా ఒకటి.దీని భారతీయ జీవన విధానం రీత్యా ఆలోచించాల్సిన విషయం.తులసీదళాలను మహిళలు ఎప్పుడూ కోయకూడదని చెబుతారు. ద్వాదశినాడు తులసీదళాలను తాకరాదన్నది శాస్త్రం. పురుషులచేత కోయించవచ్చు. అయితే **పురుషులు కూడా బహుళ పక్షంలోని అష్టం,చతుర్ధశి,అమావాస్య తిథులలోగానీ పౌర్ణమినాడు గానీ,ఉభయ పక్షాలలో ఏకాదశి,ద్వాదశీ తిథులలో గానీ ఆది,మంగళ,శుక్రవారాలలో కానీ అసలు కోయకూడదు. తులసీదళాలలను ఒడిలోకి కోయకూడదు.ఆకులోకి కానీ ఏదైనా పళ్ళెంలోకి కానీ కోయాలి. తులసీదళాలను ఒట్టి నేలమీద ఉంచ కూడదు. అంత జాగ్రత్తగా ఉండాలి.**

మహిళామూర్తులకు తులసీ అర్చన శ్రేయోదాయకం. ఇంట్లో తులసి మొక్కను తప్పకుండా పెంచుకోవాలి. ఉదయం స్నానం తరువాత తులసి అర్చన చేయడం మంచిది. సంకల్పం చేసి,గోత్రనామాలు చెప్పుకున్నాక అమ్మవారి ప్రతిరూపంగా తులసిని భావించి ప్రార్ధించాలి. పసుపు,కుంకుమలతో పూజించాలి. శ్రీసూక్తంతో కానీ విడిగా కానీ షోడశుపచారాలు సమర్పించాలి. తులసి చెట్టు ఉన్న మట్టిలోనూ తులసి చెట్టుమీద అధికంగా పసుపు,కుంకుమ,అక్షతలువేయడం వలన అక్కడ వున్న పోషకాలు నశించి తులసి చెట్టు ఎక్కువ కాలం నిలువదు. కనుక పసుపు,కుంకుమ,అక్షతలు వేయవలసి వచ్చినపుడు చెట్టు మొదటిలో కాక,తులసికోట మొదటిలో వేయడం ఉత్తమం. తర్వాత తులసీ దేవిని ఈ స్తోత్రంతో జపించాలి.

*నమ: తులసి కళ్యాణి నమో విష్ణుప్రియే శుభే*
*నమో మోక్షప్రదే దేవీ నమ: సంపత్ప్రదాయిని*

అనంతరం తులసీ దళంలో నీరు పోసి ఆ నీరు తీసుకోవాలి. ఇది ఆరోగ్యానికి కూడా మంచిది.ఈ వాయువేగ కాలంలో కొద్దిసేపు తీరిక చేసుకుంటే తులసీదేవి పూజ చేసుకొని అమ్మవారి ఆశీర్వచనం తీసుకోవచ్చు.

## కాలివేళ్ళ సైజును బట్టి ఆడవాళ్ళ వ్యక్తిత్వాలు ఇలా ఉంటాయట !

కాలిబ్రొటన వ్రేలి కంటే ప్రక్కన ఉన్న వ్రేలు పొడవుగా ఉంటే ఆ అమ్మాయిని గడుసు అమ్మాయి అని అంటూ ఉండడం మనం చూస్తూనే ఉంటాం.మరి ప్రక్కవ వ్రేలికంటే బొటన వ్రేలు పెద్దదిగా ఉంటే అపుడు ఎలా అంటారు. ఇలాంటి సందేహాలు మనకు ఎన్నో వస్తూ ఉంటాయి. కాలి వ్రేళ్ళను బట్టి ఆడవాళ్ళ మనస్తత్వాలు,వ్యక్తిత్వాలు ఇలా ఉంటాయని జ్యోతిష శాస్త్రం చెబుతుంది.అవి ఏమిటో చూద్దాం! కాలివ్రేళ్ళ సైజును బట్టి వ్యక్తిత్వం:

**1.**కాలి వేళ్ళు అన్నింటిలో **బొటనవేలు పెద్దదిగా ఉంటే వారు చాలా తెలివిగానూ,సుజనాత్మకంగా ఉంటారట.**

**2.**అదే **బొటన వ్రేలు చిన్నగా ఉండేవారు ఏ పనైనా చాలా సులభంగా చేసేస్తారు.**

**3.**కాలి **రెండోవ్రేలు పొడవుగా ఉంటే వారిలో నాయకత్వ లక్షణాలు,ధైర్యం ఎక్కువగా ఉంటుంది.**

**4**.అదే **రెండవ వ్రేలు పొట్టిగా ఉండేవారు అందరితో కలివిడిగా ఉంటారు.**

**5**.కాలి **మొదటి మూడు వ్రేళ్ళు పొడవుగా ఉండి,చివరిది చిన్నగా ఉండేవారు చాలా శక్తివంతంగా,ధృఢంగా ఉండడమే కాకుండా, ఊహించని శక్తి వీరిలో ఉంటుంది.**

**6.**బ్రొటన **వేలు ప్రక్కన వ్రేలు పొట్టిగా ఉన్నవారు జీవితాన్ని అన్ని కోణాల్లోనూ,ఎంజాయ్ చేస్తూ, చాలా సంతోషంగా ఉంటారు.**

**7.**కాలి **చివరి వ్రేలు,చిటికెన వ్రేలు మినహా మిగతా వ్రేళ్ళు అన్నీ సమానంగా ఉండేవారు కుటుంబానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. అంతేకాక ఎదుటవారు చెప్పిన ప్రతీ మాటను శ్రద్ధగా వింటారు.**

**8.**కాలి **వ్రేళ్ళల్లో నాలుగవ వ్రేలు పొట్టిగా ఉన్నవారికి కుటుంబం,రిలేషన్స్ పట్ల పెద్దగా ఆసక్తి ఉండదు. వీరు బంధాలకు దూరంగా ఉండేందుకు ప్రయత్నిస్తారు.**

**9.చిటికిన వ్రేలు,నాల్గవ వ్రేలికి అంటుకొని ఉంటే, వీరు చాలా సిగ్గు,భయం కలిగి ఉంటారు.ఈ సిగ్గు కారణంగా బాధ్యతలకు కూడా దూరంగా ఉంటారు.**

**10.అదే చిటికన వ్రేలు నాల్గవ వ్రేలుకు దూరంగా ఉంటే వారు చాలా సాహసంగా ఉండడమే కాక,చాలా చమత్కారంగా మాట్లాడుతారు.**

**దావానలం లాగా క్రోధం అన్నది సర్వనాశనం చేసి గానీ వదలదు.-గాంధీజి.**

# ఒక్క నిముషంపాటు మీ వ్రేళ్ళను ఇలా మసాజ్ చేస్తే అద్భుత మార్పులు అవిఏంటో తెలుసా. . . ?

ఏంటి చేతి వ్రేళ్ళను రుద్దితే శరీరంలో అద్భుత మార్పులు జరగడం ఏంటి అనుకొంటున్నారా? అవును ఇది నిజమే! మన చేతివ్రేళ్ళలో మన శరీరంలోని చాలా అవయవాలు అనుసంధానం అయ్యి ఉంటాయి. అందుకే మన చేతి వ్రేళ్ళను రుద్దినపుడు శరీరంలో కొన్ని మార్పులు సంభవిస్తాయి.అయితే ఈ చేతి వ్రేళ్ళను అదేపనిగా రుద్దకూడదు. కొన్ని సెకండ్లపాటు రుద్దితే చాలు ఆ మార్పును మనం గమనించవచ్చు...

**మనం ఒక్కొక్క వ్రేలుని రుద్దడం వలన ఒక్కో ప్రయోజం పొందవవచ్చు.**

**అయితే అవియేమిటో ఇప్పుడు ఒకసారి చూద్దాం!**

**బొటనవ్రేలు:** బొటనవ్రేలు అనేది గుండెకు కనెక్టు అయి ఉంటుంది. కాబట్టి ఎవరికైనా గుండెదడ,శ్వాస సమస్యలు ఉంటే కొన్ని సెకండ్లు బ్రొటనవ్రేలుని రుద్ది లాగినట్టు చేస్తే చాలు ఆసమస్య తగ్గుతుంది.

**చూపుడు వ్రేలు:** కోలన్,పొట్టతో చూపుడు వ్రేలు కనెక్టు అయి ఉంటుంది. డయేరియా (విరోచనాలు) సమస్యతో బాధపడేవారు 60సెకండ్లు ఈ వ్రేలుని రుద్దితే చాలు.

**ఉంగరం వ్రేలు:** పొట్టలో గ్యాస్,ఉబ్బరం,మలబద్ధకం సమస్యలు ఉన్నవారు ఉంగరం వ్రేలుని 60సెకండ్లు మసాజ్ చేయండి. ఆ సమస్యలు దూరం అవుతాయి.

**మధ్యవ్రేలు:** మధ్యవ్రేలు వెనుక భాగం కాసేపు రుద్దితే చాలు అలసట,నిద్రలేమి సమస్యలు తగ్గుతాయి. ప్రయాణంలో ఇబ్బంది పడేవారు ఇలా చేస్తే మంచిది.

**చివరి వ్రేలు:** చివరి వ్రేలు 60సెకండ్లు రుద్దితే మైగ్రేన్,మెడనొప్పి వంటి సమస్యలు తగ్గుతాయి.

**అరచేయి:** అరచేయి నరాలతో కనెక్టు అయి ఉంటుంది. కాబట్టి వీలైనన్ని సార్లు చప్పట్లు కొడితే చాలామంచిది.

## బ్రాహ్మణ కార్పొరేషన్‌కు యన్.సి.డి.సి. ఋణం –ఐ.వై.ఆర్ కృష్ణారావు వెల్లడి.

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్‌కు ఆర్థికంగా బలోపేతం చేస్తామని చైర్మన్ ఐ.వై.ఆర్.కృష్ణారావు తెలిపారు. ఇటీవల ఆయన సహకార అభివృద్ధి సంస్థ (యన్.సి.డి.సి),కేంద్రహోంశాఖ అధికారులతో భేటీ అయ్యారు. కార్పొరేషన్‌కు సహకారంపై చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బ్రాహ్మణ కార్పొరేషన్‌కు 9.5శాతం వడ్డీ,20శాతం రాయితీతో ఋణం ఇవ్వడానికి యన్.సి.డి.సి. అంగీకరించిందని తెలిపారు. జాతీయ గృహనిర్మాణ కార్పొరేషన్ సహకారంతో బ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటీ సభ్యులు గృహ ఋణాలు పొందే అంశంపై కార్యాచరణ రూపొందించామని వెల్లడించారు. బ్రాహ్మణ కార్పొరేషన్‌కు విదేశీ నిధులు పొందడానికి యఫ్.సి.ఆర్.ఏ అనుమతులివ్వాలని కేంద్ర హోం శాఖ అధికారులకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. తద్వారా విదేశాల్లో ఉన్న బ్రాహ్మణ సోదరుల ద్వారా కార్పొరేషన్‌కు నిధులు సమీకరించేందుకు అవకాశం అభిస్తుందన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా ఇప్పటి వరకు రెండు జిల్లాల్లో 50స్వయం సహాయక బృందాలకు ఋణాలు ఇచ్చినట్లు ఐ.వై.ఆర్. తెలిపారు.





ప్రపంచ బ్రాహ్మణ సమాఖ్య ఢిల్లీలో ఇటీవల జరిగిన సమావేశంలో పాల్గొన్న సభ్యులు. కేంద్ర హోంశాఖామంత్రి రాజథాకరేకు మెమొంటో ఇస్తున్న తెలంగాణాకు చెందిన జె.విజయకుమార్.



రెగ్యులర్ చిన్నారుల పేజి

# రామయ్య ఎడ్లు

పెద్దలు చెప్పిన కథ



రామయ్య ఒక సాధారణ రైతు. దైవికముగా తనకి ఉన్నంతలో సంతృప్తిగా ఉండేవాడు. అతని వద్ద మంచి నాగౌరు గిట్టలుండేవి. వాటిని తన కన్న బిడ్డలవలె కంటికి రెప్ప లాగా చూసుకొనేవాడు. ప్రత్యక్షంగా,పరోక్షంగా మానవ జీవనానికి సహాయపడి పశు సంపదలను పూజించడం భారతీయుల కృతజ్ఞతా వైభవానికి తార్కాణం. ఆ భారతీయ తత్వానుసారంగా రామయ్య తన ఎడ్లను పూజించేవాడు. నాగౌరు గిట్టలు అవడం చేత రామయ్య ఎడ్లలో సత్తాబాగా ఉండేవి. అవి ఉత్తమ జాతి అశ్వాలకన్నా వేగముగా పరుగెత్త గలిగేవి. **"వాటి వేగం చూసి పుత్రోత్సహంతో రామయ్య మురిసిపోయేవాడు".** ఇలా ఉండగా ఒకరోజు రామయ్య వృషభాలను కొందరు దొంగలు అపహరించారు. తన ఎద్దులు లేవని తెలుసుకున్న రామయ్య దు:ఖానికి అంతులేదు. పాపం! స్వత కొడుకు దూరమైనట్లు బాధపడ్డాడు. **"రామా! నేనేమి పాపాం చేశానయ్యా! ఎందుకింత దొంగలు నా ధనాన్ని తీసుకుని,నా ఎడ్లను వదిలిపెట్టి ఉంటే బాగుండేది. పశుసంపదలు లేని ఇంట్లో లక్ష్మీదేవి ఉంటుందా?** (ఉండదు)

ఇలా పరి పరి విధాలా వగచి రామయ్య రక్షక భటులకు ఫిర్యాదు చేశాడు. తను కూడా వారితో కలిపి దొంగలను వెతక సాగాడు. చివరికి రామయ్య పాలిట దేవతలైన వృషభాలను ఆ దొంగలు ఒక బండికి కట్టి పారిపోవడం రామయ్య వెంట నున్న రక్షక భటులు చూచారు. రామయ్య కళ్ళు సూర్యుని చూచిన పద్మాల్లాగా విచ్చుకున్నాయి. ఆనందంతో కళ్ళు చెమ్మగిల్లాయి.ఇంతలో ఆ రక్షక భటులు రామయ్య ఓ బండి ఎక్కి దొంగల వెనకాల పడ్డారు. దొంగల ఎడ్ల బండిని త్వరగా అందుకుంటున్నారు రామయ్య రక్షక భటులు.

ఇంతలో రామయ్య వాయువేగంతో వెళ్ళే తన నాగౌరు గిత్తలను వాళ్ళు వెళ్ళే గుర్రపు బండి అందుకోవడమేమిటి? అనుకున్నాడు. తన ఎడ్లు ఆ గుర్రాలతో ఓడిపోవడం ఇష్టంలేక పోయినా రామయ్య **"ఆ ముక్కుతాటిని రెండు సార్లు రెండు సార్లు లాగండిరా!"** అని ఆ దొంగలకు ఎడ్లు పూర్తివేగముతో వెళ్ళే కిటుకు చెప్పాడు. దొంగలు ఆ కిటుకు తెలుసుకుని తీవ్ర వేగాన్ని అందుకున్నారు. కొద్ది సేపటిలోనే కనుమరుగైపోయారు. వచ్చిన ఒక్క అవకాశం పోయిందని విచారిస్తాడేమో అన్న రక్షకభటులు రామయ్య ఆనందాన్ని చూసి,ఆశ్చర్యపోయారు. ఆనందానికి కారణమేమిటని? అడిగిన రక్షక భటులతో ఇలా అన్నాడు. మహెూదార్యముగల రామయ్య.

**"అయ్యా! నాగిట్టలు ఎప్పుడూ పరుగు పందెంలో ఓటమి చవిచూడలేదు. వాటిపేరు ప్రతిష్ఠలే నాకు ముఖ్యం. నాకు దొరికి అపజయం పొందడం కన్నా,అవి విజేతలుగా నాకు దూరమైనా మేలు కదా! అవి నాకు దక్కాయనే స్వార్ధబుద్ధి కన్నా ,అవి గెలిచాయన్న విషయం ఎక్కువ సంతోషాన్ని "** ఇస్తుంది. తోటి మనుషులనే కాకుండా పశుపక్ష్యాదులను ప్రేమ భావంతో చూసే భారతీయతను రామయ్యలో నిండుగా చూచిన రక్షక భటులు రామయ్యకు నమస్కరించి వెళ్ళిపోయారు.

***పిల్లలూ! ఈ కథలోని నీతిని మరొక్క మారు చూద్దాం!***

పశుసంపదను ప్రేమించి పూజించే భారతీయ తత్వాన్ని మనకు గుర్తుచేసిన రామయ్య పుణ్యజీవి. మనకు ఆచార్య తుల్యుడు.

**తెలిసి కూడా ధర్మబద్ధంగా వ్యవహరించక పోవడమే జీవితంలో ఘోర వైఫల్యం.-గౌతమ బుద్ధుడు.**

# సైనస్ సమస్యకు నాచురల్ రెమిడి

ఆరోగ్య యజ్ఞం

*సైనసైటిస్ చాలామందిని వెంటాడే దీర్ఘకాలిక సమస్య. అనేక రకాలుగా ట్రీట్‌మెంట్ తీసుకున్నా,సమస్య యథాలాగే కొనసాగుతుండడంతో శ్వాస తీసుకోవడానికి పడే ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. పైగా ఇది వర్షాకాలం కావడంతో కోల్డు ఎఫెక్టుతో సైనస్ సమస్య తీవ్రమౌతుంది. రెండు మూడు పదార్థాలను మన ఆహారంలో భాగం చేసుకుంటే సైనస్‌నుంచి ఉపశమనం లభిస్తుందని ఆయుర్వేద వైద్యులు సూచిస్తున్నారు.*

***సైనస్‌కు నాచురల్ రెమిడీస్ ఇప్పుడు చూద్దాం!***

ఉల్లిపాయలు: యాంటీ బాక్టీరియల్,యాంటీ ఫంగల్ గుణాలు పుష్కలంగా కలిగివున్న ఉల్లిపాయలు ఇన్‌పెక్షన్‌ల బారిన పడకుండా కాపాడతాయి. అలాగే ఇందులో ఉండే సల్ఫర్ నాజల్ ఇన్‌ఫెక్షన్ దరి చేరకుండా చూస్తుంది. పచ్చి ఉల్లిపాయను తిని,ఒక గ్లాసు వెచ్చని నీళ్ళు త్రాగితే మంచి ఫలితం ఉంటుంది.

**కారంపొడి:** యాంటీబాక్టీరియల్,యాంటీ ఫంగల్ గుణాలు పుష్కలంగా కలిగియున్న కారంపొడి రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇది మంచి ఉపశమనం పొందడానికి ఉపయోగపడుతుంది. ముక్కులో వచ్చే ఫ్లెమ్‌ను తగ్గించడానికి,ముమ్ముందు ఏర్పడకుండా తగ్గించడానికి కారం చాలా పవర్‌ఫుల్‌గా పనిచేస్తుంది. కాబట్టి రెగ్యులర్ డైట్‌లో కార్పఒడిని ఆహారంలో కలుపుకొని తీసుకోవాలి.

**వెల్లుల్లి:** ముక్కులో వచ్చే ఫ్లెమ్‌తో వెల్లుల్లి చక్కగా పోరాడుతుంది. వెల్లుల్లిలో యాంటీ బాక్టీరియల్,యాంటీఫంగల్ గుణాలు అధికంగా ఉంటాయి. కాబట్టి రోజుకి రెండు నుంచి మూడు వెల్లుల్లి రెబ్బలు తీసుకోవడం వల్ల సైనస్ ఇన్‌ఫెక్షన్‌తో పోరాడుతుంది. అలాగే క్రానిక్ సైనసైటిస్ సమస్యలను కూడా ఇది అరికడుతుంది.

# డాక్టర్లూ! మందులచీటి మీద కోడిరాత వ్రాయకండి.
# ఆదేశాలు జారీ చేసిన యం.సి.ఐ.

**"డాక్టర్లు వ్రాస్తే బ్రహ్మకు తప్ప సామాన్యులకు అర్థం కాదు"** ఈ సెటైర్‌లో చాలా నిజం ఉన్నది. డాక్టర్లు వ్రాసే ఈ కోడిరాత వల్లే అమెరికాలో సంవత్సరానికి ఏడు వేలమందికిపైగా చనిపోతున్నారట! 15లక్షల మంది ఆరోగ్యం దెబ్బతింటుందట! మన దగ్గర కూడా ఇటువంటి కేసులు చాలానే ఉన్నాయి. డాక్టర్లు వ్రాసే ప్రిస్క్రిప్షన్స్ అర్థం కాక తమకు తోచిన మందులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న ఫార్మాసిస్టులు. . . ఈ కారణంగానే చాలామంది రోగులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ నల్గొండకు చెందిన పరమాత్మ అనే ఫార్మాసిస్టు సుప్రీంకోర్టు వరకూ వెళ్ళి పోరాడాడు. దీనితో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి దానికి అణుగుణంగా డాక్టర్లు వ్రాసే ప్రిస్క్రిప్షన్స్‌పై కొన్ని ఆదేశాలు జారీచేసింది మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా.


**మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆదేశాలు:-**

**1.**డాక్టర్లు వ్రాసే మందుల చీటీలు అందరికీ అర్థమయ్యే రీతిలో పెద్ద అక్షరాలతో స్పష్టంగా ఉండాలి.

**2.**ఔషదాల పేర్లను కాకుండా ఆ ఔషధ జనరిక్ పేరుతో ప్రిస్క్రిప్షన్ విధిగా రాయాలి.

***" చాలా సందర్భాల్లో సహ వైద్యులు రాసిన చీటిరాత నాకే అర్థంకాలేదు. ఓ వైద్యుడి రాక మరో వైద్యుడికి, ఫార్మాసిస్టుకు అర్థం కాకపోతే... ఆ చీటీవల్ల ఉపయోగమే లేదు. పైగా అనర్థాలు జరిగే అవకాశం ఉన్నది. అని ఓ పెద్ద డాక్టరే అన్నారంటే మన డాక్టర్లు ప్రిస్క్రిప్షన్స్‌లో రాసే చేతిరాత ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు!***

యం.సి.ఐ జారీ చేసిన నియమాలను ఖచ్చితంగా అమలు చేస్తే గందరగోళానికి అవకాశం ఉండదు. దానికితోడు తక్కువ ధరకే దొరికే జనరిక్ మందులు ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి వస్తాయి.



# నవంబర్ నెల రాశి ఫలాలు

## పంచాంగకర్త : డా॥ శంకరమంచి రామకృష్ణశాస్త్రి (ద్రైవమ్ సౌజన్యంతో)

**మేషం :**



శుక్రుని శుభ స్థితివల్ల దు:ఖనాశనము,మహాసౌఖ్యము,బంధుమిత్రులను కలుస్తారు.ఒక ముఖ్యమైన పనికై పెద్దలను సంప్రదిస్తారు. జాతకపరంగా రవి,కుజ,బుధగ్రహాల దోషం ఉండి. మీ ప్రత్యర్థులు మీ ఆశలపై నీళ్ళు చల్లె ప్రయత్నం చేస్తారు.మీపై అధికారులతో జాగ్రత్తగా ఉండాలి. ధనాన్ని పొదుపుగా వాడుకోవాలి. విరోధాలకు దూరంగా ఉండాలి.కుటుంబంలో ఒకరికి అనారోగ్యం సూచితం. రవి,కుజ,బుధ గ్రహాల ధ్యాన శ్లోకాలు చదివి శుభ ఫలితాలు పొందగలరు.

**వృషభం:**




రవి,బుధ గ్రహాల శుభ స్థితి వల్ల అనుకున్న పని నెరవేరుతుంది. ఆరోగ్యం సహకరిస్తుంది.సంతోషంగా గడుపుతారు. వస్త్రధాన్యాది లాభాలు,మనోధైర్యం,విద్య,వినోద సుఖం కలుగుతాయి. కుజ,శుక్రుల దోషం ఉంది. ఆటంకాలకు భయపడవద్దు. ఆర్థిక విషయాలలో ఆచీ,తూచీ వ్యవహరించండి. కోపాన్ని అదుపులో పెట్టుకోవాలి.కొన్ని సంఘటనలు భయాందోళనలను కలిఇగిస్తాయి. కుజ,శుక్ర గ్రహాల స్తోత్రపఠనం వల్ల బుద్ధిపరమైన చింతన స్థిరంగా ఉండి,విజయపథంవైపు వెళ్లగలుగుతారు.

**మిధునం:**



రవి,కుజ,బుధ,శుక్ర గ్రహాల దోషం ఉంది. అలసట ఎక్కువ. జాగ్రత్తపడకపోతే ఖర్చులు అధికమౌతాయి. అడుగడుగునా, ఆటంకాలు తొంగిచూస్తుంటాయి. కొన్ని విషయాల్లో స్పష్టత లోపిస్తుంది. అయినా కూడా విజయం మీదే అవుతుంది. మాటలను అదుపులో ఉంచుకోవాలి. శత్రువుల వల్ల ఒకటి,రెండు ఆటంకాలున్నా అవి మిమ్మల్ని ఏవీ చేయలేవు. దగ్గరివారి వల్ల మోసం జరిగే ఆస్కారం వుంది. ఆరోగ్యమే మహాభాగ్యమని మరువరాదు.రవి,కుజ,బుధ,శుక్ర గ్రహాల స్తోత్రపఠనం వల్ల బుద్ధిపరమైన చింతన స్థిరంగా ఉండి,విజయపథంవైపు వెళ్ళగలుగుతారు.

**కర్కాటకం:**



కుజ,బుధ,శుక్ర గ్రహాల శుభ స్థితి వల్ల వస్త్ర,ధాన్య,ధన లాభాలు వుంటాయి. యశస్సు,మనోల్లాసం,సంతోషం ధర్మసిద్ధి,మాతృ సౌఖ్యం ఉంటాయి. సకాలంలో మీ బుద్ధిబలం పనిచేస్తుంది. చేపట్టిన పనిలో విజయం సాధిస్తారు. భోజన సౌఖ్యం కలదు. రవిగ్రహ దోషం ఉంది. ఇంట్లో గొడవలు,మనోవిచారం,సౌఖ్యహాని,కష్టాలు,ప్రయాణంలో ఆటంకాలు కలుగుతాయి.రవిగ్రహ ధ్యాన శ్లోకం చదివితే మంచి జరుగుతుంది.

**సింహం :**



రవి,శుక్ర గ్రహాల శుభ స్థితి వల్ల ఆరోగ్యం అన్నివిధాల సహకరిస్తుంది. విందు,వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. బంధుమిత్రలతో సంబంధ బాంధవ్యాలు పెరుగుతాయి. ఆర్థికంగా ప్రయోజనాలు ఉంటాయి. అవరోధాలను బుద్ధిబలంతో అధికమించి అనుకున్నది సాధిస్తారు. గౌరవ మర్యాదలు అందుకుంటారు. విద్యావంతులతో సాంగత్యం ఏర్పడుతుంది. కుజ,బుధ గ్రహాల దోషం ఉంది. అధికారులతో అప్రమత్తంగా ఉండాలి. బుద్ధిమాంధ్యం వల్ల కొత్త సమస్యలు తలెత్తుతాయి. వివాదస్పద వ్యక్తులకు దూరంగా ఉండాలి. ఆరోగ్యం దెబ్బతింటుంది. కుజ,బుధగ్రహాల ధ్యాన శ్లోకాలు పఠించి,ఉత్తమ ఫలితాలు అందుకోండి.

**కన్య :**




బుధ,శుక్ర గ్రహాల శుభస్థితి వల్ల నమ్మకస్థుల సలహాలతో వ్యాపారంలో ఆర్థిక లాభాలు అందుకుంటారు. శత్రువులపై విజయం సాధిస్తారు. సంతోషాన్నిచ్చే సంఘటనలు చోటుచేసుకుంటాయి. రవి,కుజ గ్రహాల దోషం ఉంది. గౌరవం తగ్గుతుంది. ఆరోగ్యంపట్ల శ్రద్ధ అవసరం. రవి,కుజ గ్రహాల స్తోత్రాలు చదివి శుభ ఫలితాలు పొందగలరు.

**తుల :**



కుజ,శుక్ర గ్రహాల శుభస్థితి వల్ల విశేష ధన లాభం ఉంది. అనుకున్న పనులు త్వరగా పూర్తవుతాయి. నూతన ప్రయత్నాలు సిద్ధిస్తాయి. ప్రతిభకు తగిన గుర్తింపు లభిస్తుంది. కుటుంబ వాతావరణం సహకరిస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది. ధైర్యంగా వ్యవహరించి పెద్దల మెప్పును పొందుతారు. రవి,బుధ గ్రహాల దోషం ఉంది. సమయానికి ఆహార విశ్రాంతులు తీసుకోవాలి. బంధువులతో అప్రమత్తంగా ఉండాలి. వివాదాలకు దూరంగా ఉండాలి. దుష్టులను దరి చేయనీయకండి. మానసిక ప్రశాంతత కోసం రవి,బుధ గ్రహాల స్తోత్ర పఠన వల్ల బుద్ధిపరమైన చింతన స్థిరంగా ఉండి,విజయపథం వైపు వెళ్ళగలుగుతారు.

**వృశ్చికం:**




శుక్ర గ్రహ శుభస్థితి వల్ల చేపట్టే పనులు లాభదాయకంగా ముగుస్తాయి. మానసిక ప్రశాంతతో ఉంటారు. రవి,కుజ,బుధ గ్రహాల దోషం ఉంది. స్థాన చలన సూచన. ఖర్చులు పెరగకుండా జాగ్రత్త వహించాలి. కొన్ని సంఘటనలు మానసిక ప్రశాంతతను మింగేస్తాయి. మాటపట్టింపులకు పోరాదు. రవి,కుజ,బుధ గ్రహాల స్తోత్రపఠనం వల్ల బుద్ధిపరమైన చింతన స్థిరంగా ఉండి,విజయపథంవైపు వెళ్ళగలుగుతారు.

మిగతా ప్రక్క పేజీలో . . .

34వ పేజీ తరువాయి. . .

**ధనుస్సు:**



రవి,బుధగ్రహాల శుభ స్థితి వల్ల ధనలాభం స్వకులాచారం,ఇంట్లో శుభకార్యక్రమాల గురించి చర్చిస్తారు. ఆర్థిక ఫలితాలు అనుకూలంగా ఉంటాయి. ఆరోగ్యం సహకరిస్తుంది. కుజ,శుక్ర గ్రహాల దోషం ఉంది. విఘ్నాలు కలిగించేవారు ప్రక్కనే ఉంటారు. అపోహలకు తావిఇవ్వకండి. మనోబలం పెరగడానికై కుజ,శుక్ర గ్రహాల స్తోత్రాలు చదివి శుభ ఫలితాలు పొందగలరు.

**మకరం :**



రవి,శుక్ర గ్రహాల శుభస్థితి వల్ల మనోభీష్టం నెరవేరుతుంది. ఆదాయమార్గాలు పెరుగుతాయి. సంఘంలో గౌరవం పెరుగుతుంది. బంధుమిత్రులను కలుస్తారు. ఆరోగ్యం బాగుంటుంది. భోజన సౌఖ్యం ఉంటుంది. కుజ,బుధ గ్రహాల దోషం ఉంది. పనిలో శ్రమ అధికమవుతుంది."ఆలశ్యం అమృతం విషం" సూత్రాన్ని మరవరాదు. కొన్ని సంఘటనలు మనో విచారాన్ని కలిగిస్తాయి. కుజ,బుధగ్రహాల ధ్యాన శ్లోకాలు పఠించి,ఉత్తమ ఫలితాలు అందుకోండి.

**కుంభం :**



కుజగ్రహ శుభస్థితి వల్ల మనోధైర్యంతో పనిచేసి విజయం సాధిస్తారు. రవి,బుధ,శుక్ర గ్రహాల దోషం ఉంది. సంఘటనలు చికాకు కలిగిస్థాయి. ఆలోచనల్లో స్పష్టత లోపించకుండా ఇతరుల సలహాలు ఉపకరిస్తాయి. ఆర్థిక అవసరాలు పెరుగుతాయి. ఆరోగ్యం ఫర్వాలేదని పిస్తుంది. రవి,బుధ,శుక్ర గ్రహాల స్తోత్రాలు చదివి శుభ ఫలితాలు పొందగలరు.

**మీనం :**



శుక్రగ్రహ శుభస్థితి వల్ల చిత్తశుద్ధితో పనిచేసి విజయాలను స్వంతం చేసుకుంటారు. ధర్మకార్యాలను చేపడతారు. మీ స్వధర్మం మిమ్మల్ని కాపాడుతుంది. రవి,కుజ,బుధగ్రహాల దోషం ఉంది. అపకీర్తి కలిగించేవారు ఎదురవుతారు. వృధాప్రయాణాలు తప్పకపోవచ్చు.ఒక వార్త మిమ్మల్ని మనస్తాపానికి గురి చేస్తుంది. ఆరోగ్యం పర్వాలేదనిపిస్తుంది.భయాందోళనలు విడనాడాలి.రవి,కుజ,బుధగ్రహాల ధ్యాన శ్లోకాలు పఠించి,ఉత్తమ ఫలితాలు అందుకోండి.


యజ్ఞోపవీతం వారి వివాహబంధం-4

వెయ్యిమందికి పైగా వధువుల జాబితా వుంటుంది. అన్ని శాఖల వారికి,అన్ని వయస్సుగల వారికి ఉపయోగపడుతుంది.

వెల రూ.300/-,కావలసిన వారు సంప్రదించగలరు-

యజ్ఞోపవీతం: సెల్: 9966250595/ 9440458966/9912417906.


## జ్యోతిర్మార్గదర్శిని కూపన్

పేరు.....................................................................

పుట్టిన తేది..................................

పుట్టిన సమయం...............................ఉదయం/రాత్రి

పుట్టిన స్థలం...................... (దగ్గరిపట్టణంపేరు)............

వృత్తి..............................

ఫోన్/సెల్ నెం................................................

మీప్రశ్న(సమస్యక్లుప్తంగా,ఒక్కటివ్రాయాలి)...........................

.......................................................................

.......................................................................

గమనిక:

కూపన్ యజ్ఞోపవీతం

చిరునామాకు పంపండి. పంపిన వారి సంతకము


**ఇంటర్‌నెట్‌లో**

**మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు**

యజ్ఞోపవీతం ఇన్‌నెట్‌లో "యజ్ఞోపవీతంవివాహబంధం"లో మీ అబ్బాయి/అమ్మాయి ఫోటోతో వివరాలు ఉంచడమేగాక,3నెలల పాటు యజ్ఞోపవీతం పత్రికలో ఫోటోతో ఉచితంగా ప్రచురిస్తూ,3నెలలు పత్రికను ఉచితంగా మీకు పంపబడుతుంది.

కేవలం **రూ.1050/-** మాత్రమే.

**వివరాలకు:**

సెల్:9966250595

## యజ్ఞోపవీతం వివాహబంధం

### వరులు :

**1.** మధ్వ,(దేశస్థ),ప్రవీణ్ ప్రహ్లాద్,భారద్వాజ,చిల్లా-1వ పాదం, కన్యా,14-10-1985,ఉదయం.6.15,(నెల్లూరు),బి.కామ్., జె.ఏ.ఐ.ఐ.బి, (యం.బి.ఏ., ఐ.సి.డబ్ల్యు.ఏ),అసిస్టెంట్ మేనేజర్, సౌంత్ ఇండియా బ్యాంక్,5.11",**కా.వి:** ఏదైనా డిగ్రి ఉండి ఉద్యోగం చేస్తుండాలి. చెన్నైయ్‌కి బదలీ అయి వచ్చేలా ఉండేలి.మరాఠి తెలిసి ఉండాలి. **వివరాలకు:** బి.శారద,కెరాఫ్ బి.విఠల్‌రావు,16/1952, శ్రీనివాస అగ్రహారం,ఫస్ట్ క్రాస్,నెల్లూరు-524001.సెల్: 9440119489,9177198163.(5-1)

### కావలిలో ఘనంగా జరిగిన ఉచిత వివాహ పరిచయవేదిక!



కావలి: స్థానిక జనతాపేట లోని శ్రీవేంకట రమణ ఉచిత బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్రం ఆధ్వర్యంలో అక్టోబరు 16వతేదీన ఏడవ రాష్ట్రస్థాయి ఉచిత వివాహ పరిచయ వేదిక మల్లారెడ్డి భవనంలో నిర్వహించబడినది. ఈ కార్యక్రమం గుడ్లూరు ప్రకాశరావు ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో పలు జిల్లాల నుండి సుమారు 300మంది వధూవరులు తల్లిదండ్రులు విచ్చేసి వారి పిల్లల వివరములు నమోదు చేసుకోవడం జరిగింది. **ఐదు మంది కుటుంబములలో కళ్యాణ తోరణములు కట్టబడినవి.** పై కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా చదలవాడ నరసింహారావు,ఉపాధ్యక్షులు నవలూరి శ్రీనివాసరావు,రిటైర్డ్ ప్రిన్సిపాల్,నెల్లూరు,ఆర్.వి.ప్రసాదరావు వారిని సన్మానించారు. గుడ్లూరి ప్రకాశరావు కార్యనిర్వహకునివారి సమాజ సేవా కార్యక్రమములను గుర్తించి సన్మానించారు. పై కార్యక్రమంలో మాచవరం సుధాకర్,ప్రిన్సిపాల్ సాయి విద్యాసంస్థ వారు హిందూ సాంప్రదాయ వివాహముల గురించి ఆయన వివరించారు. సిహెచ్.హరిప్రసాదరావు,కుందిర్తి ప్రసాదరావు మరియు యం.వి.బి.ఆదిత్య ఈ కార్యక్రమములకు సహాయ సహకారముల అందించారు.

**యజ్ఞోపవీతం పత్రిక ఆత్మీయునిగా మీరు మరో ముగ్గుకు ఆత్మీయులను పరిచయం చేయండి! యజ్ఞోపవీతం పత్రిక అభ్యున్నతికి సహకరించండి!!**

**మీ ఊరిలో జరిగే బ్రాహ్మణ సర్వేకు మీ కుటుంబ వివరాలకు తెలిపి మీ అభ్యున్నతికి బాట వేయండి!!**








### చందాదారులకు గమనిక:-

మీకు "యజ్ఞోపవీతం"పత్రిక ప్రతినెలా 20వ తేదీలోగా అందకపోతే దయచేసి ఫోన్లు చేయకుండా,మీ అడ్రసు తెలుపుతూ.మీకు ఏ నెల పత్రిక రాలేదో తెలియజేసి మాసెల్: **9966250595**కు యస్.యం.యస్ పంపండి.మేము తిరిగి 30వతేదీలోగా పత్రిక మరోకాపి పంపుతాం లేదా కొత్త సంచికతోపాటు మీకు అందలేదన్న ఆ పత్రికను కలిపి పంపుతాం. **పుస్తకం అందనివారు దయచేసి ఫోన్లు చేయక, యస్.యం.స మాత్రమే పంపండి.**
ఈ విషయం చందాదారులు గమనించ ప్రార్ధన.-సంపాదకులు

**యజ్ఞోపవీతం లేని గృహం బ్రాహ్మణ గృహమే కాదు.**



# బ్రాహ్మణ ఉచిత వివాహ సమాచార కేంద్రం -హైదరాబాద్



శ్రీ ఎ. సుదర్శనరావు, బి-17,యఫ్:2,కేంద్రీయవిహార్,మియాపూర్,హైదరాబాద్-500049.
ఫోన్: 040-23046192,సెల్:9963203924.

# వరులు:

**1. ఆరువేల నియోగి,** ఉండవల్లి వేణుమాధవ్, 4-10-88,బి.టెక్,5.10", బి.టెక్. యం.యస్.,ఇన్ ఫోటెక్, హైదరాబాద్,**కా.వి:** ఇదే క్వాలిఫికేషన్ **వివరాలకు:** శేష ప్రసాద్, ఉండవల్లి,ఫోన్: 08645- 272312, సెల్: 9849364203.

**2.** ఆరువేల నియోగి,వేదగిరి కిరణ్,19-1-1979, హస్తా-2వ పాదం,యం.బి.ఎ.,జెన్‌ప్యాక్ మేనేజర్, 5.9", **కా.వి:** ఏదైనా ఉద్యోగం చేస్తున్న మహిళ, **వివరాలకు:** తండ్రి: రామకృష్ణ,సెల్: 949401 7700.

**3.** ఆరువేల నియోగులు,పొత్తూరు వెంకట శ్రీసాయి రామ్, 20-10-1988, 4.30 ఏ.యం, (విశాఖ),శ్రవణం-4వ పాదం,5.11",బి.టెక్.,సి.యస్.ఇ, యు.యస్.ఏ., వార్షికంగా. రూ. 75కె. **వివరాలకు:** పూర్ణ చంద్రరావు (తండ్రి), గుంటూరు, సెల్:9849668985, 97045 59493.

**4.** నియోగి,భరద్వాజ, కులకర్ణి రవీంద్రరావు, 6-6-1987,ఉత్తరాషాడ-3వ పాదం,,యం.బి. ఏ. ,నీలాద్రి చిట్ ఫండ్,వికారాబాద్,వార్షికంగా 25కె. మంచి అందం, పొలం,ఇల్లు కలదు.**వివరాలకు:** శ్రీనివాస్,శంకరంపల్లి-501203,సెల్: 984979 4624.

**5. ఆత్రేయస,** వైదికి,గోపికృష్ణ,1-8-1982,5.7", బి.యస్.సి., ఈ.సేవ కౌంటర్,యల్.ఐ.సి.ఏజెంటు, పౌరోహితం, నెలకు.రూ. 30వేలు ఆదాయం,**కా.వి:** 10నుండి డిగ్రీ వరకు,శాఖాబేధం లేదు,**కాంటాక్టు:** ఇరువంటి మోహన్‌శాస్త్రి,అచ్చంపేట,మహబూబ్ నగర్, సెల్: 9490204296.

**6. హరితస,** వైదికి,తెలగాణ్య,తిప్పావఝ్ఝల పవన్ కుమార్, 3-11-1980,ఉత్తర,5.11",బి.ఏ., చామన ఛాయ, కంప్యూటర్ ఆపరేటర్,గృహిణి,**కా.వి:** గృహిణి, డిగ్రీ వరకు,శాఖ బేధం లేదు, **కాంటాక్టు:** సదాశివరావు, పాత గుంటూరు, సెల్:9291 6291 80.

**7. డైవర్సీ,** కౌశికస, వైదీకి, వెలనాడు, అంబడిపూడి శ్రీనివాసు,2- 5-1987,ఉదయం.4గంటలకు, మంథని, మృగశిర-4, బి.టెక్, సాఫ్ట్‌వేర్, సొంత ఇళ్ళు కలవు, వ్యాపారం, **కావి:** శాఖాబేధం లేదుడిగ్రీ,. **కాంటాక్టు:** శివప్రసాద్, హైదరాబాద్, ఫోన్: 040 2762 6859,సెల్:98668 28956.

**8. శ్రీవత్సస,** వైదికి,వెలనాడు,పోతుకుచ్చి శ్రీరామ కుమార్ మల్లిక్, 26-5-1974, 5.8", సొంత వ్యాపారం, **కా.వి:** గృహిణి,శాఖ బేధం లేదు,,**కాంటాక్టు:** కామేశ్వరరావు,హైదరాబాద్, ఫోన్: 040-23040201, సెల్: 9705191005.

# వధువులు:

**1. వైదికి,** వెలనాడు,చల్లా హరిత,7-5-1991, కౌండిన్యస,సాఫ్టువేర్ ఇంజనీర్,యు.యస్.ఏ., యం.యస్,**కా.వి:** యు.యస్.ఏ.లో ఉండాలి,**వివరాలకు:** శివరామ్,ఫ్లాట్ నెం.301,ఇంటి నెం.38-39-40, నిజాంపేట, నియర్ విజ్ఞాన్‌స్కూలు,హైదరాబాద్-72.సెల్: 9704770791, 984995611.

**2.,వైదికి,వెలనాడు,** కామకాయన విశ్వామిత్ర, ఇరు వంటి సౌందర్య, 23-5-1995,ఉత్తరాభద్ర, బి.టెక్, 5.5" **కా.వి:** డిగ్రిపైన, గవర్నమెంటు లేక ఇతర ఉద్యోగం, **కాంటాక్టు:** మనోహరశాస్త్రి,అచ్చంపేట, మహబూబ్‌నగర్,సెల్: 9490204296.

**3.** కాశ్యపస, నందవరీక, సుంకేసుల అనూష ,30-10- 1995, 5.0",స్వాతి-4,యం.టెక్,సాఫ్ట్‌వేర్,హైదరాబాద్,**కా.వి:** పి.జి. సాఫ్ట్‌వేర్,మంచి ఉద్యోగం, **కాంటాక్టు:** రాము, టెలిఫోన్ శాఖ, మహబూబ్‌నగర్,సెల్: 949130 7175, ఫోన్:08542-247577.

**4.** శ్రీవత్సస,మధ్వ,యు.స్వాతి,7-6-1992,రాత్రి.7.40ని॥లకు,పుబ్బ, 5.1",బి.టెక్,ఐ.టి,సాఫ్ట్‌వేర్,వార్షికంగా రూ.6. 30లక్షలు, **కా.వి:** శాఖ/ఉపశాఖ, సాఫ్ట్ వేర్,/ గవర్నమెంటు ఉద్యోగం, **కాంటాక్టు:** వి.వి. కృష్ణ,హైదరాబాద్,సెల్:9014120091,8700333.

**5.** జమదగ్ని,మధ్వ,అమిస ప్రతినిధి,19-2-1986,మృగశిర-3, బి.టెక్, కంప్యూటర్,యమ్.బి.ఏ.,హెచ్.ఆర్,డేటా,హైదరాబాద్,**కా.వి:** శాఖా బేధం లేదు,మంచి ఉద్యోగం,**కాంటాక్టు:** జి.యస్.ప్రతినిధి, హైదరా బాద్,సెల్: 9985190286,ఫోన్: 040-27731659.

**5.** శ్రీవత్సస,ఆరువేల నియోగులు,మల్లాప్రగడ దీపిక,6-1-91, రాత్రి. 11.45,ఉత్తర-4,5.4",యం.టెక్,ఐ.టి, హైదరాబాద్, సాఫ్ట్‌వేర్,వార్షికంగా రూ. 13.2లక్షలు,**కా.వి:** తగిన ఉద్యోగం,శాఖబేధం లేదు,**కాంటాక్టు:** శోభ,(తల్లి),ఉయ్యూరు,సెల్: 8676235017, 970394 6662. 95028 89221.

# వివాహ పరిచయవేదికల సమాచారం

## డిశంబర్ 4వతేదీన నరసరావు పేటలో ఉచిత వివాహ పరిచయవేదిక

గుంటూరుజిల్లాలోని నరసరావుపేటలోగల భువనచంద్ర టౌన్ హాల్‌లో శ్రీసాయి ఉచిత బ్రాహ్మణ వధూవరుల సమాచార కేంద్రం ఆధ్వర్యంలో డిశంబరు 4వతేదీ ఆదివారం జరుగునని కేంద్ర నిర్వాహకులు ముప్పాళ్ళ శివప్రసాదరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా అఖిల భారత వివాహ సమాచార సమాఖ్య అధ్యక్షులు కొప్పరపు వేంకట బలరామకృష్ణమూర్తి హాజరుకానున్నట్లు వారు తెలిపారు.**వివరాలకు:** ముప్పాళ్ళ శివప్రసాదరావు,సెల్: 9247332807,అక్కిరాజు సీతాకాంతశర్మ, సెల్:9550209374, మల్లాది ప్రభాకరశాస్త్రి,సెల్:9849215014,మారెళ్ళ వెంకట రామారావు,సెల్: 9491126022 లను సంప్రదించవచ్చు.

**బ్రాహ్మణుడిగా జన్మించినందుకు గర్వపడు !**
**బ్రాహ్మణునిగా మనం ఆచరించాల్సిన సంప్రదాయాలను ఆచరించు !**
**ఆదర్శవంతునిగా ప్రవర్తించు ! .ఇదే మన పూర్వీకులు ఇచ్చిన ఆస్తి !!**

**ఈకూపన్ పంపుతూ మీ అబ్బాయి లేదా అమ్మాయి వివరాలు మాత్రమే ప్రచురించుటకు రూ.100/- (నెలకు)ఫోటోతో అయితే రూ.200/- పంపితే ప్రచురిస్తాము.వరుసగా 6నెలలకు రూ.500/-ఫోటోతో 6నెలలకు రూ.800/- చెల్లించాలి.**

ఇంటిపేరుతోసహాపూర్తిపేరు:......................................................................................

పుట్టిన తేది:.........................

నెల:.............................సంవత్సరం:.................................

శాఖ.................................. గోత్రం:.............................

నక్షత్రం:..................................

చదువు:.......................................

ఎత్తు:..................................రంగు:............................

ఉద్యోగ వివరాలు:......................................................జీతం వివరాలు (నెలకు)రూ..................

కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:.........................................................

.......................................................................................................................

పూర్తి చిరునామా::-..........................................................................................

.......................................................................................................................

ఫోన్:..............................సెల్:..................................


సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Prakasam Dt,A.P.Cell:**9966250595,**
Printed at Sri Saisannidhi Offset,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Ph:**08596-222325,Editor:Oruganti Mallik**

# యజుర్వేద సంధ్యా వందన వి.సి.డి. లు లభించును.



+



=150/-

సంధ్యావందనం ఎలా చేయాలి ? ఉచ్ఛరణ, ముద్రలు, ఆచరణ పద్ధతులు మీకు వీడియోగా చూపిస్తూ సంధ్యావందనం (యజుర్వేదం) ఆచరించబడింది. వెల రూ. 130/- ఈ వి.సి.డి. తోపాటు సంధ్యావందన పుస్తకం కూడా ఇవ్వబడును. ఇతర రాష్ట్రాలవారు, అదనపు పోస్టల్ కోరువారు రూ. 150/- లు చెల్లించవలెను.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316, ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

# " యజ్ఞోపవీతం " పాఠకులకు అద్భుత అవకాశం



యజ్ఞోపవీతం చందాదారులు " సాయి సన్నిధి " పత్రికను తెప్పించుకొనుటకు అద్భుత అవకాశం కల్పిస్తుంది. వార్షిక చందా : రూ. 200/-లు. యజ్ఞోపవీతం పత్రిక చందాదారులు రూ. 180/- పంపితే మీకు సంవత్సరం పాటు " సాయి సన్నిధి " పత్రిక పంపబడును.



కొత్తగా " యజ్ఞోపవీతం " మరియు " సాయి సన్నిధి " ఒక సంవత్సరం పాటు పత్రిక తెప్పించుకోదలచిన వారికి కేవలం రూ. 350/- పంపిన ఒక ఏడాది పాటు రెండు పత్రికలు పంపబడును.

వివరములకు : 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

# మీకు సంపూర్ణ జాతకం కావాలా ?

అయితే దీని కొరకు రూ. 400/- మీరు యం. ఓ. పంపుతూ మీ పూర్తిపేరు, పుట్టిన తేది, పుట్టిన సమయం (ఉదయం / రాత్రి) పుట్టిన ఊరు (ఏ జిల్లాలో, ఏ గ్రామంలో) తెలిపిన వారంలోగా మీకు సంపూర్ణ జాతకం కొరియర్‌లో అందుతుంది.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

Licensed to Post Without Prepayment No. [illegible] Despatch Date : every Month 4th
November 2016 YAGNOPAVEETAM R.N.I. No. : [illegible], Postal Licence No. [illegible]

Website : www.tripuranthakambrahmanasatram.com
E-Mail : abnas.tripuranthakam@gmail.com

Cell : 9966250595, 9912417906



# అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

రి.నెం. 49/11

శ్రీ బాలత్రిపుర సుందరీదేవి దేవస్థానం దగ్గర,
త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.


అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 5/51, శివాలయం వీధి, మార్కాపురం, ప్రకాశం జిల్లా.

శ్లో॥ వారణాస్యామ్ ఏకలక్షంతు । గయాయాం ద్విలక్షకం ॥ ప్రయాగే సప్త లక్షంతు ।
గోసమేతంతు శ్రీ గిరౌ ॥ పక్వనైవేద్యం పూర్వంచ । దక్షిణ ద్వారమేవచ ॥

భావం : కాశీలో లక్ష మందికి, గయలో 2 లక్షల మందికి, ప్రయాగలో 7 లక్షల మందికి భోజనం పెట్టిన ఎంత పుణ్యమో, శ్రీశైలం ప్రాకారమున **ఈ త్రిపురాంతక క్షేత్రమునందు ' ఒక ముద్ద ' పెట్టినను అంతటి పుణ్యం లభించును.**

## కార్తీక మాసంలో అన్నదాతలకు అద్భుత అవకాశం :

మీ పేరు మీద మీరు కోరిన రోజు అన్నదానం జరుపుటకు
రూ. 5,116/- లు చెల్లించిన అన్నదానం జరిపి
మీకు ప్రసాదం పంపబడును.



మన సత్రంలో గోశాల ఉన్నది. గోశాలకు విరాళము ఇవ్వదలచినవారు
ఒక నెల పశు గ్రాసమునకు : రూ. 5,116/- లు,
గో పూజకు : రూ. 216/- లు, చెల్లించవలయును.

**ఇతర శుభ కార్యక్రమాలు :** ఉపనయనం, వివాహాది కార్యక్రమములు ఈ సత్రంలో నిర్వహించుకునే వసతి కలదు. ముందుగా మాకు తెలిపిన ఆ తేదీల యందు రిజర్వేషన్ చేసి అన్ని వసతులు కల్పించబడును.

అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం SBI Markapur Online SB A/c. No. 32152389779 లో జమచేసి మాకు తెలిపిన మీకు రిజిష్టర్ పోస్ట్‌లో శాశ్వత అన్నదాన బాండును, రశీదును పంపబడును.

SBI Online Tripuranthakam Current A/c. No. 34626806882, IFSC Code SBIN0003728 కు నేరుగా జమ చేయవచ్చు.

ఇంటర్‌నెట్ సదుపాయం వున్నవారు IFS Code SBI 0012918 Branch Code 12918 ద్వారా పంపవచ్చును. మీరు పైకం పంపినట్లు మాకు abnas.tripuranthakam@gmail.com కు email ఇవ్వవచ్చును. పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో పంపిన ఐడెంటీ కార్డును జారీ చేయబడును.

STATE BANK OF INDIA లో AKHILA BRAHMANA NITYANNADANA SATRAM, పేరుతో A/c కలదు.
PAN CARD NO AADAA3354K

మీరు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, 5/51. శివాలయం వద్ద, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 9966250595, 9912417906

ఇట్లు : అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

Cover Page Designed & Printed at : Sri Gopikrishna Offset, Markapur.

Edited, Printed, Published & Owned by Oruganti Mallik, 5/51,Sivalayam Street, Markapur-523316., Prakasam Dt., Cell : 9440458966,
Printed at Sai sannidhi offset , 5/51, Sivalayam Street, Markapur. Ph:08596-222325. Editor : ORUGANTI MALLIK